సాక్షి 24|7

చిత్తూరు

మంగళవారం 2-1-2018



చేనేత కార్మికులనుద్దేశించి మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చిత్రంలో ఎంపీ మిథున్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూమన కరుణాకరరెడ్డి



ముఖాముఖికి హాజరైన నేతకార్మికులు

చేనేతకు చేయూత

నేతన్నకు బీమా భద్రత ● సంక్షేమానికి విస్తృత చర్యలు

పడుగు..పేక ఉరితాళ్లయ్యాయి. మగ్గం కాలు విరిగి మూలకు చేరింది. రెడీమేడ్ వెక్కిరింతలు భరించలేక దారపు పోగులు రంగు వెలసిపోయాయి. నేతన్న చేయూత లేక చప్పుడు చేయని రాట్నంలా నిశ్శబ్దంగా మిగిలిపోయాడు. ఆ నేతన్న ముఖంలో చాన్నాళ్ల తర్వాత సోమవారం సంతోషం కనిపించించింది. వైఎస్సార్‌సీపీ అధినేత..విపక్ష నాయకుడు జగన్ మాటలతో భరోసా కలిగింది. చేనేత కార్మికుల దుర్భర బతుకులకు మంచి రోజులు దగ్గర్లోనే ఉన్నాయంటూ జననేత చెప్పిన మాటలు వారికి గుండె ధైర్యాన్నిచ్చాయి. వారి గుండె చప్పుళ్లను జగన్ విన్నారు. చేనేతకు పునరుజ్జీవం పోస్తానని మాటిచ్చారు. సోమవారం ప్రజాసంకల్పయాత్రలో భాగంగా జగన్‌మోహన్‌రెడ్డి చిన్న తిప్పసముద్రంలో తమతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమం నేత కార్మికులకు కొండంత అండగా నిలిచింది.

- 7,8,9లో



జల్లికట్టు జోష్

సంక్రాంతి పండుగ ఇంకా పద్నాలుగు రోజులుండగానే సంబరాలు మొదలయ్యాయి. వెదురుకుప్పం మండలం దామరకుప్పం గ్రామస్తులు సోమవారం ఎడ్ల పరుగుపందేలతో పెద్దపండుగకు స్వాగతం పలికారు. అలంకరించిన పశువులతో జల్లికట్టు నిర్వహించారు. ఎడ్లను నిలువరించి గెలిచేందుకు యువకులు నువ్వా..నేనా .. అంటూ ఉత్సాహంగా, ఉల్లాసంగా పోటీపడ్డారు.


16లో

వినతి గతి అంతే

- నేటి నుంచి 5వ విడత జన్మభూమి – మా ఊరు
- అర్జీలిచ్చేందుకు తగ్గుతున్న ఆసక్తి
- అత్యధిక సమస్యలకు పరిష్కారం కరువు
- 'రెవెన్యూ' వినతులపై రైతులు పెదవి విరుపు
- గత జన్మభూమిలోనే నిరసనల సెగ
- మరోసారి జనంలోకి వెళ్లేదెలాగని అధికారుల అందోళన
- బహిష్కరణకు వైఎస్సార్‌సీపీ పిలుపు

2లో

జన్మభూమి–మా ఊరు.. గ్రామానికి సర్కారే దిగివచ్చి సమస్యల్ని పరిష్కరించే కార్యక్రమమిది..కానీ ఆచరణలో ఏనాడూ ఇది అమలు కాలేదు. ప్రజలంతా కొండంత ఆశతో అర్జీలు తీసుకువచ్చి అధికారులకు అందజేస్తున్నారు. ఇలా నాలుగు విడతలుగా ఇప్పటికే అందజేశారు. కానీ అందులో సగానికి పైగా బుట్టదాఖలయ్యాయి. వినతులిచ్చివారు ఇప్పటికీ పరిష్కారం కోసం నిరీక్షిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే సర్కారు మంగళవారం నుంచి ఐదో విడత కార్యక్రమానికి అడుగులేస్తోంది. మొక్కుబడిగా వినతులు స్వీకరించి ఆనక విస్మరించే 'జన్మభూమి–మాఊరు'పై జనం నిప్పులు చెరుగుతున్నారు. నిరసన వ్యక్తం చేసేందుకు సిద్ధంగా ఉన్నారు.



మొత్తం అర్జీలు: 7.05 లక్షలు


పరిష్కార అర్జీలు: 3.96 లక్షలు

4నుంచి సాక్షి ఎడ్జ్ స్పోకెన్ ఇంగ్లిష్ కోర్సులో శిక్షణ

సాక్షి, హైదరాబాద్: ప్రపంచవ్యాప్తంగా రెండు బిలియన్ల మంది మాట్లాడే భాష.. ఇంగ్లిష్. అంతర్జాతీయంగా 53 దేశాల్లో అధికారిక భాష ఇంగ్లిష్. నేటి టెక్నాలజీ యుగంలో.. దైనందిన జీవితా నికి అత్యవసరమైన ఇంటర్నెట్ భాష కూడా ఇంగ్లిష్! అంతే కాదు.. సైన్స్, మ్యాథ్స్, కం ప్యూటర్స్, ఏవియేషన్, టూరిజం, మెడిసిన్.. ఇలా ఏ సబ్జెక్టు నేర్చుకోవాలన్నా.. ఏ రంగంలో అవకాశాలు అందుకోవాలన్నా.. ఉన్నత స్థాయికి ఎదగాలన్నా.. ఇంగ్లిష్‌లో గలగలా మాట్లాడగలగడం తప్పనిసరి. ఇంతటి ప్రాధాన్యం కలిగిన ఇంగ్లిష్‌ను మీరు ఎలాంటి బెరుకు లేకుండా ఆత్మవిశ్వాసంతో మాట్లాడేలా శిక్షణ ఇచ్చేందుకు సాక్షి ఎడ్జ్ ముందుకు వచ్చింది. స్పోకెన్ ఇంగ్లిష్ శిక్షణలో విశేష అనుభవమున్న సాక్షి ఎడ్జ్ నిపుణుల వినూత్న బోధనతో తక్కువ సమయంలోనే మీరు భాషపై పట్టుసాధించొచ్చు. కోర్సులో భాగంగా.. స్పీకింగ్, లిజనింగ్ స్కిల్స్, ఉచ్చారణ, మాట్లాడడంలో దొర్లే తప్పులను సరిదిద్దడంతోపాటు గ్రామర్‌పైనా అవగాహన కల్పిస్తారు. ప్రత్యేకంగా రూపొందించిన కోర్సు మెటీరియల్‌ను సైతం అందిస్తారు. కోర్సు విజయవంతంగా పూర్తిచేసిన వారికి సర్టిఫికెట్లు కూడా అందజేస్తారు.

SAKSHI edge

కోర్సు కాలపరిమితి: జనవరి 4వ తేదీ నుంచి ఒక నెల కోర్సు
కోర్సు ఫీజు : రూ. 3,500,
సమయం : సా॥ 5.30 గంటల నుంచి 7.30 గంటల వరకు,
తరగతులు నిర్వహించే స్థలం: స్టెప్స్ (సొసైటీ ఫర్ ట్రిగరింగ్ ఎంప్లాయ్‌బులిటీ, ప్రొఫెషనల్ స్కిల్స్),డోర్.నెం. 18-1-762/2, మొదటి అంతస్తు, ఎస్.కె.హోల్‌సేల్ మార్ట్ పైన, తిరుపతి
రిజిస్ట్రేషన్స్ నిర్వహించే స్థలం: సాక్షి కార్యాలయం, 3వ ఆంతస్తు శ్రీదేవి కాంప్లెక్స్, తిలక్‌రోడ్, తిరుపతి
ఆసక్తి కలిగిన అభ్యర్థులు : ఉదయం 10 నుంచి సా॥ 6 గంటల్లోపు 96666 97219, 9603533300 నంబర్లను సంప్రదించగలరు.
లేదా ఇ-మెయిల్: sakshiedge@gmail.com అనే మెయిల్‌కు మీ వివరాలు పంపగలరు.



అప్పలాయగుంటకు పోటెత్తిన భక్తులు



స్వామివారి దర్శనానికి క్యూలో వెళుతున్న భక్తులు

వడమాలపేట: నూతన సంవత్సరం సందర్భంగా అప్పలాయగుంట శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆదివారం అర్ధరాత్రి ఒంటి గంట దాటిన తరువాత టీటీడీ అధికారులు భక్తులకు స్వామివారి దర్శనభాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా వేలాది మంది భక్తులు తరలివచ్చారు. భక్తుల వాహనాలను కిలోమీటరుకు దూరంలో ఆపి అక్కడ నుంచి టీటీడీ ఉచిత బస్సులను భక్తుల కోసం ఏర్పాటు చేసింది. వడమాలపేట ఎస్ఐ నాగేంద్రబాబు తన సిబ్బందితో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా బందోబస్తు చేశారు. డిప్యూటీ ఈఓ మునిరత్నంరెడ్డి, ఆలయాధికారులు శ్రీనివాసరాజు, రాజేష్, ఆలయ ప్రధానార్చకులు సూర్యకుమారాచార్యులు, రమణాచార్యులు, టీటీడీ సిబ్బంది ఆలయం వద్ద పర్యవేక్షించారు. అలాగే అంజేరమ్మ ఆలయం, అప్పలాయగుంటలోని చంద్రమౌళీశ్వర ఆలయం, ఇరగలప్ప చలంలలో భక్తులు పెద్ద ఎత్తున స్వామివారి దర్శనాలు చేసుకున్నారు.

వినతి గతి అంతే

చిత్తూరు కలెక్టరేట్: జిల్లాలో ఐదో విడత జన్మభూమి మా- ఊరు కార్యక్రమం నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాట్లూ పూర్తిచేశారు. కానీ జనం మాత్రం ఇప్పటికే నాలుగు విడతలు వినతులిచ్చి విసిగిపోయి ఆగ్రహంతో ఉన్నారు. గ్రామానికి అధికార గణమే వస్తుంది...సమస్యలను సత్వరం పరిష్కరిస్తుందంటూ ప్రభుత్వం ప్రచారం చేస్తోంది. ఈ పథకం తీరు తెన్నులను లోతుగా పరిశీలిస్తే అసలు విషయం బయటపడుతుంది. ఇప్పటి వరకు జరిగిన 4 విడతల జన్మభూమి మా–ఊరులో వచ్చిన అర్జీల్లో40 శాతం పరిష్కారానికి నోచుకోలేదు. అధికారులు పరిష్కారమైనవి 60శాతమని చెబుతున్నా ఆ సంఖ్యపైనా అనుమానాలు కలుగుతున్నాయి. జనానికి ఎక్కువ సమస్యలు రెవెన్యూ శాఖతోనే ముడిపడి ఉంటున్నాయి. కానీ ఇవే భారీగా పేరుకుపోయి ఉన్నాయి. ముఖ్యంగా రైతులు తమ సమస్యలను ఎవరు పరిష్కరిస్తారో తెలియక అవస్థలు పడుతున్నారు. జన్మభూమి మా–ఊరు గ్రామసభలను 2 నుంచి 11వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ప్రధానంగా సాంఘిక సంక్షేమం, ప్రజా ఆరోగ్యం, స్వచ్ఛాంధ్ర, గ్రామాభివృద్ధి తదితరాలను చేపట్టాలని, గ్రామ సభలన్నింటినీ పండుగ వాతావరణంలో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయిం చింది. వాస్తవానికి ఈ కార్యక్రమంపై ప్రజలు పెదవి విరుస్తున్నారు. గత 4 విడతల్లో సమస్యలే పరిష్కారం కాలేదని అధికార పార్టీ కార్యకర్తలు కూడా పెదవి విరుస్తున్నారు. మొదటి విడత కార్యక్రమానికి జనం వినతులతో హోరెత్తించారు. నాలుగో విడతకొచ్చేసరికి జన స్పందన తగ్గిపోయింది. నమ్మకం లేకపోవడమే ఇందుకు కారణం. గత జన్మభూమి సందర్భంగా పలుచోట్ల ప్రజలతోపాటు, అధికార పార్టీ కార్యకర్తలే జన్మభూమి గ్రామసభలను అడ్డుకోవడం, పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తమవడం తెలిసిందే. దీంతో అధికారులు సభలు నిర్వహించలేక, పోలీసుల సహకారాన్ని తీసుకుని అర్ధంతరంగా ముగిస్తూ కార్యక్రమాన్ని మమ అనిపించారు. ఈసారి పరిష్కారం చూపని జన్మభూమి కార్యక్రమం నిర్వహించేందుకు జనంలోకి ఎలా వెళ్లాలని అధికారులు లోలోన ఆందోళన చెందుతున్నారు.

పరిష్కారానికి నోచుకోని వినతులు....

2014 అక్టోబర్‌లో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రెండవ విడత జన్మభూమిని 2015 జూన్ నెలలో, మూడు, నాలుగో విడతలు 2016, 2017 జనవరిలో చేపట్టింది. ప్రజల నుంచి 7,05,525 దరఖాస్తులు వచ్చాయి. అందులో రెవెన్యూ, పక్కా గృహాలు, రేషన్ కార్డులు, పింఛన్ల కోసం అధిక సంఖ్యలో వినతులు వచ్చాయి. 3.96 లక్షల దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించినట్లు అధికారులు తెలియజేస్తున్నారు.

జన్మభూమి సభలను బహిష్కరిస్తాం

వైఎస్సార్ సీపీ జెడ్పీ ఫ్లోర్ లీడర్ వెంకట్‌రెడ్డి యాదవ్



చిత్తూరు ఎడ్యుకేషన్: జిల్లాలో ఈ నెల 2 నుంచి 11వ తేదీ వరకు జరగనున్న జన్మభూమి సమావేశాలకు వైఎస్సార్ సీపీ ప్రజాప్రతినిధులు బహిష్కరిస్తున్నట్లు ఆ పార్టీ జెడ్పీ ఫ్లోర్ లీడర్ వెంకట్‌రెడ్డి యాదవ్ సోమవారం తెలిపారు. ఆయన చిత్తూరులో విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన మరుగుదొడ్ల పనులలో భారీ ఎత్తున అక్రమాలు జరిగాయన్నారు. ఆ అక్రమాలపై ఇదివరకే వైఎస్సార్ సీపీ నాయకులు ధర్నాలు, ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. నీరు– చెట్టు పనులు, ప్రభుత్వం విడుదల చేసే ప్రతి పనుల్లో అవినీతి జరుగుతోందని విమర్శించారు. జెడ్పీ నిధులు ఏకపక్షంగా విడుదల, పింఛన్ల జాబితా నుంచి అర్హుల పేర్లు తొలగింపునకు నిరసనగా తమ పార్టీ నాయకులు, జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, సర్పంచ్‌లు గైర్హాజరవుతున్నట్లు తెలిపారు.

పండుగ వాతావరణంలో జన్మభూమి

కలెక్టర్ ప్రద్యుమ్న



చిత్తూరు కలెక్టరేట్: జన్మభూమి మా– ఊరు కార్యక్రమాలను పండుగ వాతావరణంలో నిర్వహించనున్నట్లు కలెక్టర్ ప్రద్యుమ్న తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంగళవారం నుంచి 11వ తేదీ వరకు జరిగే కార్యక్రమాల్లో రోజుకో అంశంపై జన్మభూమి సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గత జన్మభూమి సభల కన్నా ఈ దఫాలో వినూత్న పద్ధతిలో కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 1,365 గ్రామాల్లో ఆయా గ్రామ కమిటీల ఆధ్వర్యంలో పది రోజుల పాటు కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ప్రతి రోజు జన్మభూమి కార్యక్రమాలను ఎప్పటికప్పుడు గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయి కమిటీలు పర్యవేక్షిస్తాయన్నారు. అనంతరం ఆయన జన్మభూమి మా–ఊరు పోస్టర్లను విడుదల చేశారు.

సోనోవిజన్ లక్కీడ్రా విజేతలు

తిరుపతి: ఎలక్ట్రానిక్ గృహోపకరణాల షోరూం సోనోవిజన్ క్రిస్మస్, న్యూఇయర్ సేల్ లక్కీడ్రా విజేతలను సోమవారం ప్రకటించారు. తిరుపతి సోనోవిజన్ షోరూంలో తీసిన లక్కీడ్రాలో మొదటి బహుమతి మారుతీ కారును శ్రీకాళహస్తికి చెందిన వెంకటసుబ్బయ్య గెలుచుకున్నారు. రెండో బహుమతి ఎల్ఈడీ టీవీని తిరుపతి అన్నమయ్యనగర్‌కు చెందిన సుమంత్ సొంతం చేసుకున్నారు. తిరుపతి బైరాగిపట్టెడకు చెందిన పాండ్యన్ మూడో బహుమతి రిఫ్రిజిరేటర్‌ను గెలుచుకున్నాడు. సోనోవిజన్ కొనుగోలుదారుల సమక్షంలో నిర్వహించిన ఈ లక్కీడ్రా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తిరుపతి ఎమ్మెల్యే సుగుణమ్మ విచ్చేశారు.



డ్రా తీస్తున్న తిరుపతి ఎమ్మెల్యే సుగుణమ్మ



మదనపల్లె నియోజకవర్గం సీటీఎం వద్ద ప్రజాసంకల్ప యాత్రలో వైఎస్.జగన్‌మోహన్ రెడ్డితో కలిసి నడుస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి

'నూనె'గారిన వేరుశనగ రైతు..!



మూతబడిన నూనెవిత్తుల కర్మాగారం

- నూనె విత్తుల కర్మాగారం మూతతో నష్టపోతున్న రైతులు
- 360 రైతు సొసైటీల ఏర్పాటు
- బాబు జమానాలో మూత
- కిరణ్ హయాంలో యంత్రాల విక్రయం
- శిథిలావస్థలో కర్మాగారం భవనాలు
- ప్రస్తుతం బాలికల గురుకులం, ప్రభుత్వ ఐటీఐ నిర్వహణ

దేశానికి వెన్నెముక రైతు. ఆ రైతును పట్టించుకోవాల్సిన ప్రభుత్వాలు వారిని ఆదుకునేందుకు ఉద్దేశించిన పరిశ్రమలపై నిర్లక్ష్యం వహిస్తున్నాయి. నష్టాల పేరుతో మూసివేస్తూ రైతు వెన్ను విరుస్తున్నాయి. ఈ కోవలోనే సీమ వేరుశనగ రైతులను ఆదుకునేందుకు పీలేరులో ఏ ర్పాటు చేసిన శ్రీకృష్ణదేవరాయ నూనె విత్తుల కర్మాగారాన్ని మూసివేశారు. ఫలి తంగా వేరుశనగకు గిట్టుబాటు ధర లభించక రైతులు నష్టాలపాలవుతున్నారు.

పీలేరు: తీవ్ర కరువు కాటకాలతో అల్లాడే రాయలసీమ జిల్లాల్లోని వేరుశనగ రైతుల జీవితాల్లో వెలుగు నింపాలన్న ఉన్నతాశయంతో పరిశ్రమ ఏర్పాటు ఆవశ్యకతను గుర్తించారు. ఆలోచన వచ్చిందే తడవుగా 1989లో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్తూరు జిల్లా పీలేరులో శ్రీకృష్ణదేవరాయ నూనె విత్తుల కర్మాగారం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. పీలేరు పట్టణ శివారు ప్రాంతం బళ్లారి– తిరుపతి జాతీయ రహదారి పక్కనే 63.84 ఎకరాల్లో పరిశ్రమ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. సీమలోని చిత్తూరు, కడప, అనంతపురంతో పాటు నెల్లూరు జిల్లా రైతులు పండించే వేరుశనగ పంటకు గిట్టుబాటు ధర కల్పించడం, ఉపాధి అవకాశాలను మెరుగు పర్చాలని సంకల్పించారు. పరిశ్రమ నిర్మాణం నిర్ణీత గడువులోపు పూర్తి చేసుకోగా, 1991లో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. 1995 నాటికి పరిశ్రమ పనితీరు ఉచ్ఛస్థితికి చేరుకుంది. వేరుశనగ సేకరణ కోసం నాలుగు జిల్లాల పరిధిలో 360 సొసైటీలను ఏర్పాటు చేశారు. ఒక్కో సొసైటీలో 100 మంది రైతులు సభ్యులుగా ఉండేవారు. వీరి నుంచి వేరుశనగ, పొద్దుతిరుగుడు సేకరించేవారు. ఇక్కడే వేరుశనగ, పొద్దుతిరుగుడు నుంచి ప్యూరిఫైడ్ వేరుశనగ, సన్‌ఫ్లవర్ ఆయిల్ తయారు చేసేవారు. రోజుకు 200 లోడ్ల వేరుశనగ విత్తులు సేకరించి నూనె తీసేవారు. పాలకుల నిర్లక్ష్యానికి పర్యవేక్షకుల స్వార్థం జతకావడంతో లాభాల్లో పయనించిన పరిశ్రమకు బాలారిష్టాలు మొదలయ్యాయి. 1996 తరువాత నూనె విత్తుల కర్మాగారం పనితీరు తిరోగమనంలోకి వెళ్లింది. పరిశ్రమ నిర్వహణ కోసం ఎన్‌డీడీబీ నుంచి తీసుకున్న రూ.40 కోట్లు రుణం తిరిగి చెల్లించలేకపోయారు. దీంతో నష్టాలను సాకుగా చూపుతూ 2003లో అప్పటి సీఎం నారా చంద్రబాబునాయుడు జమానాలో పరిశ్రమను మూసివేశారు. పరిశ్రమ మూతపడ్డప్పటి నుంచి పరిశ్రమకు కాపలాగా సెక్యూరిటీ గార్డులను నియమించారు. పరిశ్రమ ఏర్పాటు సందర్భంగా కొంతకాలం కేవీపల్లె మండలం తిమ్మాపురానికి చెందిన రఘురామిరెడ్డి చైర్మన్‌గా పనిచేశారు. అనంతరం పరిశ్రమ పర్యవేక్షణ బాధ్యత ఐఏఎస్‌ల చేతుల్లోకి వెళ్లింది. పరిశ్రమ మూత పడే నాటికి ఇక్కడ 139 మంది రెగ్యులర్ ఉద్యోగులతో పాటు 200 మంది కాంట్రాక్ట్ సిబ్బంది పనిచేసేవారు. పరిశ్రమ మూసివేతతో కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారు.

మామ ప్రారంభం.. అల్లుడి జమానాలో మూత

ఎంతో ఉన్నతాశయంతో ఎన్టీఆర్ శ్రీకృష్ణదేవరాయ నూనెవిత్తుల కర్మాగారం ఏర్పాటుకు కృషి చేస్తే, అల్లుడా మజాకా అన్నట్లు చంద్రబాబు క్లోజ్ చేయించారు. నాలుగు జిల్లాల్లో సుమారు ఆరు లక్షల హెక్టార్లలో వేరుశనగ సాగు చేస్తున్నారు. ఆరుగాలం కష్టించి పండించే వేరుశనగకు గిట్టుబాటు ధర లభించక సీమ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.

నల్లారి హయాంలో యంత్రాల విక్రయం..

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చివరి సీఎం, పీలేరు నుంచి ప్రాతినిధ్యం వహించిన నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి మూతపడ్డ శ్రీకృష్ణదేవరాయ నూనెవిత్తుల కర్మాగారం తెరిపించేందుకు సంకల్పించకపోవడం గమనార్హం. ఆయన మరో అడుగు ముందుకేసి మూతపడ్డ పరిశ్రమలో యంత్రాలు శిథిలావస్థకు చేరుకున్నాయంటూ రూ.2,15 కోట్లకు టెండర్ ద్వారా విక్రయించి చేతులు దులుపుకున్నారు.

ప్రస్తుతం...

శిథిలాస్థకు చేరుకున్న శ్రీకృష్ణదేవరాయ నూనెవిత్తుల కర్మాగారంలో ఏపీ బాలికల గురుకులం, ప్రభుత్వ ఐటీఐలను నిర్వహిస్తున్నారు. ఇక్కడ చదువుతున్న విద్యార్థులకు కనీస వసతులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

శ్రీకృష్ణదేవరాయ నూనెవిత్తుల కర్మాగారానికి సంబంధించిన వివరాలు..

- **శంకుస్థాపన:** 1989లో అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు కర్మాగారం ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు.
- **ప్రారంభం:** 1991లో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్‌రెడ్డి కర్మాగారాన్ని ప్రారంభించి రాయలసీమ, నెల్లూరు జిల్లాల రైతులకు అంకితం చేశారు.
- **నిర్మాణ వ్యయం:** రూ.40 కోట్లు. ప్రస్తుత విలువ రూ.100 కోట్ల పైమాటే.
- **పరిధి:** చిత్తూరు, కడప, అనంతరపురం, నెల్లూరు జిల్లాలు.
- **సొసైటీలు:** నాలుగు జిల్లాల పరిధిలో 360 రైతు సొసైటీలు. ఒక్కో సొసైటీలో 100 మంది రైతులు సభ్యులుగా ఉండేవారు.
- **పరిశ్రమ లొకేషన్:** చిత్తూరు జిల్లా పీలేరు మండలం, గూడరేవుపల్లె పంచాయతీ పరిధిలోని పీలేరు పట్టణ శివారు ప్రాంతం (తిరుపతి మార్గంలో రహదారి పక్కనే)
- **విస్తీర్ణం:** 63.84 ఎకరాలు
- **యంత్రాల విక్రయం:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చివరి సీఎం నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి హయాంలో 2014లో నూనెవిత్తుల కర్మాగారంలోని యంత్రాలు, ఆయిల్ ట్యాంకర్లను రూ.2.15 కోట్లకు అమ్మేశారు.
- **పరిశ్రమ మూత:** నష్టాలను సాకుగా చూపి 2003లో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు జమానాలో పరిశ్రను మూసివేశారు.
- **పరిశ్రమ మూతనాటి స్థితి:** నూనెవిత్తుల కర్మాగారం మూతపడ్డ నాటికి ఇక్కడ 139 మంది రెగ్యులర్ ఉద్యోగులు, 200 మంది కాంట్రాక్ట్ కార్మికులు పనిచేసేవారు.

అందరికీ జనవరి.. మాకు ఉరి..!

- ఫార్మా–డి విద్యార్థులు వినూత్న నిరసన
- 6వ రోజుకు చేరిన నిరాహార దీక్షలు

తిరుపతి (అలిపిరి): రాష్ట్రంలో ప్రజలందరికీ జనవరి.. మాకు ఉరి.. అంటూ ఫార్మా–డి విద్యార్థులు నోటికి నల్లగుడ్డ కట్టుకుని వేలాడుతున్న ఉరితాడును చూపుతూ వినూత్న నిరసనకు దిగారు. ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరుతూ విద్యార్థులు కార్పొరేషన్ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరాహార దీక్షలు సోమవారం 6వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా డాక్టర్ ఆఫ్ ఫార్మసీ అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ వందలాది మంది విద్యార్థులు నిరవధిక దీక్షలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. 2008లో ఫార్మా–డి కోర్సును దేశ వ్యాప్తంగా ప్రారంభించారని తెలిపారు. ఆరు ఏళ్లపాటు విద్యనభ్యసించిన వేలాది మంది విద్యార్థులు ఉపాధిలేక రోడ్డున పడ్డారని వాపోయారు. ప్రభుత్వం స్పందించి వైద్య, ఆరోగ్య విభాగాల్లో ఫార్మా–డి అభ్యర్థులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ప్రభుత్వం దిగిరాకుంటే నిరాహార దీక్షలు కొనసాగిస్తామని హెచ్చరించారు.

స్కూటర్ ఢీకొని వృద్ధుడి దుర్మరణం



మృతిచెందిన లాజర్

మదనపల్లె క్రైం: స్కూటర్ ఢీకొని వృద్ధుడు దుర్మరణం చెందిన సంఘటన ఆదివారం రాత్రి మదనపల్లె మండలంలో జరిగింది. మరో ఇద్దరి తీవ్ర గాయాలయ్యాయి. మదనపల్లె రూరల్ పోలీసుల కథనం మేరకు.. వలసపల్లె పంచాయతీ పుంగనూరు రోడ్డులోని క్రిష్ణాపురానికి చెందిన గుండ్లూరి లాజర్(65) ఆదివారం రాత్రి 8 గంటల సమయంలో రోడ్డు పక్కనున్న చిల్లర దుకాణంలో కొనుక్కోవడానికి వచ్చాడు. అదే సమయంలో మదనపల్లె సబ్‌కలెక్టరేట్ సమీపంలోని కారు మెకానిక్ షెడ్ నిర్వాహకుడు ఆర్.మంజునాథ్(35), అతని స్నేహితుడు వసంతకుమార్(34) ద్విచక్ర వాహనంలో వేగంగా వస్తూ లాజర్‌ను ఢీకొన్నారు. ముగ్గురూ తీవ్రంగా గాయపడ్డారు. వారిని స్థానికులు మదనపల్లె ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వృద్ధుడి పరిస్థితి విషమంగా ఉండడంతో డాక్టర్లు తిరుపతికి రెఫర్ చేశారు. కుటుంబ సభ్యులు అతన్ని బెంగళూరుకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందాడు. మంజునాథ, వసంతకుమార్ ప్రభుత్వాస్పత్రిలోనే చికిత్స పొందుతున్నారు. మృతునికి భార్య లక్ష్మమ్మ, ముగ్గురు పిల్లలు ఉన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ సునీల్‌కుమార్ తెలిపారు.


నకిలీ పాసుపుస్తకాల కేసులో ఇద్దరి అరెస్ట్



నిందితులు దామోదర్‌రెడ్డి, జానకిరామరెడ్డితో పోలీసులు

వెదురుకుప్పం: నకిలీ పాసు పుస్తకాలు తయారు చేసి బ్యాంకులో రుణం తీసుకున్న కేసులో ఇద్దరిని అరెస్టు చేసినట్టు ఎస్‌ఐ రామకృష్ణ తెలిపారు. ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడుతూ ఆళ్లమడుగు గ్రామానికి చెందిన రైతు నారాయణ రెడ్డికి భూములు ఉన్నాయని తెలిపారు. వాటిపై జాండ్లపేటకు చెందిన దామోదర్ రెడ్డి నకిలీ పట్టాదారు పాసు పుస్తకాలు తయారు చేసుకున్నాడన్నారు. వాటిని తీసుకుని కార్వేటినగరం ఆంధ్రాబ్యాంకులో రూ.5 లక్షలు రుణం తీసుకున్నాడని పేర్కొన్నారు. అసలు విషయం తెలుసుకున్న రైతు నారాయణ రెడ్డి రెవెన్యూ, పోలీసు అధికారులకు ఫిర్యాదు చేశాడని తెలిపారు. విచారణ జరపగా బ్యాంకుకు అందజేసిన పత్రాలు నకిలీవని తేలిందన్నారు. దీంతో నిందితుడు దామోదర్ రెడ్డిని అరెస్ట్ చేశామని తెలిపారు. దామోదర్ రెడ్డికి సహకరించిన ఆళ్లమడుగు గ్రామానికి చెందిన జానకిరామరెడ్డిని కూడా అరెస్ట్ చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు. నకిలీ రికార్డుల తయారీ కేసులో ఇంకా కొందరు నిందితులు ఉన్నారని, వారిని కూడా త్వరలోనే అరెస్టు చేస్తామని చెప్పారు.

వైఎస్సార్ సీపీలో చేరిక



ఏర్పేడు: మండలంలోని బండివానిపల్లెకు చెందిన 30 మంది టీడీపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ సీపీలో చేరారు. వైఎస్సార్ సీపీ శ్రీకాళహస్తి నియోజకవర్గ సమన్వయకర్త బియ్యపు మధుసూదన రెడ్డి సోమవారం గ్రామంలో సమావేశం నిర్వహించారు. ఆయన ఆధ్వర్యంలో చలపతి, ఏడుకొండలు, వెంకటాద్రి, గురవయ్య, రవిచంద్ర, వీరేంద్ర, పెంచలరావు, జయరామయ్య, కల్యాణ్, వీరేంద్ర, పెంచలయ్య, వెంకటయ్య, నాగయ్య, ధర్మయ్య, మోహన్, వెంకటరమణయ్య, రవికుమార్ తదితరులు పార్టీలో చేరారు. వారికి మధుసూదనరెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసమస్యలపై చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు రమణయ్య యాదవ్, మునిరత్నంరెడ్డి, జనార్దన్‌రెడ్డి, సర్పంచ్ మునిరెడ్డి, నాయకులు సిద్ధయ్య, మునికృష్ణారెడ్డి, వరదయ్య తదితరులు పాల్గొన్నారు.

విషం జ్వరంతో బాలుడి మృతి



మృతిచెందిన గౌతమ్

పెద్దతిప్పసముద్రం: విష జ్వరంతో సోమవారం బాలుడు మృతిచెందాడు. మండలంలోని తుమ్మరకుంట పంచాయతీ నవాబుకోటకు చెందిన చేదబావిరెడ్డప్ప, వనితమ్మ దంపతుల కొడుకు గౌతం (1) వారం రోజులుగా జ్వరంతో బాధపడుతున్నాడు. బి.కొత్తకోట, మదనపల్లె ఆస్పత్రుల్లో చికిత్స చేయించినా తగ్గలేదు. పరిస్థితి విషమించడంతో వైద్యులు బాలుడిని తిరుపతికి రెఫర్ చేశారు. తిరుపతి రుయాలో వైద్యం పొందుతూ బాలుడు గౌతం సోమవారం మృతిచెందాడు. ఒక్కగానొక్క కొడుకు మృతిచెందడంతో ఆ తల్లిదండ్రుల రోదన అంతాఇంతా కాదు.

భవిష్యం

మేషం: రహస్య విషయాలు తెలుసుకుంటారు. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. ఆర్థిక ప్రగతి. కొన్ని సమస్యలు తీరతాయి. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు హోదాలు.

వృషభం: పనుల్లో స్వల్ప ఆటంకాలు. వృథా ఖర్చులు. కుటుంబసభ్యులతో మాట పట్టింపులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఒత్తిడులు.



మిథునం: ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో గౌరవం పెరుగుతుంది. ఆశ్చర్యకరమైన విషయాలు తెలుస్తాయి. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు చిక్కుల నుంచి విముక్తి.

కర్కాటకం: శ్రమాధిక్యం. పనుల్లో అవాంతరాలు. వ్యయప్రయాసలు. మిత్రులతో కలహాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఊహించని మార్పులు.

సింహం: కుటుంబంలో శుభకార్యాలు. ఆర్థికాభివృద్ధి. కీలక నిర్ణయాలు. వ్యవహారాలలో విజయం. విందువినోదాలు. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

కన్య: ఆర్థిక లావాదేవీలు సంతృప్తినిస్తాయి. ప్రముఖులతో పరిచయాలు. భూ వివాదాలు పరిష్కారం. సంఘంలో గౌరవం. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు కొత్త హోదాలు.

తుల: వ్యవహారాలలో అవాంతరాలు. వ్యయప్రయాసలు. బంధువులతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలు నిరాశ కలిగించవచ్చు.

వృశ్చికం: అనుకోని ప్రయాణాలు. కొన్ని పనులు వాయిదా వేస్తారు. ఆర్థిక పరిస్థితి అంతగా అనుకూలించదు. వ్యాపారాలలో లాభాలు సామాన్యమే. ఉద్యోగులకు పనిభారం.

ధనుస్సు: నూతన వ్యక్తులు పరిచయం. శుభవార్తలు అందుకుంటారు. ఆర్థికాభివృద్ధి. ముఖ్య నిర్ణయాలు. కార్యజయం. ఆహ్వానాలు, గ్రీటింగ్‌లు అందుతాయి. వ్యాపార, ఉద్యోగాలలో కొత్త ఆశలు.

మకరం: రుణ ఒత్తిడులు తొలగుతాయి. ఆప్తుల సలహాలు స్వీకరిస్తారు. భూములు, వాహనాలు కొంటారు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల పరిస్థితి.

కుంభం: వ్యవహారాలు ముందుకు సాగవు. ఆర్థిక ఇబ్బందులు. మిత్రులు, కుటుంబ సభ్యులతో మాటపట్టింపులు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపారాలు, ఉద్యోగాలలో మార్పులు.

మీనం: వ్యయప్రయాసలు. బంధు వర్గంతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు పెరుగుతాయి.

– సింహంభట్ల సుబ్బారావు

నేడు పున్నమి గరుడ వాహన సేవ రద్దు

సాక్షి, తిరుమల: ప్రతినెలా పౌర్ణమినాడు నిర్వహించే శ్రీవారి గరుడసేవను జనవరి 2వ తేదీ టీటీడీ రద్దు చేసింది. శ్రీవారి ఆలయంలో డిసెంబరు 18నుంచి జనవరి మొదటివారం వరకు అధ్యయనోత్సవాలు జరుగుతున్న విషయం విదితమే. ఈ కారణంగా పౌర్ణమి గరుడసేవను రద్దు చేశారు.శ్రీవారి ప్రణయ కలహోత్సవం జనవరి 3వ తేదీ నిర్వహించనున్నారు. శ్రీవేంకటేశ్వరస్వామి తన దేవేరులతో కలసి ప్రణయ కలహోత్సవంలో పాల్గొంటారు. ఆరోజు సాయంత్రం 4 గంటల తర్వాత స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులు బంగారు పల్లకిపై వేరువేరుగా వైభవోత్సవ మండపం నుంచి ఊరేగింపుగా బయలుదేరి వరాహస్వామి ఆలయం వద్ద ఒకరుకొకరు ఎదురేగుతారు. ఇక్కడ అర్చకులు స్వామి, అమ్మవార్ల తరపున వేర్వేరుగా ఆళ్వారు దివ్యప్రబంధంలోని పాశురాలు స్తుతిస్తారు. అమ్మవార్లు స్వామివారిని నిందాస్తుతి చేసిన తర్వాత ఒకరిపై ఒకరు పూలబంతులు విసరడం, స్వామివారు పుష్పఘాతం నుంచి తప్పించుకోవడం వంటి ఆసక్తికరమైన సన్నివేశాలతో ఈ ఉత్సవాన్ని వైభవంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా శ్రీవారి ఆలయంలో ఆర్జితసేవలైన వసంతోత్సవ సేవను టీటీడీ రద్దు చేసింది.

16న పార్వేట ఉత్సవం

తిరుమల శ్రీవారి ఆలయంలో జనవరిలో పలు ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఇందులో..

జనవరి 3-	ప్రణయ కలహోత్సవం
7నుంచి 13 వరకు-	ఆండాళ్ నీరాటోత్సవం
11-	శ్రీవారి అధ్యయనోత్సవాల ముగింపు
14-	భోగి
15-	మకర సంక్రాంతి
16-	పార్వేట ఉత్సవం
24-	రథసప్తమి
31-	రామకృష్ణతీర్థ ముక్కోటి

-సాక్షి, తిరుమల

నేడు జూడాల ర్యాలీ

తిరుపతి (అలిపిరి): కేంద్ర కేబినెట్ ఆమోదించిన నేషనల్ మెడికల్ కమిషన్ బిల్లుకు వ్యతిరేకంగా ర్యాలీని చేపట్టనున్నట్లు ఏపీ జూనియర్ డాక్టర్ల అసోసియేషన్ ఎస్‌వీఎంసీ శాఖ అధ్యక్షులు లావణ్యకుమారి, ఉపాధ్యక్షులు విష్ణు భరద్వాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ర్యాలీ మంగళవారం ఉదయం 8 గంటలకు రుయా కూడలి నుంచి ప్రారంభమై స్విమ్స్ కూడలి వరకు కొనసాగుతుందన్నారు. ఎంసీఐలో అవినీతి అరికట్టలేక సంస్థనే రద్దుచేసి కొత్త కమిషన్‌ను ప్రవేశ పెట్టాలని తీర్మానించడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా ర్యాలీని విజయవంతం చేయాలని జూడాలకు వారు పిలుపునిచ్చారు.

తాపీమేస్త్రీ, ప్లంబింగ్‌లో ఉచిత శిక్షణ

తిరుపతి కల్చరల్: మెప్మా సహకారంతో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ ఆధ్వర్యంలో తాపీమేస్త్రి, ప్లంబింగ్ కోర్సులలో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు ఆ సంస్థ సహాయ సంచాలకుడు విజయప్రతాప్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణకు జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల పరిధిలోని అభ్యర్థులు అర్హులని సూచించారు. 15 రోజుల పాటు జరిగే ఈ శిక్షణలో అభ్యర్థులకు ఉచితంగా భోజనం, శిక్షణానంతరం రూ.3000ల స్టైఫండ్ ఇస్తామన్నారు. 18 నుంచి 40 ఏళ్ల వయసు కలిగిన అభ్యర్థులు ఆధార్, రేషన్ కార్డు, నాలుగు ఫొటోలతో తిరుపతి అలిపిరి రోడ్డులో మెడికల్ కళాశాల ఎదురుగా నున్న నాక్ శిక్షణ కేంద్రంలో సంప్రదించాలని కోరారు. మరిన్ని వివరాలకు 9700413939, 7981155147లను సంప్రదిచాలని సూచించారు.

నేడు ముక్కంటి దర్శనానికి బ్రేక్

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి శివయ్య జన్మనక్షత్రం(ఆరుద్ర నక్షత్రం)నేపథ్యంలో ఆలయం తరపున మంగళవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు విశేషపూజలతో పాటు వేడినీళ్లతో స్వామి, అమ్మవార్లకు అభిషేకాలు చేపట్టనున్నారు. ఆ సమయంలో భక్తులకు దర్శనాలు నిలిపేశారు. ఉదయం 4గంటల నుంచి 9గంటల వరకు మధ్యాహ్నం 1.30గంటల నుంచి రాత్రి 9గంటల వరకు యథావిధిగా భక్తులకు స్వామి,అమ్మవార్ల దర్శనాలు కొనసాగిస్తారు. మంగళవారం తెల్లవారుజాము 3.30గంటలకు మంగళవాయిద్యాలు, 3.45గంటలకు తిరుమంజనం, 4.00గంటలకు గోపూజ, సర్వదర్శనం ప్రారంభం, 4.30గంటలకు ప్రథమకాలాభిషేకం, 5గంటలకు లింగోద్భవ కాలాభిషేకం, 5.30గంటలకు పుష్టిలింగం పూజలు, (బియ్యపు పిండి,నెయ్యితో శివలింగం ఏర్పాటుచేసి పూజలు), 6.30గంటలకు నటరాజస్వామికి ప్రత్యేక అభిషేకాలు చేపట్టనున్నారు.

నేడు ఎస్వీయూలో యూఆర్‌సీ సమావేశం

యూనివర్సిటీక్యాంపస్: ఎస్వీయూనివర్సిటీలో మంగళవారం యూనివర్సిటీ రీసెర్చ్ కమిటీ సమావేశం జరగనుంది. వీసీ దామోదరం అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో పీహెచ్‌డీ అడ్మిషన్ల అంశంపై చర్చసాగనుంది. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న రీసెట్ –2018 నిర్వహణ కూడా సమావేశంలో చర్చకు రానుంది. పీహెచ్‌డీ కోర్సులో రీసెర్చ్ గైడెన్స్ ఇవ్వడానికి అధ్యాపకులకు రెండు సంవత్సరాల సర్వీసు అవసరం. పలువురు అధ్యాపకులు రిటైర్డ్ అయిపోవడం, ఉన్న అధ్యాపకుల్లో కూడా చాలా మంది రిటైర్డ్‌కు దగ్గరగా ఉండడంతో రెండేళ్ల సర్వీసు ఉండాలన్న నిబంధనపై చర్చించే అవకాశం ఉంది. అలాగే ఒక్కో ప్రొఫెసర్ దగ్గర పీహెచ్‌డీ అభ్యర్థులను చేర్చుకునే సంఖ్య పెంచే అవకాశంపై ఈ సమావేశంలో చర్చించే అవకాశం ఉంది

4న జాబ్‌మేళా

చిత్తూరు ఎడ్యుకేషన్: జిల్లా కేంద్రంలోని ఉపాధి కార్యాలయం(ఎంప్లాయిమెంట్ ఆఫీస్)లో జాబ్‌మేళాను నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వెంకటరమణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. డీమార్టు కంపెనీలో ఖాళీగా ఉన్న అకౌంటెంట్, ప్యాకర్స్, సేల్స్ అసిస్టెంట్ ఉద్యోగాల భర్తీకి ఎంపికలు నిర్వహిస్తారు. పది, ఇంటర్,డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులు అర్హులు. ఎంపికైన వారికి నెలకు రూ. 9500, అలవెన్సు ఇస్తారని ఆ ప్రకటనలో తెలిపారు.

ఆర్మీ రిక్రూట్‌మెంట్ తేదీల మార్పు

తిరుపతి అర్బన్: జిల్లా యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో వైఎస్సార్ కడపలో నిర్వహించనున్న ఇండియన్ ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ తేదీలు మార్పు చేసినట్లు సెట్విన్ సీఈఓ లక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 3 నుంచి 13 వతేదీ వరకు నిర్వహించాల్సిన ర్యాలీని 9వ తేదీ వరకు కుదించినట్లు పేర్కొన్నారు. చిత్తూరు జిల్లా సోల్జర్ జనరల్ డ్యూటీ అభ్యర్థులు 4న, టెక్నికల్ విభాగం అభ్యర్థులు 7న, ట్రేడ్‌మెన్ విభాగం అభ్యర్థులు 8న ర్యాలీకి హాజరుకావాలని సూచించారు. మరిన్ని వివరాలకు www.joinindianarmy.nic వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

తిరుపతి బులియన్

బంగారం

24 క్యారెట్లు 10 గ్రాములు	₹ 30,430
22 క్యారెట్లు ఒక గ్రాము	₹ 2,807
వెండి	
హోల్‌సేల్ ధర (కిలో)	₹ 39,850
రిటైల్ వెండి ఒక గ్రాము	₹ 41.60

తిరుమల సమాచారం



తిరుమలలో సోమవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 19 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం:

గదుల వివరాలు:

ఉచిత గదులు	– ఖాళీ లేవు
రూ.50 గదులు	– ఖాళీ లేవు
రూ.100 గదులు	– ఖాళీ లేవు
రూ.500 గదులు	– ఖాళీ లేవు

సేవలు

సహస్ర దీపాలంకరణ	– ఖాళీ లేవు
వసంతోత్సవం	– ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	– ఖాళీ లేవు

మంగళవారం ప్రత్యేక సేవ
: అష్టదళపాదపద్మారాధన

చికెన్ (సుగుణ)

కిలో, రూ.లలో

ఫాంగేట్	రిటైల్	డ్రస్ట్	స్కిన్‌లెస్
86	96	141	157

మటన్, గుడ్ల ధరలు

మటన్ (1కిలో) తిరుపతిలో	₹ 460.00
కోడిగుడ్లు(100) చిత్తూరులో	₹ 368.00
చెన్నై	
కోడిగుడ్లు (100) హోల్‌సేల్	₹ 375.00

వాతావరణం

ఉత్తర, వాయవ్య, తూర్పు రాష్ట్రాల్లో భారీ దట్టమైన పొగమంచు కురుసే అవకాశం ఉంది. ఈశాన్య రాష్ట్రాల్లో తేలికపాటి నుంచి మోస్తరుగా వర్షం పడుతుంది. అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. పంజబ్, హరియాణా, తూర్పు రాజస్తాన్‌లలో ఈదురు గాలులు వీస్తాయి.

చిత్తూరు వాతావరణం

గరిష్ఠం కనిష్ఠం
301.48°/1193.48°

జాతీయం

నగరం	గరిష్ఠ	కనిష్ఠ
ఢిల్లీ	20.2	05.7
కోల్‌కతా	24.6	15.3
బెంగళూరు	28.9	16.6
ముంబై	30.2	15.5
చెన్నై	30.2	22.7

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
అనంతపురం	34.0/18.6	వరంగల్	31.2/15.0
ఒంగోలు	33.1/22.0	మెదక్	30.8/11.8
నెల్లూరు	32.4/22.5	చిత్తూరు	30.4/19.4
కర్నూలు	32.1/20.1	తిరుపతి	30.4/19.4
గుంటూరు	31.8/13.8	ఏలూరు	29.7/22.1
ఖమ్మం	31.8/13.8	రాజమండ్రి	29.7/22.1
హైదరాబాద్	31.5/14.9	తాడేపల్లిగూడెం	29.7/22.1
రంగారెడ్డి	31.5/14.9	కాకినాడ	29.4/22.4
నిజామాబాద్	31.4/14.4	ఆదిలాబాద్	29.4/06.6
మహబూబ్‌నగర్	31.3/17.6	విశాఖపట్నం	29.0/22.6
కరీంనగర్	31.3/13.8	నల్లగొండ	28.8/14.0
విజయవాడ	31.2/20.4	శ్రీకాకుళం	27.5/18.8
కడప	31.2/17.0	విజయనగరం	27.5/18.8

బుల్లితెర

www.sakshi.com

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30	గుడ్ మార్నింగ్
ఉ.07.30	కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.08.30	న్యూస్ ఫీచర్
ఉ.09.00	రీజనల్ న్యూస్
ఉ.09.30	మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00	సాక్షి న్యూస్
ఉ.10.30	న్యూస్ ఫీచర్
మ.02.30	న్యూస్ ఫీచర్
సా.04.30	మార్గం
సా.05.00	స్పీడ్ న్యూస్
సా.05.30	ఉర్దూ న్యూస్
రా.07.30	పొలిటికల్ కారిడార్
రా.08.00	ఫోర్త్ ఎస్టేట్
రా.09.00	న్యూస్ 360
రా.09.30	మ్యాగజీన్ స్టోరీ
రా.10.30	స్క్రీన్ ప్లే
రా.11.30	న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.09.30 యువత
మ.12.00 లక్ష్మీకళ్యాణం
మ.03.00 స్వయంకృషి
సా.06.00 నిన్నే ప్రేమిస్తా
రా.09.00 కుబేరులు




మూవీస్ నౌ
ఉ.08.55 ఫైనల్ డెస్టినేషన్ 3
ఉ.10.45 ద అవెంజర్స్
మ.03.40 ఎంటర్ ద డ్రాగన్
సా.05.25 రాత్ ఆఫ్ ద టైటన్స్
రా.09.00 స్నేక్స్ ఆన్ ఏ ప్లేన్



హెచ్‌బీవో
ఉ.07.54 రాక్ ఆఫ్ ఏజెస్
ఉ.11.52 300
సా.04.08 కుంగ్‌ఫు పాండా 2
సా.05.46 వార్ డాగ్స్
రా.07.44 ద డిక్టేటర్



స్టార్ మూవీస్
ఉ.06.27 చైనీస్ జోడియాక్
ఉ.08.45 బేబీస్ డే ఔట్
సా.05.56 స్పైడర్ మ్యాన్ 3
రా.09.00 టామ్ యమ్ గూంగ్ 2
రా.11.11 ద డే ఆఫ్టర్ టుమారో



మా మూవీస్
ఉ.09.00 ఆహా
మ.12.00 పెళ్లిసందడి
మ.03.00 గౌరవం
సా.06.00 చూడాలనివుంది
రా.09.00 రంగం




జీ సినిమా
ఉ.04.45 మౌసమ్
ఉ.07.54 మస్తీ ఎక్స్‌ప్రెస్
మ.12.02 ఎన్‌కౌంటర్ శంకర్
మ.02.45 బర్సాత్
సా.05.43 వెల్కమ్



రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు
లోకనాథం (అర్బన్) - 98855 06087, సుధాకర్‌నాయుడు (కలెక్టరేట్) - 91778 67505,
శివప్రసాద్ (ఎడ్యుకేషన్) - 94911 69347, బాలసుందరం (రూరల్) - 9440939873,
కిషోర్ (గుడిపాల) - 9440703956, హరీష్ (కార్పొరేషన్) - 81063 28325

- గత వినతులకు పరిష్కారం ఏదీ..?
- 10,661 దరఖాస్తుల్లో 10 వేలకు పైగా పెండింగ్
- 2 నుంచి 11 వరకు మళ్లీ ప్రజల్లోకి



ప్రజల కనీస అవసరాలు.. కాలనీల్లో మౌలిక సదుపాయాల వసతులు కల్పించడానికి ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. అయితే నిర్వహణలో చిత్తశుద్ధి చూపకపోవడంతో ఇది కేవలం నాయకుల సొంత డబ్బాలకు, శుష్క వాగ్దానాలకు వేదికవుతోంది.

అయిదో సారీ..!

చిత్తూరు అర్బన్:

జనం సమస్యలు వినడానికి రూపొందించిన జన్మభూమి–మాఊరు తెలుగుదేశం పార్టీ సొంత ప్రచార కార్యక్రమంగా మిగిలిపోతోంది. గత మూడున్నరేళ్లల్లో ఇప్పటికే నాలుగుసార్లు జన్మభూమి నిర్వహించిన ప్రభుత్వం ప్రజలు సమస్యలను పరిష్కరించడంలో పెద్దగా శ్రద్ధ చూపలేదు. అయిదోసారి కూడా షరా మామూలుగా ప్రజలకు సారీ చెప్పి వచ్చేయడానికి నేతలు, అధికారులు సిద్ధమవుతున్నారు.

వినే ఓపిక ఉందా..?

గతేడాది నగరంలోని 50 డివిజన్లలో జన్మభూమి నిర్వహించారు. అయితే ఒక్కో డివిజన్‌లో సభలు నిర్వహించి ప్రజల్ని మాట్లాడనిస్తే వారి సమస్యలు అధికారులకు, పాలకులకు అర్థమయ్యేవి. కానీ కార్పొరేషన్ అధికారులు, పాలకులు 50 డివిజన్లలో ఎనిమిది రోజుల్లో జన్మభూమిని నిర్వహించి రికార్డు స్థాయిలో సభలను ముగించేశారు. ఒక్కోరోజు 6 నుంచి 8 డివిజన్లలో సమావేశాలు నిర్వహించారు. ఒకే ప్రాంతంలో అన్ని డివిజన్లకు చెందిన ప్రజల్ని కూర్చోపెట్టడం, వారిని మాట్లాడనివ్వకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు చెప్పిందే పది సార్లు చెప్పుకోవడం కనిపించింది. దీంతో ప్రజలు సైతం సభ ఎప్పుడు ముగుస్తుందా..? ఎప్పుడు ప్రోత్సాహకాలు ఇస్తారు..? ఎప్పుడు మన అర్జీలు ఇచ్చేసి వెళ్లిపోదాం అనే ధోరణిలో ఉండిపోయారు. ఈసారైనా ప్రతి డివిజన్‌లో సమావేశం నిర్వహించి ప్రజల సాధక బాధలు వింటారో లేదో చూడాలి.

పెండింగ్‌లోనే..

గతేడాది 50 డివిజన్ల నుంచి సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుంచి పెద్దసంఖ్యలో వినతులు అందాయి. అన్ని రకాల అర్జీలు కలిపి 10,661 అధికారులకు అందాయి. అయితే వీటిలో ఇప్పటికీ 10 వేల వరకు పెండింగ్‌లో ఉన్నాయి. ఇళ్ల స్థలాలు, పక్కా ఇళ్లు లేనివారి కోసం ఏర్పాటు చేసిన అందరికీ ఇళ్లు అసలు ఏమయ్యిందో కూడా అర్థం కావడంలేదు. అపార్టుమెంటు పద్దతుల్లో నిర్మాణాలు చేపట్టాల్సి ఉండగా, నగరంలో ఇంకా స్థల ఎంపిక కూడా పూర్తి కాలేదు. ఇక 1632 మంది పింఛన్ల కోసం, 2208 మంది రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకుంటే ఒక్కటంటే ఒక్కటి కూడా మంజూరు కాలేదు. వీటిలో ప్రస్తుతం జరగనున్న జన్మభూమిలో కొన్ని మంజూరు చేసే అవకాశం ఉంది. అయితే ప్రజల నుంచి వచ్చిన సమస్యల్లో కొన్ని అప్పటికప్పుడే పరిష్కారించడానికి సమయమున్నా.. మరో మారు వచ్చే జన్మభూమి కోసం వేచిచూడటం పాలకులకు అలవాటుగా మారిపోయింది.

గతేడాది జన్మభూమిలో వచ్చిన వినతులు

గృహాలు	6,132
పింఛన్లు	1,632
మరుగుదొడ్లు	270
కుళాయిలు	31
రేషన్‌కార్డులు	2,208
హెల్త్ కార్డులు	5
దీపం గ్యాస్	62
అంత్యోదయ	202
ఇతర అవసరాలు	389

పంపిణీకి ఫొటో లేని కార్డులు


కొత్తకార్డులు

చిత్తూరు రూరల్: కొత్త కార్డుల కోసం ఎదురు చేసే వారికి నిరాశే మిగలనుంది. చిత్తూరు నగరం, మండలంలో కార్డుల కోసం జన్మభూమి, ప్రజావాణి కార్యక్రమాల్లో వేల సంఖ్యలో దరఖాస్తు చేసుకున్నారు. వాటిని పరిశీలించి, 2870 దరఖాస్తులు ఆన్‌లైన్‌లో నమోదు చేయగా, 2,571 మందిని అర్హులుగా తేలారు. మిగతా 248 తప్పులు దొర్లాయని పక్కనబెట్టారు. జన్మభూమిలో పంపిణీకి ముద్రించిన కేవలం 982 కార్డులు సోమవారం సాయంత్రం స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి అందాయి. మిగతా వాటిపై స్పష్టత లేక, ఎలా పంపిణీ చేయాలని మల్లగుల్లాలు పడుతున్నారు. కార్డుల్లో కూడా ఫొటోలు కనిపించడం లేదు.

నేడు టీచర్లకు శిక్షణ

చిత్తూరు ఎడ్యుకేషన్: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతిలో డీ–గ్రేడ్ లోని విద్యార్థులను మరింత మెరుగుదిద్దడానికి మంగళవారం నుంచి టీచర్లకు శిక్షణ ఇవ్వనున్నట్లు చిత్తూరు డీవైఈఓ విజయేంద్రరావు తెలిపారు. డివిజన్‌లోని సీనియర్ హెచ్‌ఎంలతో తన కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గణితం, సైన్సు, ఇంగ్లిషు టీచర్లకు చదువులో వెనుకబడిన విద్యార్థులక బోధించాల్సిన ప్రణాళికను వివరిస్తామన్నారు. సర్వశిక్షా అభియాన్ సెక్టోరియల్ అధికారులు మోహన్, ప్రసాద్, లోకనాథం, హెచ్‌ఎం గుణశేఖర్‌రెడ్డి, సైన్స్ టీచర్ నరోత్తమరెడ్డి పాల్గొన్నారు.
01 సీటీఆర్ 45 మాట్లాడుతున్న డీవైఈఓ విజయేంద్రరావు

గృహ నిర్మాణంపై సర్వే

చిత్తూరు రూరల్: చిత్తూరు నగరంలోని ఇళ్లు లేని పేదలకు ప్రధానమంత్రి ఆవాస్‌యోజన పథకం కింద గూడు కల్పించేందుకు ప్రభుత్వం నుంచి ఇటీవల అనుమతి లభించింది. ఇందుకు నగర శివారులోని పూనేపల్లి వద్ద 3, 500 ఇళ్లు జీప్లస్– 3 పద్ధతిలో నిర్మించడానికి 35 ఎకరాల భూమి కేటాయించారు. ఆ భూమిని సోమవారం నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ ప్రాజెక్టు మేనేజర్ టౌన్ ప్లానింగ్ సర్వేయర్ కిరణ్‌కుమార్ సర్వే చేశారు.

శాంతిభద్రతలపై వీడియో కాన్ఫరెన్స్

చిత్తూరు రూరల్: శాంతి భద్రతలపై జిల్లా పోలీస్ అధికారులతో డీజీపీ సోమవారం వీడియో కాన్ఫెరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్పీ రాజశేఖరబాబు, డీఎస్పీలు హాజరయ్యారు. రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డీజీపీ సూచించారు.కోర్టు ఉత్తర్వుల ప్రకారం సంక్రాంతి పండుగల్లో కోడిపందెలు జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.విజిబుల్ పోలీసింగ్‌కు ప్రాధాన్యం ఇచ్చి ప్రజల్లో భద్రతాభావం పెంపొందించాలన్నారు. ప్రధాన కూడళ్లు, షాపింగ్ మాల్స్, మసీదులు, దేవాలయాల వద్ద సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. జన్మభూమి కార్యక్రమాల్లో రెవెన్యూ అధికారులకు సహకరించాలని తెలిపారు.

నేటి నుంచి నగరంలో జన్మభూమి

చిత్తూరు అర్బన్: నగరంలో మంగళవారం నుంచి జన్మభూమి–మాఊరు కార్యక్రమం నిర్వహించనున్నట్లునగర కమిషనర్ బాలసుబ్రమణ్యం పేర్కొన్నారు. ఇందుకు ప్రత్యేక టీంలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సోమవారం చిత్తూరు కార్పొరేషన్ కార్యాలయంలో ఆయన అదికారులతో సమీక్షించారు. మంగళవారం ఒకటో వార్డు నుంచి తొమ్మిదో వార్డు వరకు సభలు జరుగుతాయన్నారు.

జగనన్నకు తోడుగా..



చిత్తూరు(కార్పొరేషన్): ప్రజా సంకల్పయాత్రలో ఉన్న వైఎస్‌ఆర్ సీపీ అధినేత వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డిని మదనపల్లె సమీపంలో చిత్తూరు నుంచి వెళ్లిన పలువురు నాయకులు సోమవారం కలిశారు. ఆయనకు కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు గాయత్రీదేవి, రాష్ట్ర ఈసీ మెంబర్ పురుషోత్తంరెడ్డి, జిల్లా కార్యదర్శి జ్యోతిరెడ్డి, చిత్తూరు నగర అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి ఉన్నారు.

డైరీల ఆవిష్కరణ

చిత్తూరు ఎడ్యుకేషన్: జెడ్పీ– 2018వ సంవత్సరం డైరీని సోమవారం ఆ కార్యాలయంలో చైర్‌పర్సన్ గీర్వాణి ఆవిష్కరించారు. జిల్లాలోని జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్‌లకు ఉపయోగకరంగా డైరీ తయారు చేశామన్నారు. అనంతరం జెడ్పీ చైర్‌పర్సన్‌కు పలువురు ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సీఈఓ తుకారాం, జెడ్పీ చైర్‌పర్సన్ ఓఎస్‌డీ ప్రభాకర్‌రెడ్డి, ఏఓ వెంకటరత్నం పాల్గొన్నారు.

చిత్తూరు అగ్రికల్చర్: స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయంలో వ్యవసాయ విస్తరణాధికారుల సంఘం ముద్రించిన వ్యవసాయ సమాచారదర్శిని డైరీని సోమవారం వ్యవసాయశాఖ జేడీ విజయ్‌కుమార్ ఆవిష్కరించారు. ఈ ఏడాది మరింత ఉత్సాహంగా పనిచేసి రైతులకు సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాజేష్, కోశాధికారి ఖాదర్‌వలీ, ఉపాధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, నాయకులు గోపీకృష్ణ, జయంతి, నీలిమ, మరళీధర్, గుణశేఖర్ పాల్గొన్నారు.


డైరీని ఆవిష్కరిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ గీర్వాణి



డైరీ ఆవిష్కరిస్తున్న జేడీ విజయ్‌కుమార్

పీలేరుపై భస్మాసుర హస్తం..!



మొండి గోడలకే పరిమితమైన డిగ్రీ, పీజీ విద్యార్థినుల హాస్టల్ భవనం

ఆగిపోయిన అభివృద్ధి పనుల విలువ రూ.150 కోట్లు (సుమారు)

ఇండస్ట్రియల్ పార్కుకోసం సేకరించిన భూమి 643.6 ఎకరాలు

ఇందిరమ్మ కాలనీలో ఆగిపోయిన ఇళ్ల నిర్మాణాలు 400



కలికిరిలో అర్ధాంతరంగా ఆగిపోయిన నాక్ భవన నిర్మాణం

టీడీపీ ప్రభుత్వం పీలేరు నియోజకవర్గ అభివృద్ధిపై భస్మాసుర హస్తం మోపింది. పీలేరు నుంచి వైఎస్సార్‌సీపీ తరఫున పోటీ చేసిన చింతల రామచంద్రారెడ్డి ఘన విజయం సాధించడంతో జీర్ణించుకోలేని సీఎం కక్షగట్టారు. అనేక పథకాలకు మంజూరైన నిధులను కుప్పం నియోజక వర్గానికి తరలించారు. గత ప్రభుత్వ హయాంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పీలేరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీని కూడా రద్దు చేశారు.

పీలేరు : పీలేరు నియోజకవర్గంలో గత ప్రభుత్వ హయాంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. అయితే టీడీపీ ప్రభుత్వం వచ్చాక వాటన్నింటినీ రద్దు చేసింది. దీంతో రూ.150 కోట్లకు పైగా విలువ గల అభివృద్ధి కార్యక్రమాలు శిలాఫలకాలు, మొండి గోడలకే పరిమితమయ్యాయి. రద్దయిన పథకాల సాధన కోసం రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి చేసిన కృషి చేసినా ప్రయోజనం లేకపోయింది. నాలుగేళ్లుగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారాయి.

రాష్ట్ర ప్రభుత్వం పీలేరు నియోజకవర్గ అభివృద్ధిపై కన్నెర్ర చేయడంతో రద్దయిన పథకాల వివరాలిలా ఉన్నాయి..

- పీలేరు, కలికిరి, వాల్మీకిపురంలో ప్రస్తుతమున్న ఆసుపత్రుల స్థాయిని పెంచుతూ రూ.55.12 కోట్లతో వంద పడకల ఆసుపత్రుల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేశారు. అయితే వీటిని ప్రత్యేక ఉత్తర్వులతో టీడీపీ ప్రభుత్వం రద్దు చేసింది.
- నియోజకవర్గంలోని పీలేరు, కలికిరి, వాల్మీకిపురం, గుర్రంకొండ, కలకడ మండలాల్లో రూ.6 కోట్లతో మంజూరైన ఇండోర్ స్టేడియాల నిర్మాణం శిలాఫలకాలకే పరిమితమైంది. స్టేడియాల నిర్మాణం కోసం మాజీ సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి 2011 జూలై 22న పీలేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో శిలాఫలకం వేశారు.

- పీలేరులో రూ.రెండు కోట్లతో మంజూరైన మైనారిటీ పోస్ట్ మెట్రిక్ హాస్టల్, షాదీమహల్ నిర్మాణాలు ఆగిపోయాయి.
- కలకడలో రూ.4 కోట్లతో మంజూరైన అండర్ డ్రైనేజీ నిర్మాణం పనులు చేపట్టక మునుపే నిధులు రద్దు చేయడంతో ఆగిపోయింది. పీలేరు అండర్ డ్రైనేజీ ప్రతిపాదనలకే పరిమితమైంది.
- పీలేరులో రూ.60 లక్షలతో నిర్మాణం చేపట్టిన డిగ్రీ, పీజీ బాలికల హాస్టల్ భవనం అర్ధాంతరంగా ఆగిపోయింది. పూర్తిస్థాయి నిధులు మంజూరు చేయకపోవడంతో నాలుగేళ్లుగా మొండిగోడలతో మిగిలిపోయింది. గ్రామీణ ప్రాంతాలకు చెందిన పేద విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

- పీలేరు బాలికల గురుకుల పాఠశాల, ప్రభుత్వ ఐటీఐ కళాశాల భవనాల నిర్మాణం కోసం మంజూరైన రూ.12.5 కోట్లు రద్దు కావడంతో ఐదేళ్లుగా పాడుబడ్డ శ్రీకృష్ణదేవరాయ నూనె విత్తుల కర్మాగారంలో నిర్వహిస్తున్నారు. ఇక్కడ విద్యార్థులు కనీస వసతులకు నోచుకోక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.
- కలికిరిలో రూ.7 కోట్లతో మంజూరైన రాష్ట్ర స్థాయి పాడి రైతుల శిక్షణా కేంద్రం నిధుల రద్దుతో నిలిచిపోయింది. కృషి విజ్ఞాన కేంద్రం నిర్మాణం కోసం స్థల సేకరణ చేసి నిర్మాణ పనులు ప్రారంభించినా, నిధులు ఇవ్వకపోవడంతో పునాదులతోనే సరిపెట్టుకుంది.
- కలికిరిలో రూ.7.82 కోట్లతో ప్రారంభించిన నాక్ కేంద్ర భవన నిర్మాణం రూ.కోటి పనులకే పరిమితం కావడంతో పిచ్చిమొక్కలు అల్లుకుపోతున్నాయి.

- నియోజకవర్గంలో అభివృద్ధి పనులు అర్ధంతరం
- వంద పడకల ఆసుపత్రుల రద్దుకు ప్రత్యేక జీఓ
- కనీసవసతులు కరువైన గురుకులాలు, ఐటీఐ కళాశాల
- శిలాఫలకానికే పరిమితమైన ఇండోర్ స్టేడియాల నిర్మాణం
- కానరాని హంద్రీ‌- నీవా

- రూ.4 కోట్లతో మంజూరైన టూరిజం హోటల్, గెస్ట్‌హౌస్ నిర్మాణం అర్ధాంతరంగా ఆగిపోయాయి.
- పీలేరు శివారు ప్రాంతం మదనపల్లె మార్గంలో ఇండస్ట్రియల్ పార్క్ నిర్మాణం కోసం రైతుల నుంచి సుమారు 643.6 ఎకరాలను సేకరించారు. ఇప్పటి వరకు ఒక్క పరిశ్రమ కూడా ఏర్పాటు చేయలేదు. ఇక్కడ నాలుగేళ్ల టీడీపీ ప్రభుత్వం రూ.1.20 కోట్లతో రోడ్డు నిర్మించి చేతులు దులుపుకుంది. భూములు కోల్పోయిన రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

- హంద్రీ-నీవా కాలువ ద్వారా పీలేరు నియోజక వర్గ పరిధిలోని ఆరు మండలాల్లో 72 వేల ఎకరాలకు సాగు నీరందిస్తామని గొప్పలు చెప్పారు. ఇందుకు సంబంధించి కాలువ నిర్మాణంలో అలైన్‌మెంట్‌లో పలు మార్పులు చేశారు. అయితే ఇప్పటి వరకు ఒక్క ఎకరానికి కూడా నీరందిన దాఖలాలు లేవు. ఏడాదిలో సాగునీరు అందిస్తామని టీడీపీ నేతలు ఇచ్చిన హామీ ఇవ్వగా, వైఎస్సార్ హయాంలో నిర్మించిన కాలువలకే పరిమితమైంది.

- కలకడలో రూ.6 కోట్లతో మంజూరైన అండర్ డ్రైనేజీ, మార్కెట్ యార్డు నిర్మాణం కేవలం శిలాఫలకాలకే పరిమితమయ్యాయి. పాల శీతలీకరణ కేంద్రం పునాదుల స్థాయిలోనే నిలిచిపోయింది.
- కేవీపల్లె మండలంలో రూ.9.6 కోట్లతో మంజూరైన గిరిజన బాలికల హాస్టల్ భవనం నిర్మాణానికి నోచుకోకనే నిధులు రద్దు కావడంతో పీలేరులో ఓ ప్రయివేట్ అద్దె భవనంలో నిర్వహిస్తున్నారు.
- రూ.50 లక్షలతో మంజూరైన కొత్తపల్లె–సంకేనిగుట్టపల్లె రోడ్డు నిధుల రద్దుతో కంకర తేలిపోయింది.
- ఇందిరమ్మ కాలనీలో 400 ఇళ్ల నిర్మాణం కేవలం పట్టాల మంజూరుకే పరిమితం. లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

- వైఎస్సార్ హయాంలో 80 శాతం పనులు పూర్తి చేసుకున్న అడవిపల్లె ప్రాజెక్ట్ నిర్మాణం నత్తనడకన సాగుతోంది.
- గుర్రంకొండ మండలంలో రూ.150 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఒక టీఎంసీ రెడ్డెమ్మకొండ రిజర్వాయర్ అడ్రస్ లేకుండా పోయింది.
- రూ.9 కోట్లతో మంజూరైన ఏపీ గురుకుల పాఠశాల భవన నిర్మాణం నిధులు రద్దు కావడంతో ఆగిపోయింది. రూ.1.50 కోట్లతో మంజూరైన తరిగొండ మార్కెట్ యార్డు నిర్మాణం అర్ధాంతరం. రూ.50 లక్షలతో మంజూరైన షాదీమహల్‌కు కూడా బ్రేక్‌పడింది.
- పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి స్వగ్రామం వాల్మీకిపురంలో రూ.12 కోట్లతో మంజూరైన ఏపీ గురుకుల పాఠశాల, మైనారిటీ జూనియర్ కళాశాలలు నిధుల రద్దుతో ఆగిపోయాయి. రూ.4 కోట్లతో మంజూరైన సబ్ జైల్, రూ.కోటితో మంజూరైన ఫైర్‌స్టేషన్ పరిస్థితీ అదే.

- కలికిరి కేంద్రంగా వాయల్పాడు, గుర్రంకొండ, కలకడ, కేవీపల్లె, పీలేరు మండలాలు కలిపి రూ.30 వేల కోట్ల రూపాయల పెట్టుబడులతో సుమారు 3 లక్షల మంది యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా భారతదేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన జాతీయ ఉత్పాదక పెట్టుబడి మండలి ఏర్పాటు భూ సేకరణకే పరిమితమైంది. ఇందుకు సంబంధించి కలికిరి–వాల్మీకిపురం మండలాల సరిహద్దులో భూసేకరణ చేసినా ప్రయోజనం లేకపోయింది.

అన్నీ రద్దు చేయడమే...



టీడీపీ ప్రభుత్వం గత ప్రభుత్వం మంజూరు చేసిన పథకాలను రద్దు చేయడం తప్ప, నాలుగేళ్లలో చేసిందేమీ లేదు. పీలేరు నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల జాడ కానరావడం లేదు. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

- జి.జయరామచంద్రయ్య, జెడ్పీటీసీ సభ్యుడు, కేవీపల్లె

నాలుగేళ్లలో చేసింది శూన్యం...



టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు అవుతున్నా, ఇక్కడ చేసింది శూన్యం. రాజకీయ కక్షతో అభివృద్ధి పనులను రద్దు చేయడం సరికాదు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే పీలేరు నుంచి ప్రాతినిధ్యం వహిస్తుండడంతోనే రాష్ట్ర ప్రభుత్వం కక్షగట్టింది.

- చింతల రమేష్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్, కలికిరి

సమస్యల లోగిళ్లు గురుకులాలు...



పీలేరు నియోజకవర్గంలో పలు గురుకుల పాఠశాలల్లో కనీస వసతులకు నోచుకోక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిధులన్నింటిని రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయడంతోనే ఈ దుస్థితి. విద్యార్థులు టీడీపీకి తగిన గుణపాఠం చెప్పడం ఖాయం.

- సుంకర చక్రధర్, వైఎస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి, పీలేరు



శిథిలావస్థకు చేరుకున్న నూనెవిత్తుల కర్మాగార భవనంలో ఏర్పాటు చేసిన ఏపీ బాలికల గురుకులం



చేనేతకు చేయూత

- రైతులతో పాటు అత్యంత ప్రాధాన్యత
- చేనేత కుటుంబాలకు తక్కువ వడ్డీకే రుణాలు
- సీటీఎం సదస్సులో విపక్షనేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి





దేవాంగ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బిరక సురేంద్రను వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానిస్తున్న జగన్, ముఖాముఖికి హాజరైన నాయకులు

సాక్షి ప్రతినిధి, తిరుపతి:

చినతిప్పసముద్రంలో సోమవారం సాయంత్రం జరిగిన చేనేత సదస్సులో విపక్ష నేత, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన భరోసా, స్పష్టమైన హామీలు చేనేతల కుటుంబాల్లో ఆశలు చిగురింపజేశాయి. అధికారంలోకి వచ్చాక అన్ని విధాలా చేనేత కుటుంబాలను ఆదుకుంటామని, రైతులతో పాటు రాష్ట్రంలోని చేనేత కార్మికులకూ అత్యంత ప్రాధాన్యం ఇస్తానని పేర్కొనడం ఆయా వర్గాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. తక్కువ వడ్డీకే రుణాలు ఇప్పిస్తామని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చేనేత కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటామని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెల్లడించడం కార్మికులకు ఊరటనిచ్చినట్లయ్యింది. కొత్త ఏడాది మొదటి రోజు సంతోషకరమైన కబురు విన్నామన్న సంతృప్తి వ్యక్తమైంది.

పాదయాత్ర సాగిందిలా

సోమవారం ఉదయం 8.30 గంటలకు ముదివీడులో 49వ రోజు (జిల్లాలో నాలుగో రోజు) ప్రజా సంకల్పయాత్ర ప్రారంభమైంది. నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పేందుకు వచ్చిన పార్టీ నాయకులు, అభిమానులతో ముదివీడు క్యాంప్ ఆవరణం కిటకిటలాడింది. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బయటకు రాగానే తిరుపతి పెంచలయ్యతో వచ్చిన సంస్కృత విద్యాపీఠం వేదపండితులు విపక్షనేత నుదుట కుంకుమ దిద్ది వేదమంత్రాలతో ఆశీర్వదించి ప్రసాదం అందజేశారు. అక్కడున్న పార్టీ ఎంపీలు విజయసాయిరెడ్డి, పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డితో మాట్లాడి పాదయాత్రకు ఉపక్రమించారు. మట్లివారిపల్లె నుంచి వచ్చిన ఎంపీటీసీ నల్లప రెడ్డి రమణారెడ్డి భారీ సైజులో తయారు చేయించి తెచ్చిన వైఎస్ఆర్ చిత్రపటాన్ని అందుకున్నారు. అనంతరం పాదయాత్ర మొదలైంది. ముదివేడు క్రాస్, నడింపల్లి, కడప క్రాస్‌ల మీదుగా పాదయాత్ర ఆర్‌సీ కురవపల్లె వరకు సాగింది.

ఘన స్వాగతం పలికిన మదనపల్లె

ఈనెల 28న తంబళ్లపల్లె నియోజవర్గంలో మొదలైన ప్రజా సంకల్పయాత్ర సోమవారం మధ్యాహ్నం మదనపల్లె నియోజకవర్గంలోకి ప్రవేశించింది. నల్లగట్లపల్లె దగ్గర ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్‌తిప్పారెడ్డి పార్టీ కార్యకర్తలతో ఘన స్వాగతం పలికారు. ఇదే గ్రామంలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని కలిసిన చిత్తూరు జిల్లా పాల ఏకరి సంఘం నాయకులు రాయలసీమలో తమ సామాజికవర్గీయులు ఎక్కువగా ఉన్న ఆరు నియోజకవర్గాల్లో ఏదో ఒక చోట పోటీ చేసే అవకాశాన్ని కల్పించాలని వినతిపత్రం అందజేశారు. సంఘం జిల్లా అధ్యక్షుడు జెన్నే రాజేంద్రనాయుడు ఈ మేరకు వైఎస్ జగన్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. అనంతరం విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం నాయకులు కలిసి పోస్టుల రెగ్యులరైజేషన్ అవసరమని వివరించారు.

ఊళ్లలో పండగ కళ

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర జరిపిన గ్రామాల్లో సోమవారం సంక్రాంతి పండగ కళ కనిపించింది. గ్రామాల్లో చెక్కభజనలు, కోలాటాల బృందాలు సందడి చేశాయి. నృత్యాలు చేస్తూ సంకల్పయాత్రకు తరలారు.

పాదయాత్రలో పాల్గొన్న ప్రముఖులు

పాదయాత్రలో వైఎస్ జగన్‌తో పాటు పార్టీ నేతలు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, తలశిల రఘురాం, పెద్దిరెడ్డి ద్వారకానాథ్‌రెడ్డి, దేశాయ్ తిప్పారెడ్డి, నారమల్లి పద్మజ, షమీం అస్లాం, ఎంపీపీ సుజన, రామసముద్రం ఎంపీపీ జరీనా బేగం, జెడ్పీటీసీ భాస్కర్, సీహెచ్ రామచంద్రారెడ్డి, జింకా వెంకటాచలపతి, దేశాయ్ జయదేవ్‌రెడ్డి, ఎమ్మెల్యే సతీమణి శైలజాదేశాయ్, వసంత్‌రెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, లియాఖత్ ఆలీ తదితరులు పాల్గొన్నారు.



అభిమాన పుస్తకం

మహానేత రాజశేఖర రెడ్డి అకాల మరణం తర్వాత ఆయన కుమారుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జీవితంలో చోటుచేసుకున్న పరిణామాలపై పత్రికల్లో వచ్చిన వార్తలన్నింటినీ పుంగనూరుకు చెందిన మౌనిక సేకరించారు. ఆ క్లిప్పింగ్‌లను భద్రపరిచారు. సోమవారం ప్రజాసంకల్ప యాత్రలో ఉన్న వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ఆమె అడ్డగంటివారి పల్లి వద్ద కలిశారు. తాను భద్రపరిచిన క్లిప్పింగ్‌లన్నింటినీ జగనన్నకు చూపారు. మౌనిక అభిమానానికి జననేత ముగ్ధులయ్యారు. –సాక్షి, చిత్తూరు

సంకల్ప 'ఉష'స్సు!

పలమనేరు : ప్రజాసంకల్పయాత్రలో వంగపండు ఉష బృందం ఆలపించే పాటలు జనంలో నూతనోత్సాహాన్ని నింపుతున్నాయి. రాష్ట్ర వైఎస్సార్‌సీపీ సాంస్కృతిక విభాగం అధ్యక్షురాలుగా వ్యవహరిస్తున్న ఉష తన బృందంలోని సురేష్, జగతి, రేణు, లక్ష్మణ్, తిరుపతి, అశోక్ తమ ఆట, పాట, మాటలతో జనాన్ని ఆలోజింపజేస్తున్నారు. సోమవారం సీటీఎం క్రాస్‌లో జరిగిన పాదయాత్రలో ముందుగా వెళుతున్న సాంస్కృతిక బృందం నాటి వైఎస్ పాలనకు నేటి చంద్రబాబు ప్రభుత్వానికి మధ్య వ్యత్యాసాన్ని కళ్లకు కట్టినట్టు ప్రజలకు వివరిస్తున్నారు.



పాదయాత్రలో వంగపండు ఉష బృందం గీతాలాపన



మనవడిని చూడాలని..

నల్లగుట్లపల్లెకు చెందిన కదిరమ్మకు తొంభై ఏళ్లు. వైఎస్సార్ అన్నా.. ఆయన కుటుంబమన్నా.. వల్లమాలిన అభిమానం. తమ అభిమాన నాయకుడి వారసుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తమ గ్రామానికి వస్తున్నాడన్న సంబరం ఆమెను ఇంట్లో ఉండనీయలేదు. శరీరంలో సత్తువ లేకున్నా, ఆరోగ్యం సహకరించకున్నా ఊతకర్రను ఆసరాగా చేసుకుని, తెలిసిన మరో మహిళను వెంటబెట్టుకుని జనసంద్రాన్ని సైతం లెక్క చేయకుండా ముందుకు వచ్చింది. మనవడు జగన్‌ను చూసి మురిసిపోయింది.

– మదనపల్లె

పాదయాత్రలో బతుకుబాట

అనంతపురం జిల్లా బత్తలపల్లెకు చెందిన బాషా, రెడ్డెప్ప, రమణలు మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి వీరాభిమానులు. జగన్ పాదయాత్రలో చివరివరకు పాల్గొనాలనేది వారి కోరిక. ఆరు నెలల పాటు పాదయాత్రలో ఉంటే ఉపాధి ఎలా..? అని ఆలోచించారు. బతుకుదెరువుతో పాటు అభిమానాన్ని చాటుకునేందుకు సరైన మార్గాన్ని ఎంచుకున్నారు. జగన్ పాదయాత్ర జరిగే మార్గంలో ఆయనకంటే ముందుగా వెళుతూ వేయించిన వేరుశనగ కాయలు, అల్లం మరబ్బాలు అమ్ముకుంటూ ఇటు అభిమానం, అటు బతుకుదెరువును సమపాళ్లలో సరిచేస్తున్నారు.

– మదనపల్లె



నిరుద్యోగులను ముంచాడు



మాది కురబలకోట మండలం ముదివేడు గ్రామం. 2013లో బీఏ డిగ్రీ పూర్తి చేశా. జాబు రావాలంటే బాబు రావాలని, నిరుద్యోగ భృతి ఇస్తానని ఎన్నికల్లో ఎక్కడ చూసినా గోడలకు రాశారు. ఎన్నో ఆశలు పెట్టుకున్నా. చంద్రబాబు సీఎం ఆయి నాలుగేళ్లవుతున్నా ఇంత వరకు నిరుద్యోగ భృతి లేదు. ఉద్యోగాలు భర్తీ కాలేదు. విధి లేని పరిస్థితిలో బతుకు దెరువుకు సోషల్ వర్కర్‌గా మారా. చంద్రబాబు చేసిన మోసానికి బిక్కుబిక్కుని కాలం వెళ్లదీస్తున్నా.

- కె.సురేంద్ర రెడ్డి, నిరుద్యోగి, కురబలకోట మండలం

రుణమాఫీ అయితే ఒట్టు



నాకు, మా తండ్రి డేగల వేమారెడ్డికి రుణమాఫీ కాలేదు. నాకు అంగళ్లు డీసీసీబీ బ్యాంకులో రూ.50 వేలు, మా తండ్రికి రూ.60 వేలు పంట రుణం ఉంది. 2013 ఫిబ్రవరిలో వేరుశనగ కింద ఈ రుణం తీసుకున్నాం. ఇద్దరికీ అర్హత ఉన్నా మాఫీ కాలేదు. రైతు సాధికారిక సంస్థకు కూడా ఫిర్యాదు చేశా. లెక్కలేనన్ని సార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లా. ప్రభుత్వంలో స్పందన లేదు. మాకు ఇద్దరికీ క్రాఫ్ లోను ఉన్నట్లు డీసీసీబీ బ్యాంకు ధ్రువీకరణ పత్రం కూడా ఇచ్చారు. రికార్డులు సక్రమంగా ఉన్నాయి. అయినా ఇంత వరకు మాఫీ ఊసే లేదు.

-డి. వెంకటరెడ్డి, పరదేశిపల్లె, కురబలకోట మండలం

స్వాగతం.. సుస్వాగతం



కృష్ణారెడ్డిపల్లె ఆడపడుచులు జగనన్నకు ఘన స్వాగతం పలికారు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా నూతన సంవత్సరాది రోజున వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తమ గ్రామానికి వస్తున్న సందర్భంగా ఆ పల్లెకు చెందిన మహిళలు రోడ్లపై ముగ్గులు వేసి అన్నయ్యకు స్వాగతం పలికారు. హ్యాపీ న్యూ ఇయర్ జగన్ అని రాసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఆయన తమ ఊరుచేరుకోగానే ఆయన్ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

-సాక్షి, చిత్తూరు



కడదాకా నీవెంటే..





ఎవరో తెలియదు.. ఎందుకో తెలియదు.. వైఎస్ రాజశేఖరరెడ్డిపై ప్రేమాభిమానాలు పెంచుకున్నారు. ఆ కుటుంబానికి అండగా ఉండాలని నిశ్చయించుకున్నారు. వందల కిలోమీటర్ల దూరం నడుస్తూ అభిమానాన్ని చాటుకుంటున్నారు.. కృష్ణా జిల్లా గుడివాడకు చెందిన వైఎస్.ప్రశాంత్, గుంటూరు జిల్లా మల్లయపాళెంకు చెందిన లంకపోటు సుబ్బారెడ్డి. గతంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ఓదార్పు యాత్ర.. వైఎస్ షర్మిల చేపట్టిన పాదయాత్రల్లో తుదివరకు నడిచి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఇప్పుడు ప్రజాసంకల్పయాత్రలో ఇడుపులపాయ నుంచి నడుస్తూ వస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

–చిత్తూరు అర్బన్

మూగ వేదన!



తంబళ్లపల్లెలోని సిద్ధారెడ్డి కాలనీకి చెందిన డి రాజేశ్వరికి మాటలు రావు. పుట్టకతోనే మూగ. వికలాంగ పింఛన్ మంజూరు కోసం ముప్పుతిప్పలు పడాల్సి వస్తోంది. మాటలు రావని చెప్పడానికి సాక్ష్యం కావాలని అధికారులు చెప్పడంతో వైద్యుల వద్దకు వెళ్లింది. వారిచ్చిన ధ్రువీకరణ పత్రంలో 42 శాతం మాత్రమే వైకల్యం ఉండడంతో రాజేశ్వరి పింఛన్‌పై ఆశలు వదులుకుంది. పర్సెంటేజీతో పనిలేకుండా వైకల్యం ఉన్నవారందరికీ పింఛన్ ఇవ్వాలని రాజేశ్వరి తన సహాయకురాలి ద్వారా జగన్ వద్ద మొరపెట్టుకున్నారు.

– చిత్తూరు అర్బన్

ఎన్నాళ్లీ నోటీసులు?



'ఎప్పుడో బ్యాంకులో బంగారు కుదువబెట్టి లోను తీసుకున్నానప్పా. దాన్ని కట్టేసి వస్తువులు (ఆభరణాలు) కూడా తెచ్చేసినా. కానీ ఇంకా నేను అప్పు కట్టాలని బ్యాంకు వాళ్లు నోటీసులు పంపుతానే ఉండారు. ఎవుర్నిపోయి అడిగేదప్పా..' అంటూ కురబలకోట మండలం గొర్లవారిపల్లెకు చెందిన ఆనందరెడ్డి వైఎస్ జగన్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. తంబళ్లపల్లె నియోజకవర్గం కడపక్రాస్ వద్ద వైఎస్ జగన్‌తో పాటు ప్రజాసంకల్పయాత్రలో నడిచిన ఆనందరెడ్డి తన బాధల్ని చెప్పుకున్నారు. చిన్నతిప్పసముద్రం ఇండియన్ బ్యాంకులో బంగారు ఆభరణాలపై రుణం తీసుకుని చెల్లించేసినప్పటికీ ఇంకా బ్యాంకు అధికారుల నుంచి నోటీసులు వస్తూనే ఉన్నాయన్నారు.

కష్టాలు..కన్నీళ్లు



'అయ్యా.. ఓ ముఖ్యమంత్రి బిడ్డ ఉండి నువ్వీ ఎండలో తిరగతా ఉండావు. పగోడికీ వద్దయ్యా ఈ కట్టం. మాలాంటి కూలినాలీ సేసెటోల్ని ఈ గవర్నమెంటు రోజుకో మోసం సేస్తా ఉండాది. లోనంతా తోసేస్తామన్నారు. ఇళ్లు కట్టిస్తామన్నారు. ఎక్కడ కట్టించినారు..? అంతా మోసం. మీకండాగా మేముంటాం..' అంటూ చింపిరెడ్డిగారిపల్లెకు చెందిన రైతు చిన్నప్ప వైఎస్ జగన్ ఎదుట కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈయన్ను వైఎస్ జగన్ ఆప్యాయంగా ఆలింగనం చేసుకోవడంతో ఒక్కసారిగా ఉద్వేగానికిలోనై కన్నీళ్లు పెట్టుకున్నారు.

రూపాయి కూడా రాలేదు



'సామీ.. పొలంలో నీళ్లు లేవు. కూలీనాలీ చేసి బతకతా ఉండాం. పాడి కోసం బ్యాంకులో నగలు పెట్టి 2013లో డబ్బు తీసుకున్నా. ఎలక్షన్‌కు ముందు చంద్రబాబు రుణమాఫీ చేస్తామన్నారు. కానీ మాకేమీ సేయకపోవడంతో డబ్బు కట్టేసి నగలు తెచ్చుకున్నా. మళ్లీ రూ.64 వేలు లోను తీసుకున్నా. అది కూడా కట్టేసినా. కానీ నా అప్పును కొట్టేస్తా ఉండామని రుణమాఫీ కాయితాన్నిచ్చారు. బ్యాంక్‌కు వెళితే రూపాయి కూడా రాలేదని సెబుతా ఉండారు' అంటూ గుర్రంకొండ మండలం మర్రిమేకలపల్లెకు చెందిన రైతు పోటగనం నాగిరెడ్డి వైఎస్ జగన్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. సీటీఎం వద్ద జననేతను కలిసి ప్రభుత్వం తనకు అందచేసిన రుణమాఫీ పత్రాన్ని చూపించారు.

జనహితుడు



మదనపల్లె నియోజకవర్గంలోని చిన్నతిప్పసముద్రంలో సోమవారం ప్రజా సంకల్పయాత్రకు స్వాగతం పలుకుతున్న జనం



జగన్‌కు అభివాదం చేస్తున్న మట్టివారిపల్లె గ్రామస్తులు



ఆర్‌సి కురవపల్లెలో రైతు కష్టాన్ని ఆలకిస్తూ..

నాలుగేళ్ల టీడీపీ పాలన
రోజులు గడుస్తున్నా దరి
దోపిడీ రాజ్యంలో నలిగి
అరాచక ప్రభుత్వం ఇంకె

నేనున్నానంటూ జననేత
బడుగు బలహీన వర్గాల్లో
నవరత్నాలతో వెల్లివిరిసి
రాజన్న రాజ్యం మళ్లీ తె

పేదల జీవితాల్లో వెలుగు
రైతు కష్టానికి ప్రతిఫలం
ప్రతి ఇంటా ఆనంద కాం
ఇదే జనహితుడి సంకల్ప

• మరువలేని అభిమానం



వైఎస్సార్, జగన్ చిత్రపటాన్ని అందజేస్తున్న అభిమానులు

• మీ వెంటే..



జగన్‌మోహన్‌రెడ్డి వెంట నడుస్తున్న అక్కాచెల్లెమ్మలు

• సంకల్ప సారథ



ముదివేడు వద్ద పాదయాత్రల
ఎమ్మెల్యేలు నారాయణస్వామి



అంతా అస్తవ్యస్తం
చేరని సంక్షేమం
పోతున్న జనం
న్నాళ్లంటున్న ప్రజానీకం

అడుగేసిన తరుణం
ల్లో గుండె నిండా ధైర్యం
న ఆనందం
స్తారనే నమ్మకం

లు నింపాలనే ఆశయం
దక్కాలనే ధ్యేయం
ంతులు నింపాలనే లక్ష్యం
ం.

ులు



ో ఎంపీ విజయసాయిరెడ్డి,
ం, సునీల్‌కుమార్

మధుర జ్ఞాపకం



సిద్ధారెడ్డిగారిపల్లెలో వైఎస్ జగన్‌తో చెల్లెమ్మల సెల్ఫీ

అవ్వకు భరోసా



కడప క్రాస్ వద్ద అవ్వను పలకరిస్తున్న మనవడు

కష్టాలు వింటూ..



అవ్వ కష్టాలు తెలుసుకుంటున్న జననేత

ప్రగతి రథానికి బాసటగా



వైఎస్ జగన్‌తో ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్ కరచాలనం



మిద్దెపై నుంచి జగన్‌కు అభివాదం చేస్తున్న అభిమానులు

Praja Sankalpa Yaatra



సంకల్పానికి బాసటగా



అడ్డగిద్దవారిపల్లె వద్ద జగన్ రాక కోసం వేచి ఉన్న మహిళలు

• ఎదురుచూపు



మదనపల్లె : చిలకవారిపల్లెలో జననేతను చూసేందుకు..

• నవశకం



కాయలవారిపల్లెలో నవరత్నాలను వివరిస్తున్న జగన్

• ఆత్మీయ స్పర్శ



కడప క్రాస్ వద్ద ప్రయాణికులతో జగన్ కరచాలనం

• నేనున్నా..



అడ్డగిద్దవారిపల్లె వద్ద అక్కాచెల్లెమ్మలతో మాటామంతి

రూ.20కోట్లతో తిరుపతిలో పర్యాటక భవన్


సురేష్‌కుమార్‌రెడ్డి


బి.కొత్తకోట: దేశంలోని అన్ని రాష్ట్రాల పర్యాటక సమాచారం అందుబాటులో ఉండేందుకు తిరుపతిలో పర్యాటక భవన్ నిర్మాణం చేపడుతున్నట్టు టూరిజం తిరుపతి డివిజనల్ మేనేజర్ ఆర్‌వీ.సురేష్‌కుమార్‌రెడ్డి చెప్పారు. సోమవారం బి.కొత్తకోట మండలంలోని హార్సిలీహిల్స్‌కు వచ్చిన సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ అలిపిరిలో నిర్మించే ఈ భవనం కోసం ప్రభుత్వం రూ.2కోట్లు కేటాయించిందని, మిగిలిన నిధులు నిర్మాణ పనుల మేరకు మంజూరవుతాయని చెప్పారు. ఇందులో అన్ని రాష్ట్రాల పర్యాటక, కలంకారీ సమాచారం ఉంటుందన్నారు. ఏ రాష్ట్రానికి చెందిన వారైనా ఇక్కడికి వస్తే పూర్తి సమాచారం లభిస్తుందన్నారు. ఈ పనులకు త్వరలో టెండర్ల నిర్వహించి, మార్చిలోగా పనులు పూర్తి చేయాలన్నారు. తిరుమల కొండపై పర్యాటక సంస్థకు 10 గదులు ఇచ్చారని, ప్రత్యేక ప్యాకేజీల అమలు కారణంగా మరో 60 గదులు కేటాయించాలని టీటీడీకి విన్నవించామని చెప్పారు. పర్యాటక ప్యాకేజీల ద్వారా కొండకు వచ్చే సందర్శకుల సంఖ్య పెరుగుతోందన్నారు. తిరుపతిలో రూ.96 కోట్లతో నిర్మిస్తున్న పాకశాస్త్ర భవన నిర్మాణాలు పూర్తి కావస్తున్నాయని చెప్పారు. ఆధ్యాత్మిక వలయ పర్యాటకం అభివృద్ధి, రాయలసీమ ప్రాంత పర్యాటక ప్రాంతాల అభివృద్ధి కోసం కేంద్రానికి రూ.126 కోట్లతో ప్రతిపాదనలు పంపామని చెప్పారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ కింద హార్సిలీహిల్స్‌లో మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.47.6 లక్షలు మంజూరైనట్టు చెప్పారు. కాటేజీల ఆధునీకరణ కోసం రూ.50 లక్షలతో ప్రతిపాదనలు చేశామన్నారు. తిరుపతిలో హెలిటూరిజం అమలు పనులు వేగవంతమైనట్టు చెప్పారు. బైపాస్‌రోడ్డులో హెలిప్యాడ్, వసతులు సిద్ధం చేశామన్నారు. హెలికాప్టర్ సేవలు అందుబాటులోకి రావడానికి డీసీఏజీ అనుమతులు రావాలన్నారు. మ్యాక్స్ ఎయిరో స్పేస్ కంపెనీతో ప్రభుత్వానికి ఓఎంయూ కుదిరిందన్నారు. జిల్లాలో పర్యాటక ఆదాయం లక్ష్యాలకు మించిందని, 2016 నవంబర్‌కు రూ.23.95కోట్ల ఆదాయం రాగా, 2017 నవంబర్‌కు 23.65కోట్ల ఆదాయం లభించిందని తెలిపారు. హార్సిలీహిల్స్ ఆదాయం రూ.3 కోట్లు వచ్చిందన్నారు.

ప్రతిసారి ఉద్యోగులకు అన్యాయమేనా?


ఈఓను కలిసిన ఉద్యోగ సంఘాల నాయకులు

తిరుపతి అర్బన్ : శ్రీవారు, ఆయన సన్నిధికి వచ్చే వేలాది మంది భక్తులకు నిరంతరం సేవ చేస్తున్న ఉద్యోగులు ప్రతిసారీ అన్యాయానికి గురికావాల్సిందేనా అని టీటీడీ ఉద్యోగ సంఘాల నాయకులు ఈఓ ముందు ఏకరువు పెట్టారు. వైకుంఠ ఏకాదశి, ద్వాదశి పర్వదినాల్లో ఉద్యోగులకు స్వామివారి దర్శనంలో జరిగిన అన్యాయంపై సోమవారం స్టాఫ్ అండ్ వర్కర్స్ యునైటెడ్ ఫ్రంట్, ఎంప్లాయీస్ అండ్ పిలిగ్రిమ్స్ సర్వీస్ ఆర్గనైజేషన్, ఉమెన్ ఎంప్లాయీస్ అసోసియేషన్, సీపీఎస్ అసోసియేషన్, ఎస్సీ- ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్, ఎంప్లాయీస్ జాయింట్ కమిటీ ఆఫ్ యాక్షన్‌కు చెందిన 70 మంది నాయకులు ఈఓ అనిల్‌కుమార్ సింఘాల్‌ను టీటీడీ పరిపాలనా భవనంలో కలిశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ గతంలో జనవరి ఫస్ట్, ఉగాది, వైకుంఠ ఏకాదశి, ద్వాదశి పర్వదినాల్లో టీటీడీ ఉద్యోగులు, కుటుంబ సభ్యులకు ఆంక్షలు లేని శ్రీవారి దర్శనభాగ్యం కల్పించేవారని చెప్పారు. అయితే ఏడాదిగా ఉద్యోగులకు కల్పిస్తున్న దర్శనాల్లోనూ వివక్ష, అన్యాయం ఎదురవుతోందని తెలిపారు. స్వామివారి దర్శనాలు కూడా తాము పొందలేకపోతే ధార్మిక సంస్థలో దశాబ్దాల తరబడి సేవలు చేసి ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు. దీనిపై స్పందించిన ఈఓ సింఘాల్ మాట్లాడుతూ ఏకాదశి, ద్వాదశి దర్శనాల్లో పూర్తి అధికారం, బాధ్యత తిరుమల జేఈఓదేనని తెలిపారు. ఈ నేపథ్యంలో తిరుమల జేఈఓ వారం రోజులపాటు సెలవుపై వెళుతున్న కారణంగా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు పదిరోజులు గడువు ఇవ్వాలని అన్ని ఉద్యోగ సంఘాల నాయకులను కోరారు. దీంతో ఉద్యోగ నేతలు తమ భవిష్యత్ ఆందోళనను తాత్కాలికంగా వాయిదా వేశారు. ఈఓ సింఘాల్‌ను కలిసినవారిలో టీటీడీ ఉద్యోగ సంఘాల నాయకులు గోల్కొండ వెంకటేశం, మల్లారపు నాగార్జున, జాటోత్ భాస్కర్, ఆంజనేయులు, శేషగిరి, వెంకటరమణారెడ్డి, ఉమామహేశ్వరరెడ్డి, కట్టమంచి ఇందిర, సామిరెడ్డి కల్పన, హరినాథ్, రవికుమార్, దయాకర్, రెడ్డెప్ప, తోట శివభాస్కర్, చెన్నూరు సుబ్రమణ్యం తదితరులు ఉన్నారు.

జిల్లా సమాచారం



మా కష్టాలన్నీ తీరుతాయి!

కస్తూర్బా పాఠశాలల ఉద్యోగులను ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తున్నాయి. ఉన్న ఉద్యోగాలను వదులుకోలేక.. వేరే వాటికి వెళ్లలేక.. డీఎస్సీకి శిక్షణ పొందలేక వారు పడుతున్న బాధలు వర్ణనాతీతం. ఈ పరిస్థితుల్లో తమను ఆదుకునే నేత కోసం ఎదురుచూస్తున్నారు. సరిగ్గా ఇదే సమయంలో ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన పాదయాత్రలో తాము అధికారంలోకి వచ్చిన తర్వాత కేజీబీవీ ఉద్యోగులను ఆదుకుంటామని స్పష్టం చేశారు. మా కష్టాలు తీరుతాయని వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

- కేజీబీవీ ఉద్యోగులకు వైఎస్.జగన్ భరోసా
- ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ
- ప్రతిపక్ష నేత ప్రకటనపై హర్షాతిరేకాలు

చిత్తూరు ఎడ్యుకేషన్: మధ్యలో బడి మానేసిన విద్యార్థినులకు ఉచిత విద్య, ఇతర సౌకర్యాలను కల్పించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాలు(కేజీబీవీ)ను స్థాపించింది. అయితే ఈ ఆశయాన్ని సక్రమంగా అమలయ్యేలా చూడాల్సిన రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా వాటిని నీరుగారుస్తోంది. జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో పని చేస్తున్న స్పెషల్ ఆఫీసర్లకు, కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్స్(సీఆర్‌టీ), అకౌంట్స్ ఆఫీసర్ల ఉద్యోగాలకు భద్రత కల్పిస్తానని వైఎస్సార్ సీపీ అధినేత, ప్రతిపక్ష నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు.

2004లో ప్రారంభించారు..

2004లో దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి అధికారంలో ఉన్న సమయంలో జిల్లాలో ఆ పాఠశాలలకు అధునాతన హంగులను తీసుకొచ్చారు. అంచెలంచెలుగా ఆ పాఠశాలలకు ఆదరణ లభించడంతో జిల్లాలో 20 పాఠశాలలను ప్రారంభించారు. ఆ పాఠశాలల్లో చేరే బాలికలకు వసతి సౌకర్యాన్ని కల్పించారు. ఆ పాఠశాలలను ప్రారంభించిన మొదట్లో ప్రభుత్వ టీచర్లతో సర్దుబాటు చేసి పాఠాలు చెప్పించారు. ఆ తర్వాత 2013లో ఆ పాఠశాలల్లో పనిచేయడానికి రాష్ట్ర వ్యాప్తంగా నోటిఫికేషన్‌ను విడుదల చేసి, ఎంపికలు నిర్వహించారు. అప్పుడు ఎంపికైన వారు ఇప్పటి వరకు కాంట్రాక్టు పద్ధతిలోనే కొనసాగుతున్నారు. రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా పనిచేస్తున్న ఆ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని పలుమార్లు టీడీపీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయింది. ప్రస్తుతం జిల్లాలోని తంబళ్లపల్లి నియోజకవర్గంలో జరుగుతున్న ప్రజాసంకల్ప యాత్రకు పలువురు ఉద్యోగులు వెళ్లి తమ బాధను వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డితో విన్నవించుకున్నారు. వారి బాధలను చూసిన ఆయన తమ పార్టీ అధికారంలోకి రాగానే ఉద్యోగులను రెగ్యులర్ చేస్తానని హామీ ఇచ్చారు. దీంతో కేజీబీవీ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉద్యోగుల కళ్లల్లో ఆనందం కనిపించింది. పలువురు తమ కష్టాలను, అభిప్రాయాలను సాక్షితో పంచుకున్నారు. ఆ భావాలు వారి మాటల్లోనే..


పెద్దమండ్యం మండలం సిద్ధవరంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం

రెగ్యులర్ టీచర్లతో సమానంగా పనిచేస్తున్నాం



ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న రెగ్యులర్ టీచర్లతో సమానంగా మేము విధులు చేస్తున్నాం. అయితే మాకు కొద్దిపాటి జీతం తప్ప ఏ ఇతర ప్రభుత్వ సౌకర్యాలు అందడం లేదు. మరో ఉద్యోగానికి వెళ్లలేక వీటిపైనే ఆధారపడి పనిచేస్తున్నాం. మొదట్లో డీఎస్సీ తరహాలో ఎంపిక పరీక్షలను రాసి ఈ ఉద్యోగాలకు వచ్చాం. మమ్మల్ని పర్మినెంట్ చేస్తేనే మాకు న్యాయం జరుగుతుంది.

- నాగరత్న, సీఆర్‌టీ, కురబలకోట.

ఇతర ఉద్యోగాలకు వెళ్లలేకపోతున్నాం



కేజీబీవీ పాఠశాలలను నమ్ముకునే ఉద్యోగాలు చేస్తున్నాం. కేజీబీవీ పాఠశాలల ఆశయం కోసం నిరంతరం కష్టపడుతున్నాం. టీచర్లకు ఉండాల్సిన అన్ని అర్హతలు ఉన్నాయి. కానీ కాంట్రాక్టు పద్ధతిలోనే పనిచేయాల్సి వస్తోంది. ఎప్పుడు వెళ్లిపొమ్మంటే అప్పుడు విధుల నుంచి తప్పుకోవాల్సిన పరిస్థితి మాది.

- పార్వతి.. కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ (రామకుప్పం)

రెగ్యులరైజ్ చేయాలి



సంవత్సరాల తరబడి ఒకే ఉద్యోగాన్ని నమ్ముకుని పనిచేస్తున్నాం. విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంచడానికి కృషి చేస్తున్నాం. మమ్మల్ని రెగ్యులరైజ్ చేస్తామని జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇవ్వడం ఆనందంగా ఉంది. మా సమస్యలను గుర్తించి, స్పందించినందుకు ధన్యవాదాలు. టీచర్ వృత్తినే నమ్ముకున్న మాకు న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నాం.

- మునివెంకటమ్మ, ఎస్‌ఓ, కురబలకోట

డీఎస్సీ రాయలేని పరిస్థితి



కేజీబీవీ పాఠశాలల్లో పనిచేస్తున్న మేం డీఎస్సీ పరీక్షలను రాయలేని పరిస్థితి ఉంది. ఏ ఇతర పోటీ పరీక్షలపై ఆసక్తి చూపలేకపోతున్నాం. ఉపాధ్యాయ వృత్తినే నమ్ముకున్నాం. ప్రస్తుతం విధులు నిర్వహిస్తుండడం వల్ల డీఎస్సీ రాయలేక పోతున్నాం. మమ్మల్ని చిన్నచూపు చూడకుండా న్యాయం చేయాలని కోరుతున్నాం.

- పరిమళ, ఎస్‌ఓ, కేవీబీ పురం

భద్రత లేదు



ఉద్యోగాలకు భద్రత లేకుండా పోయింది. ఏటా ఉద్యోగాల కోసం రెన్యూవల్ చేయించుకోవాలి. పీజీలు చేసి, పనితీరు చూపిస్తున్నప్పటికీ మేం చేస్తున్న ఉద్యోగాలకు గ్యారంటీ లేదు. చాలీచాలనీ జీతాలతో నెట్టుకొస్తున్నాం. ఎంతోమంది విద్యార్థినులను ఉన్నత స్థాయికి వెళ్లేలా కష్టపడుతున్నాం. మా ఉద్యోగాలను రెగ్యులర్ చేస్తే బాగుంటుంది. **- రఫియా పర్విన్, ఎస్‌ఓ, పెద్దమండ్యం**

మహిళల రక్షణ కోసం పనిచేస్తాం: ఎస్పీ


పోలీసులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎస్పీ రాజశేఖరబాబు

చిత్తూరు రూరల్: మహిళల రక్షణ కోసం పోలీసు శాఖ రక్షణ కవచంలా పనిచేస్తోందని జిల్లా ఎస్పీ రాజశేఖరబాబు స్పష్టం చేశారు. 2018లో చేపట్టబోయే అంశాలపై ఆయన స్థానిక గాంధీ విగ్రహం వద్ద సోమవారం పోలీసు శాఖ అధికారులు, సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. ఆయన మాట్లాడుతూ పోలీసు యంత్రాంగం 2018లో ప్రధానంగా రోడ్డు ప్రమాదాలపై దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలో నేరాలు, అత్యాచారాలను అదుపు చేయడానికి పోలీసు శాఖ శాయశక్తుల కృషి చేస్తోందన్నారు. మహిళల రక్షణ కోసం ఈ ఏడాది కఠిన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సాంకేతికతను అందిపుచ్చుకుని క్రైమ్ శాతాన్ని తగ్గించేందుకు తాము కృషి చేస్తామన్నారు. ఇందుకు కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డీస్పీలు సుబ్బారావు, రామ్‌కుమార్, కేశప్ప పాల్గొన్నారు.

ముస్లింలందరూ ఏకం కావాలి

- వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించాలి
- పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రెహమాన్


మాట్లాడుతున్న రెహమాన్

మదనపల్లిరూరల్: ముస్లింలందరూ ఏకం కావాలని, వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని గెలిపించాలని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రెహమాన్ ముస్లింలకు విజ్ఞప్తి చేశారు. ప్రజా సంకల్పయాత్ర ద్వారా చినతిప్ప సముద్రం మండలానికి వచ్చిన పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి స్వాగతం పలుకుతూ సోమవారం కాయలపల్లె వద్ద ప్రత్యేక దువా కార్యక్రమం నిర్వహించారు. పార్టీ మైనారిటీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఖాదర్‌బాషా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రెహమాన్ న్యూ ఇయర్ కేక్‌ను కట్ చేసి ప్రసంగించారు. రాష్ట్రంలోని ముస్లింల ప్రయోజనాల కోసం వైఎస్సార్ ప్రవేశ పెట్టిన పలు పథకాలను చంద్రబాబు తుంగలో తొక్కారని, మైనారిటీల ఆకాంక్షలను దెబ్బతీశారని ధ్వజమెత్తారు. ఆయనకు వత్తాసు పలుకుతున్న జనసేన నేత పవన్ కల్యాణ్ ప్యాకేజీలకు లోబడి ప్రభుత్వ విధానాలకు మద్దతు పలుకుతున్నారని విమర్శించారు. పవన్ కల్యాణ్ మదనపల్లె వస్తే తరిమి కొట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఖాదర్‌బాషా మాట్లాడుతూ రాష్ట్రంలోని ముస్లింల మధ్య సఖ్యతను పెంచి, రాజకీయంగా వారిని చైతన్యవంతం చేసేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం న్యూ ఇయర్ కేక్‌ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జరీనాబేగం తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ మహిళా టీచర్ అవార్డులకు ఆరుగురు ఎంపిక

చిత్తూరు ఎడ్యుకేషన్: ఉత్తమ మహిళా టీచర్ అవార్డులకు ఈ ఏడాది జిల్లా నుంచి ఆరుగురు ఎంపికయ్యారు. ఆ టీచర్ల జాబితాను రాష్ట్ర సర్వశిక్షాఅభియాన్ ఎస్పీడీ గుర్రం శ్రీనివాస్ సోమవారం విడుదల చేశారు. జిల్లాలోని ప్రభుత్వ యాజమాన్య పరిధిలో పనిచేస్తున్న టీచర్లను ఈ అవార్డులకు ఎంపిక చేశారు. ఎంపికైన ఉత్తమ టీచర్లకు ఈ నెల 3వ తేదీన విశాఖపట్టణంలో రాష్ట్ర విద్యాశాఖమంత్రి గంటా శ్రీనివాస్ చేతుల మీదుగా అవార్డులను అందజేయనున్నారు. అవార్డులకు ఎంపికైన వారు ఈ నెల 2వ తేదీన మంగళవారం రాత్రికి విశాఖపట్టణంలో రిపోర్టు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 98493 75173, 90001 04826 నంబర్లలో సంప్రదించాలన్నారు.

ఎంపికైన టీచర్లు వీరే ......

కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయలో పనిచేస్తున్న స్పెషల్ ఆఫీసర్లు రఫియా పర్విన్ (పెద్దమండ్యం), నాగరత్నమ్మ(కురబలకోట) ఎంపికయ్యారు. శ్రీదేవి (జెడ్పీ హైస్కూల్, గట్టు, బి.కొత్తకోట మండలం), ఆదిలక్ష్మి (తుమ్మలగుంట, ప్రాథమిక పాఠశాల, తిరుపతి రూరల మండలం), శ్రీదేవి (ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం, కుప్పం), శైలజ(ఐఈఆర్టీ, పీలేరు భవిత కేంద్రం) ఎంపికయ్యారు.

- సంబరాలతో కొత్త సంవత్సరానికి స్వాగతం
- ప్రజాప్రతినిధులు, అధికారులకు శుభాకాంక్షల వెల్లువ

కోటి కాంతులు విరియాలనీ..


జిల్లా ప్రధాన న్యాయమూర్తి దుర్గారావ్‌కు శుభాకాంక్షలు చెబుతున్న కలెక్టర్


జేసీ గిరీషకు కేక్ తినిపిస్తున్న కలెక్టర్ ప్రద్యుమ్న


కలెక్టర్ ప్రద్యుమ్నకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎస్పీ రాజశేఖర్‌బాబు


నగర మేయర్‌కు శుభాకాంక్షలు చెబుతున్న కార్పొరేటర్లు


ఎమ్మెల్యే కలిసిన నాయకులు

చిత్తూరు రూరల్/ చిత్తూరు (కల్చరల్):


కొత్త సంవత్సరాన్ని ప్రజలు సంబరాలతో ఆనందంగా స్వాగతించారు. జనవరి ఒకటో తేదీ సోమవారం జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా యంత్రాంగం ప్రజానీకానికి శుభాభినందనలు చెబుతూ, కొత్త ఏడాదిలో కోటి కాంతులు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. కొత్త సంవత్సరంలో ఆనందంగా ఉండాలని ప్రార్థిస్తూ, ఆలయాల్లో పూజలు చేశారు. పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి దుర్గారావ్ స్థానిక నివాసంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. కేక్‌కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్న పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. పలువురు న్యాయమూర్తులు, న్యాయ విభాగ అధికార, సిబ్బంది ఆయనను పుష్పగుచ్ఛాలు, పూలమాలతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆలయాలు, చర్చిల్లో ప్రార్థనలు చేశారు. క్రైస్తవులు కేక్‌కట్ చేసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. నగరంలో పలు పోటీలు నిర్వహించి, విజేలతకు బహుమతులు అందించారు.


డీఈఓను కలిసిన వైఎస్సార్ టీచర్స్ యూనియన్ నాయకులు

చిత్తూరు కార్పొరేషన్: వాణిజ్యపన్నులశాఖ జేసీ ఓంకార్‌రెడ్డిని డీసీ వేణుగోపాల్, ఏసీలు సుబ్బారెడ్డి, పద్మావతి, ఏసీటీఓలు రవికిరణ్, ఫిలిప్స్ తో పాటు పలువురు అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. అటవీశాఖ పశ్చిమ డీఎఫ్‌ఓ చక్రపాణిని ఎఫ్‌ఆర్వో మాధవరావు సిబ్బందితో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. విద్యుత్‌శాఖ డీఈ వాసురెడ్డిని ఏడీఈ మునిచంద్ర కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఎస్పీ సేవా కార్యక్రమాలు

జిల్లా ఎస్పీ రాజశేఖరబాబు స్థానిక జిల్లా ప్రభుత్వాస్పత్రిలోని చారిటీవాల్‌లో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. రోగులు, ప్రజల మధ్య కేక్ కట్ చేసి, పంచి పెట్టారు. అనంతరం దుప్పట్లు, దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ సతీమణి మంజుల, డీఎస్పీలు, ఎస్‌ఐలు పాల్గొన్నారు. అనంతరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి దుర్గారావ్, జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్నను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఎస్పీతో కేక్ కట్ చేయించిన ఆ శాఖ అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. డీఎస్పీలు సుబ్బారావు, రామ్‌కుమార్, కేశప్ప పాల్గొన్నారు.



దుస్తులు పంపిణీ చేస్తున్న ఎస్పీ సతీమణి

విద్యాభివృద్ధికి పునరంకితం అవుదాం

చిత్తూరు ఎడ్యుకేషన్: కొత్త ఏడాదిలో విద్యాభివృద్ధికి మరింతగా పునరంకితం అవుదామని డీఈఓ పాండురంగస్వామి అన్నారు. ఆయనకు కార్యాలయ సిబ్బంది, అధికారులు, ఎస్‌ఎస్‌ఏ అధికారులు మోహన్, జయప్రకాష్, ప్రసాద్, మహ్మద్‌ఖాన్, లోకనాథం, వైఎస్సార్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రెడ్డిశేఖర్‌రెడ్డి, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గిరిప్రసాద్‌రెడ్డి, స్కూల్ అసిస్టెంట్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నరోత్తమరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. గిరింపేటలోని డీవైఈఓ కార్యాలయంలో డీవైఈఓ విజయేంద్రరావుకు కూడా శుభాకాంక్షలు తెలిపారు.


మాజీ ఎమ్మెల్యే సీకే బాబుతో ఓంశక్తి భక్తులు

చందన రమేష్ షాపింగ్ మాల్‌లో లక్కీ డిప్


బహుమతి అందిస్తున్న నిర్వాహకులు

చిత్తూరు రూరల్: కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకుని స్థానిక చందన రమేష్ షాపింగ్ మాల్‌లో సోమవారం లక్కీడిప్ నిర్వహించారు. చిత్తూరుకు చెందిన సుధారాణి, తేజస్వంత్‌రెడ్డి ఈ డిప్‌లో విజేతగా ఎంపికయ్యారు. వారికి టీవీఎస్ జూపిటర్ ద్విచక్ర వాహనం అందజేశారు. కార్యక్రమంలో ఎఫ్ఎంసీజీ అసోషియేషన్ అధ్యక్షుడు కుమారస్వామిరెడ్డి, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సత్య, చందన రమేష్ షాపింగ్‌మాల్ మేనేజర్లు సాయిప్రసాద్, శశి చందన బ్రదర్స్, సురేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు నేరుగా సైన్సు పరికరాలు

చిత్తూరు ఎడ్యుకేషన్: ఆర్ఎంఎస్ఏ (రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్) నిధులతో గణిత, సైన్సు పరికరాలను నేరుగా ప్రభుత్వ పాఠశాలలకు పంపనున్నట్లు డీఈఓ పాండురంగస్వామి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 634 ఉన్నత పాఠశాలలకు 373 సైన్సు పరికరాలు, 327 సైన్సు పరికరాలు విడుదల చేశామన్నారు. ఆ పరికరాలు పాఠశాలలకు చేరిన వెంటనే హెచఎంలు సరఫరా దారుల నుంచి రశీదును నిర్ణీత ఫార్మాట్‌లో స్వీకరించి ఎంఈఓ నుంచి డీఈఓ కార్యాలయానికి అందజేయాలని సూచించారు. ఈ నెల 5 లోపు పరికరాలు వస్తాయని పేర్కొన్నారు.

అభివృద్ధి నిధులపై నివేదికలు పంపండి

చిత్తూరు ఎడ్యుకేషన్: జిల్లాలోని ప్రభుత్వ, జెడ్పీ ఉన్నత పాఠశాలల అభివృద్ధికి అవసరమైన నిధుల కోసం నివేదిక పంపాలని డీఈఓ పాండురంగస్వామి సోమవారం ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ ద్వారా 2018–19 విద్యాసంవత్సరానికి సంబంధించిన నిధుల వివరాలు ఈ నెల 2 (మంగళవారం) పంపాలన్నారు. వివరాలు పంపని పాఠశాలలకు నిధులు మంజూరు కావని, అందుకు ఆ పాఠశాలల హెచ్ఎంలే బాధ్యత వహించాల్సివస్తుందని డీఈఓ ఆ ప్రకటనలో హెచ్చరించారు.

ఉల్లాసంగా... ఉత్సాహంగా...


చిత్తూరు: జేఎంసీకి శుభాకాంక్షలు తెలుపుతున్న గాయత్రీదేవి


గుడిపాల: కుప్పిగానిపల్లె ప్రజలతో కేక్ కట్ చేస్తున్న మధుసూదన్ రాయల్



గుడిపాల: వైఎస్‌ఆర్ సీపీ గుర్తుతో కేక్ తయారు చేయించిన పానాటూరు యువకులు

గుడిపాల: వైఎస్ఆర్ సీపీ చిత్తూరు పార్లమెంట్ అధ్యక్షులు జంగాలపల్లె శ్రీనివాసులును మండల పార్టీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గజమాలతో సత్కరించి కేక్ కట్ చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు ప్రసాద్‌రెడ్డి, రెడ్డెప్ప, నారాయణమూర్తి, ఓంప్రకాష్, రవీంద్రారెడ్డి, విద్యాసాగర్, దీనదయాల్, బోస్, రమేష్, ప్రకాష్ పాల్గొన్నారు. ఆ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడిగా ఎన్నికైన మధుసుదన్‌రాయల్‌ను కుప్పిగానిపల్లె ప్రజలు సన్మానించారు. భారీ కేక్ కట్ చేశారు. పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, జంగాలపల్లె శ్రీనివాసులు సహకారంతోనే ఈ పదవి లభించిందన్నారు. మండలంలో న్యూయర్ వేడుకలు ఉత్సాహంగా జరుపుకున్నారు. పానాటూరు గ్రామంలో వైఎస్‌ఆర్ సీపీ నాయకులు పార్టీ గుర్తుతో తయారు చేయించిన కేక్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పీఆర్‌టీయూ, యూటీఎఫ్ నాయకులు ఎంపీపీ దిపశ్రీ , జెడ్పీటీసీ సభ్యురాలు సుమతి, ఎంఈఓ రామ్‌నాయక్, తహసీల్దార్ బెన్నురాజ్, ఎంపీడీఓ మల్లికార్జునకు శుభాకాంక్షలు తెలిపారు.

చిత్తూరు కార్పొరేషన్: వైఎస్సార్‌సీపీ చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు జంగాలపల్లెశ్రీనివాసులు (జేఎంసీ)ని పలువురు నాయకులు ఆయన నివాసంలో కలిశారు. జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు గాయత్రీదేవి ఆధ్వర్యంలో మహిళా నాయకులు భాగ్యలక్ష్మి, జ్యోతిరెడ్డి, పద్మావతి, యువ నాయకులు దీపక్‌ఆస్టిన్, రాయల్‌ప్రభు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నగర కన్వీనర్ చంద్రశేఖర్ పుష్పగుచ్ఛం అందజేశారు. పార్టీ నాయకులు గణేష్, జేఎంసీ సిబ్బంది నరసింహులు, సేతు, శేఖర్, హరి, పలువురు పార్టీ నాయకులు ఆయన్ను కలిశారు.


గుడిపాల: జంగాలపల్లె శ్రీనివాసులును సత్కరిస్తున్న పార్టీ నేతలు

ఎస్‌ఐ బాధ్యతల స్వీకారం


ఎస్‌ఐ విక్రమ్

గుడిపాల: గుడిపాల ఎస్‌ఐగా విక్రమ్ సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న చంద్రశేఖర్ నాగలాపురానికి బదిలీ అయ్యారు. నగరిలో పనిచేస్తున్న విక్రమ్ గుడిపాల ఎస్‌ఐగా వచ్చారు.

వెండితెర తెలుగు/తమిళం



ఎంఎస్‌ఆర్	:	ఎంసీఏ
చాణుక్య	:	ప్రాజెక్టు – 2 (ఇ)
విజయలక్ష్మి	:	జూమంజీ – 2
దేవి	:	ఒక్క క్షణం
రాఘవ	:	2 కంట్రీస్
ఆనంద	:	వేలక్కారన్ (త)
గురునాథ	:	హలో
వెంకటేశ్వర	:	సక్కపోడు రాజా (త)

Why is the right kidney lower than..



P. Neelakantaiah
School Assistant, ZPHS, Kammakandriga, Chittoor.

Excretion - The wastage disposing system

Chemical reactions occur in the cells of living organisms all the time to carry out the life process. The sum of these reactions is called 'Metabolism'. Metabolism produces useful products as well as toxic by-products. These toxic substances have to be removed as they are harmful if allowed to accumulate. The removal of metabolic waste products from the body of an organism is known as 'Excretion'.

The major excretion products are CO_2, excess water and Nitrogen compounds like ammonia, urea, uric acid etc.

Keywords

Afferent arteriole: After entering the kidney, the renal artery divides and enters into each nephron as afferent arteriole and forms glomerulus.

Anticoagulant: The biochemical substance which prevents blood clotting is called 'anticoagulant'.

Alkaloid: These are nitrogenous by products and poisonous biochemicals stored in different parts of the plants.

Creatinine: This is one of the organic substances present in the urine along with other substances.

Calyces: In the medulla of kidney there are inverted pyramids. The broad end of each pyramid is branched. It appears like sepals of a flower and is called 'calyces'.

Dialyser: The apparatus through which blood is purified undercontrolled conditions. This is used for the patients who suffer from kidney damage.

Efferent arteriole: The arteriole of renal artery which is coming out of glomerulus is called 'efferent arteriole'.

Haemodialysis: The process of purifying the blood of a person with damaged kidneys by a dialysis machine is called 'haemodialysis'.

Micturition: Elimination or excretion of urine from urinary bladder is called 'micturition'. This is due to action of sphincter muscles in the bladder.

Podocyte cells: A single layer of squamous epithelial cells lining the glomerulus in Bowman's capsule.

Urochrome: The coloured pigment which gives amber colour to the urine.

Dializing fluid: The fluid present in the dialyzer apparatus of dialysis process. Nitrogenous wastes are absent in dialyzing fluids. So it can help to remove nitrogenous wastes from the blood easily there by purifying the blood.

Hilus: The concaved structure or a fissure present in the inner side of the kidney is know as Hilus. It is the point for the entry of a renal artery and exit of renal vein and ureter.

Hypertonic urine: The primary urine from which 75% of water content is removed in the PCT is called 'hypertonic urine'. In the presence of vasopressin the reabsorption of water takes place.

Metabolic activities: Anabolic and Catabolic activities are collectively called as metabolic activities.

Malpighian body: It is the main part of nephron. It comprises of Bowman's capsule and Glomerulus.

Primary urine: Filtrate from the glomerulus is called 'primary urine' which is almost equal to blood in chemical composition except the presence of blood cells.

Renal vein: It carries deoxygenated blood.

Tubular reabsorption: The peritubular capillaries around PCT reabsord the useful components of primary urine such as Glucose, Amino acids, Vitamin C, Potassium, Calcium, Sodium chlorides and 75% of water.

Urinary bladder: It is a median, pear shaped and distensible sac present in the pelvic part of the abdomen, It stores 300-800 ml of urine temporarily.

Vasopressin: It is the hormone (hormone secreted by pituitary). It is secreted only when concentrated urine is to be passed out.

Important Questions&Answers

1. Why is the right kidney lower than the left kidney?

A. The right kidney is lower than the left kidney due to the presence of the largest digestive gland liver on the right side.

2. Write the excretory organs for the following animals.
a) Annelida b) Echinodermata
c) Protozoa d) Arthropoda

A. a) Annelida-Nephridia
b) Echinodermata-Water vascular system.
c) Protozoa-Simple diffusion
d) Arthropoda - Green glands, Malpighian tubules

3. Distinguish between primary and secondary metabolites.

Primary metabolites

i) The bio-chemical substances which are required for normal growth and development are called 'primary metabolites'.
ii) Carbohydrates, fats and proteins are the example of primary metabolites.

Secondary metabolites

i) The biochemical substances which are not required for growth and development are called 'secondary metabolites'.
ii) Alkaloids, tannins, resins, gums, latex

10th Class Special

etc., are the examples of secondary metabolites.

4. Name different excretory organs in human body and excretory material generated by them.


A. Excretory organs in human body and excretory materials generated by them are:

Excretory organs	Excretory material, generated
Kidneys	Urine
Skin	Sweat
Lungs	CO_2 and water
Liver	Bile pigments (Bilirubin and Biliverdin)
Intestine	Excess salts of calcium, magnesium and iron
Mouth	Small amount of nitrogenous wastes through saliva
Eyes	Small amounts of nitrogenous wastes

5. In winter season excessive repeated urination occurs. Why does it happen?

A. i) In winter season the muscles contract to cope up with cold.
ii) As a result the body produces more that heat to regulated the body temperature.
iii) That means the rate of metabolic activities increases and more urine is produced.
iv) Due to cool atmosphere, the sweat production is also reduced.
v) Therefore as it is the only way to excrete excess water salt in winter season excessive repeated urination occurs.

6. Observe the diagram and describe the process of dialysis.



A. i) Dialysis machine is used to filter the blood of a person when both kidneys are damaged. The process is called 'haemodialysis'.
ii) In this process blood is taken out from the main artery, mixed with an anticoagulant, such as heparin, and then pumped into the apparatus called dialyzer.
iii) In this apparatus blood flows through channels or tubes.
iv) These tubes are embedded in the dialyzing fluid.
v) The membrane separates the blood flowing inside the tube and dialyzing, which has the same composition as that of plasma, except the nitrogenous wastes.
vi) As nitrogenous wastes are absent in dialyzing fluids, these substances from the blood move out freely, there by cleaning the blood of its wastes.
vii) This process is called 'dialysis'.

7. Analyse the following information and answer the questions.

Alkaloids	Part of plant	Uses
Quinine	Bark	Anti malarial drug
Nicotine	Leaves	Insecticide
Morphine	Fruits	Pain killer, sedative
Caffeine	Seeds	Central Nervous System stimulant
Pyrethroids	Flowers	Insecticides
Scopolamine	Fruits, flowers	Sedative

i) Which parts of the plants are used as alkaloids?
A. Bark, leaves, flowers, seeds, stem etc.
ii) What are the alkaloids which are used to control the diseases that occur in plants?
A. Nicotine and Pyrethroids.
iii) Name the parts of the plant from which we get alkaloids used as sedative
A. Fruits and flowers
iv) Name the alkaloid which is used to prevent malaria.
A. Quinine

‘కలిమిగల లోభికన్నను విలసితముగ పేద మేలు..’



డాక్టర్ పి.వి.సుబ్బారావు

సబ్జెక్టు నిపుణులు

ఏపీ టెట్

తెలుగు

ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. ‘స్వాతంత్ర్యపు జెండా’ గేయ రచయిత ఎవరు?
   1) వేదుల సత్యనారాయణ శాస్త్రి
   2) దేవులపల్లి కృష్ణశాస్త్రి
   3) శంకరంబాడి సుందరాచార్య
   4) గరిమెళ్ల సత్యనారాయణ
2. కింది వాటిలో దేవులపల్లి కృష్ణశాస్త్రి రచన కానిది ఏది?
   1) కృష్ణపక్షం 2) ఊర్వశి
   3) ప్రవాసం 4) రుద్రవీణ
3. ‘జారిన గుండె’ పాత్యభాగ రచయిత?
   1) మధురాంతకం నరేంద్ర
   2) మధురాంతకం రాజారాం
   3) శాంతి నారాయణ
   4) మధురాంతకం మహేంద్ర
4. ‘జారిన గుండె’ పాత్యభాగం ఏ జిల్లా మాండలికంలో ఉంది?
   1) నెల్లూరు 2) కడప
   3) చిత్తూరు 4) గుంటూరు
5. సుమతి శతకకర్త ఎవరు?
   1) సోమన 2) బద్దెన
   3) మారన 4) మంచెన
6. సుమతి శతక పద్యాలు ఏ ఛందస్సులో ఉన్నాయి?
   1) తేటగీతి 2) ఆటవెలది
   3) చంపకమాల 4) కందం
7. ‘ఒరులేయని యొనరించిన
   నరవర! యప్రియము తనమనంబునకగు తా
   నొరులకు నవిసేయకునికి
   పరాయణము పరమధర్మ పథంబులకెల్లన్’
   ఈ నీతిపద్యం రచయిత ఎవరు?
   1) బద్దెన 2) తిక్కన
   3) వేమన 4) ఎర్రన
8. ‘మ్రోగిన గంటలు’ పాత్యభాగ రచయిత?
   1) గురజాడ 2) కృష్ణశాస్త్రి
   3) కరుణశ్రీ 4) స్ఫూర్తిశ్రీ
9. కరుణశ్రీ అసలు పేరు?
   1) జంధ్యాల శంకరశాస్త్రి
   2) జంధ్యాల జయకృష్ణశాస్త్రి
   3) జంధ్యాల రామశాస్త్రి
   4) జంధ్యాల పాపయ్యశాస్త్రి
10. ఆరుద్ర అసలు పేరు?
    1) భాగవతుల శంకరశాస్త్రి
    2) భాగవతుల సదానంద శాస్త్రి
    3) భాగవతుల సదాశివశంకర శాస్త్రి
    4) భాగవతుల పూర్ణానంద శాస్త్రి
11. ఆరుద్ర రచించిన త్వమేవాహం, కూనలమ్మ పదాలు వరుసగా ఏయే ప్రక్రియలకు చెందినవి?
    1) పద్యకావ్యం, గేయకావ్యం
    2) గేయకావ్యం, పద కవిత్వం
    3) గేయకావ్యం, వచన కవిత
    4) వచన కావ్యం, పద్య కవిత
12. ఆరుద్రకు ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రదానం చేసిన బిరుదు?
    1) డాక్టరేట్ 2) డి. లిట్.
    3) కళాప్రపూర్ణ 4) సర్వ కళావిశారద
13. ‘కుసుమోపదేశం’ పాత్యభాగ రచయిత?
    1) దాశరథి కృష్ణమాచార్యులు
    2) వానమామలై వరదాచార్యులు
    3) కాళోజీ నారాయణ రావు
    4) కరుణశ్రీ
14. కింది వాటిలో వానమామలై వరదాచార్యుల బిరుదు ఏది?
    1) అభినవ పోతన 2) అభినవ కాళిదాసు
    3) మధురకవి 4) పైవన్నీ
15. వానమామలై వరదాచార్యుల రచనలు ‘పోతన చరిత్రం’ ‘రైతుబిడ్డ’ వరుసగా ఏయే ప్రక్రియలకు చెందినవి?
    1) పద్యకావ్యం, బుర్రకథ
    2) గేయకావ్యం, పద్యకావ్యం
    3) వచన కావ్యం, బుర్రకథ
    4) పద్యకావ్యం, హరికథ
16. ‘గువ్వల చెన్న శతకం’ పద్యాలు ఏ ఛందస్సులో ఉన్నాయి?
    1) తేటగీతి 2) ఆటవెలది
    3) ఉత్పలమాల 4) కందం
17. ‘సుభాషిత రత్నావళి’ శతక రచయిత?
    1) ఎలకూచి బాలసరస్వతి
    2) ఏనుగు లక్ష్మణకవి 3) చిన్నయసూరి
    4) వీరేశలింగం పంతులు
18. ‘కలిమిగల లోభికన్నను
    విలసితముగ పేద మేలు వితరణి యైనన్..’
    అనే పద్యపాదాలు ఏ శతకం లోనివి?
    1) వేమన 2) సుమతి
    3) గువ్వల చెన్న శతకం
    4) కుమారి శతకం
19. జాషువా రచించిన ‘శిల్పి’ పాత్యభాగం ఖండకావ్యంలోని ఏ భాగం నుంచి గ్రహించారు?
    1) రెండో భాగం 2) మూడో భాగం
    3) ఐదో భాగం 4) మొదటి భాగం
20. ‘అతిథి మర్యాద’ పాత్యభాగ రచయిత?
    1) కరుణశ్రీ 2) ఉషశ్రీ
    3) స్మితశ్రీ 4) హితశ్రీ
21. ఉషశ్రీ పూర్తిపేరు?
    1) చామర్తి కనకయ్య
    2) పురాణపండ మల్లయ్యశాస్త్రి
    3) పురాణపండ సూర్యప్రకాశ దీక్షితులు
    4) పురాణం సుబ్రహ్మణ్య శర్మ
22. నరసింహ శతకకర్త ఎవరు?
    1) మారద వెంకయ్య
    2) శేషప్ప కవి
    3) గోగులపాటి కూర్మనాథ కవి
    4) ఉత్పల సత్యనారాయణాచార్యులు
23. నరసింహ శతకంలో పద్యాలు ఏ ఛందస్సు లో ఉన్నాయి?
    1) ఉత్పలమాల 2) చంపకమాల
    3) సీసం 4) కందం
24. ‘పత్రికొకటియున్న పదివేల సైన్యమూ
    పత్రికొక్కటున్న మిత్రకోటి..’
    అని చెప్పిన శతకకర్త?
    1) వేమన 2) బద్దెన
    3) నార్ల వెంకటేశ్వరరావు
    4) గువ్వల చెన్నడు
25. సభారంజన శతకకర్త ఎవరు?
    1) నార్ల వెంకటేశ్వరరావు
    2) ఏలూరుపాటి అనంతరామయ్య
    3) పక్కి వెంకట నరసయ్య
    4) గుండవరపు లక్ష్మీనారాయణ
26. ‘సభారంజక శతకం’ ఏ ఛందస్సులో ఉంది?
    1) తేటగీతి 2) కందం
    3) ఆటవెలది 4) చంపకమాల
27. ‘మిత్ర సాహస్రి’ శతక కర్త?
    1) మారద వెంకయ్య
    2) కంచర్ల గోపన్న
    3) నార్ల వెంకటేశ్వరరావు
    4) కొండూరి వీర రాఘవాచార్యులు
28. ‘మిత్ర సాహస్రి’ శతకం ఏ ఛందస్సులో ఉంది?
    1) కందం 2) ఉత్పలమాల
    3) ఆటవెలది 4) సీసం
29. ‘చదువు జీర్ణమైన స్వాంతంబు పండును
    తిండి జీర్ణమైన నిండు బలము..’
    ఈ పాదాలు ఏ శతకం లోనివి?
    1) భాస్కర శతకం 2) వెంకటేశ శతకం
    3) సభారంజన శతకం
    4) మిత్ర సాహస్రి శతకం
30. నండూరి సుబ్బారావు రచించిన ‘హద్దులు–హద్దులు’ పాత్యభాగం ఏ ప్రక్రియకు చెందింది?
    1) కథానిక 2) నాటిక
    3) నాటకం 4) గల్పిక
31. శ్రీశ్రీ ‘ప్రతిజ్ఞ’ ఖండికను ఏ గ్రంథం నుంచి గ్రహించారు?
    1) ఖడ్గసృష్టి 2) మరో ప్రస్థానం
    3) మహా ప్రస్థానం 4) సిప్రాలి
32. మార్క్సిస్టు ప్రణాళిక ఆధారంగా శ్రీశ్రీ రచించిన గేయం ఏది?
    1) జయభేరి 2) ప్రతిజ్ఞ
    3) నవ కవిత 4) దేశ చరిత్రలు
33. ‘మానవుడే నా సంగీతం– మనుష్యుడే నా సంగీతం’ అని పలికిన ఆధునిక కవి?
    1) దాశరథి 2) సినారె
    3) శ్రీశ్రీ 4) ఆరుద్ర
34. శ్రీశ్రీ ‘చైతన్య స్రవంతి పద్ధతి’ని ఏ రచనలో ప్రవేశపెట్టాడు?
    1) రేడియో నాటికలు
    2) కార్టూన్ కవితలు 3) సిప్రాలి
    4) చరమరాత్రి కథలు
35. ‘గులాబీ అత్తరు’ కథానిక రచయిత ఎవరు?
    1) శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి
    2) వేలూరి శివరామశాస్త్రి
    3) మాడపాటి హనుమంతరావు
    4) మునిమాణిక్యం నరసింహారావు
36. ‘ప్రకృతి ఒడిలో’ పాత్యభాగ రచయిత?
    1) ఎ.బి.కె. ప్రసాద్
    2) నార్ల వెంకటేశ్వరరావు
    3) కొడవటిగంటి కుటుంబరావు
    4) నండూరి రామ్మోహనరావు
37. ‘సందేశం’ పాత్యభాగ రచయిత ఎవరు?
    1) దాశరథి 2) బోయి భీమన్న
    3) జాషువా 4) ఎస్.టి. జ్ఞానానంద కవి
38. ‘కూలీ నుంచి కళాప్రపూర్ణ వరకు’ అనే స్వీయ చరిత్ర ఎవరిది?
    1) బోయి భీమన్న
    2) తుమ్మల సీతారామమూర్తి
    3) ఎస్.టి. జ్ఞానానంద కవి
    4) జాషువా
39. కింది వాటిలో జ్ఞానానంద కవి రచన కానిది?
    1) దీనబంధు శతకం 2) ఆమ్రపాలి
    3) పాంచజన్యం 4) క్రీస్తు చరిత్ర
40. ‘ఎందుకు పారేస్తా నాన్నా!’ పాత్యభాగ రచయిత ఎవరు?
    1) కాళీపట్నం రామారావు
    2) చాగంటి సోమయాజులు
    3) అట్టాడ అప్పలనాయుడు
    4) మునిమాణిక్యం నరసింహారావు
41. చాగంటి సోమయాజులు కథల్లో సామాజిక చిత్రీకరణ ఉన్న కథ ఏది?
    1) కుంకుడాకు 2) ఎంపు
    3) భల్లూక స్వప్నం 4) పైవన్నీ
42. ‘కళింగ కథానికలు’ సంపాదకులు ఎవరు?
    1) కాళీపట్నం రామారావు
    2) చాగంటి సోమయాజులు
    3) అట్టాడ అప్పలనాయుడు
    4) గెంటాడ గౌరినాయుడు
43. ‘ప్రకటన’ పాత్యభాగాన్ని తిలక్ రచించిన ఏ గ్రంథం నుంచి గ్రహించారు?
    1) గోరువంకలు 2) తిలక్ కథలు
    3) అమృతం కురిసిన రాత్రి
    4) తిలక్ నాటికలు
44. తిలక్ రచనలు ‘అమృతం కురిసిన రాత్రి’ ‘సుశీల పెళ్లి’ వరుసగా ఏ ప్రక్రియలకు చెందినవి?
    1) పద్యకావ్యం, కథానిక
    2) వచన కవిత్వం, నాటిక
    3) గేయకావ్యం, కథానిక
    4) ఖండకావ్యం, నాటకం
45. తిలక్ ‘అమృతం కురిసిన రాత్రి’ కవితా సంపుటికి లభించిన సాహితీ పురస్కారం?
    1) మూర్తిదేవీ పురస్కారం
    2) కబీర్ సమ్మాన్ పురస్కారం
    3) కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం
    4) జ్ఞానపీఠ్ పురస్కారం
46. ‘ఆలోచనం’ పాత్యభాగం దాశరథి రచించిన ఏ గ్రంథం లోనిది?
    1) ఆలోచనాలోచనం 2) అగ్నిధార
    3) మహాంధ్రోదయం 4) రుద్రవీణ
47. దాశరథి రచించిన ఏ గ్రంథానికి ‘కేంద్ర సాహిత్య అకాడమీ’ పురస్కారం లభించింది?
    1) కవితా పుష్పకం 2) రుద్రవీణ
    3) తిమిరంతో సమరం 4) పునర్నవం
48. ఆంధ్రప్రదేశ్ చివరి ఆస్థాన కవి ఎవరు?
    1) విశ్వనాథ సత్యనారాయణ
    2) చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి
    3) శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి
    4) దాశరథి
49. ‘కరపత్రం’ పాత్యభాగ మూల రచయిత?
    1) ఆచార్య జి. నాగయ్య
    2) ఆచార్య గల్లా చలపతి
    3) ఆచార్య పేట శ్రీనివాసులు రెడ్డి
    4) ఆచార్య రాచపాలెం చంద్రశేఖర రెడ్డి
50. తిక్కన ‘నిర్వచనోత్తర రామాయణం’ ఏ కోవకు చెందిన కావ్యం?
    1) చంపూ కావ్యం 2) గద్య కావ్యం
    3) ద్విపద కావ్యం 4) పద్య కావ్యం
51. సర్వేశ్వర శతకకర్త ఎవరు?
    1) పాల్కురికి సోమనాథుడు
    2) యథావాక్కుల అన్నమయ్య
    3) కరుణశ్రీ 4) మారద వెంకయ్య
52. ‘రంగదరాతిభంగ, ఖగరాజతురంగ విపత్పరం పరోత్తుంగ’ అనే పద్య పాదం ఏ శతకం లోనిది?
    1) భాస్కర శతకం 2) శ్రీభర్గ శతకం
    3) దాశరథి శతకం 4) రాజశేఖర శతకం
53. ‘రామదాసు’గా పేరొందిన శతకకర్త?
    1) మారద వెంకయ్య
    2) యథావాక్కుల అన్నమయ్య
    3) తాళ్లపాక పెద తిరుమలాచార్యులు
    4) కంచర్ల గోపన్న
54. రాజశేఖర శతకకర్త ఎవరు?
    1) బమ్మెర పోతన 2) ధూర్జటి
    3) సత్యవోలు సుందర కవి
    4) అయ్యలరాజు రామభద్రుడు
55. శ్రీభర్గ శతకకర్త ఎవరు?
    1) కూచిమంచి తిమ్మకవి
    2) పోతన 3) పాల్కురికి సోమన
    4) ధూర్జటి
56. ‘గాజుం బూస యనర్ఘ రత్నమగునా? కాకంబు రాయంచ యౌనా?’ అనే పద్యపాదం ఏ శతకం లోనిది?
    1) సుమతి శతకం 2) రాజశేఖర శతకం
    3) శ్రీభర్గ శతకం 4) సర్వేశ్వర శతకం
57. ‘ఆడిన మాట’ పాత్యభాగం ఏ గ్రంథం లోనిది?
    1) హరిశ్చంద్రోపాఖ్యానం
    2) భోజరాజీయం 3) శివతాండవం
    4) ఆంధ్రావళి
58. అనంతామాత్యుడు రచించిన ‘భోజరాజీయం’ ‘రసార్ణవం’ వరుసగా ఏయే ప్రక్రియలకు చెందిన గ్రంథాలు?
    1) కథాకావ్యం, ఛందోగ్రంథం
    2) నీతిశాస్త్ర గ్రంథం, అలంకార శాస్త్ర గ్రంథం
    3) కథాకావ్యం, అలంకార శాస్త్ర గ్రంథం
    4) గేయకావ్యం, ఛందోగ్రంథం
59. ‘స్వభాష’ పాత్యభాగాన్ని పానుగంటి రచించిన ఏ గ్రంథం నుంచి గ్రహించారు?
    1) సాక్షి వ్యాసాలు – రెండో సంపుటి
    2) సాక్షి వ్యాసాలు – మూడో సంపుటి
    3) సాక్షి వ్యాసాలు – మొదటి సంపుటి
    4) సాక్షి వ్యాసాలు – నాలుగో సంపుటి
60. పానుగంటి రచించిన ‘సారంగ ధర’, ‘సాక్షి’ వరుసగా ఏయే ప్రక్రియలకు చెందినవి?
    1) పద్యకావ్యం, వ్యాస సంపుటి
    2) చారిత్రక నాటకం, అధిక్షేప వ్యాస సంపుటి
    3) పౌరాణిక నాటకం, గేయ కావ్యం
    4) సాంఘిక నాటకం, విమర్శ వ్యాస సంపుటి

సమాధానాలు

1) 2	2) 4	3) 2	4) 3	5) 2
6) 4	7) 2	8) 3	9) 4	10) 3
11) 2	12) 3	13) 2	14) 4	15) 1
16) 4	17) 2	18) 3	19) 4	20) 2
21) 3	22) 2	23) 3	24) 3	25) 2
26) 3	27) 4	28) 3	29) 4	30) 2
31) 3	32) 2	33) 3	34) 4	35) 1
36) 3	37) 4	38) 3	39) 4	40) 2
41) 4	42) 2	43) 3	44) 2	45) 3
46) 2	47) 3	48) 4	49) 2	50) 4
51) 2	52) 3	53) 4	54) 3	55) 1
56) 3	57) 2	58) 3	59) 2	60) 2

ప్రవేశాలు

కామన్ లా అడ్మిషన్ టెస్ట్ - 2018

దేశంలోని ప్రముఖ న్యాయ విశ్వవిద్యాలయాల్లో ప్రవేశాలకు నిర్వహించే ‘క్లాట్ – 2018’ (కామన్ లా అడ్మిషన్ టెస్ట్)కు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

వివరాలు..


- **అండర్ గ్రాడ్యుయేట్ కోర్సు**
  అర్హత: ఇంటర్ లేదా తత్సమానం ఉత్తీర్ణత.
  కోర్సు వ్యవధి: ఐదేళ్లు.
- **పోస్ట్‌గ్రాడ్యుయేట్ కోర్సు**
  అర్హత: ఎల్.ఎల్.బి. లేదా తత్సమానం ఉత్తీర్ణత.
  కోర్సు వ్యవధి: ఏడాది
- **ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ:** మార్చి 31.
- **పరీక్ష తేది:** మే 13.

పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడొచ్చు.

వెబ్‌సైట్: www.clat.ac.in

నాన్నా చెప్పవా

తేనెటీగలు ఎంత దూరం ప్రయాణిస్తాయి?



సృష్టిలో....తమకు కావలసిన వాటి కోసం బాగా శ్రమపడే జీవుల్లో తేనెటీగ కూడా ఒకటి. కొన్ని భౌతిక మరియు రసాయనిక చర్యల సాయంతో తేనెగా మారే పూల మకరందం కోసం ఇవి ప్రతిరోజూ అనేక మైళ్ళ దూరం ప్రయాణిస్తాయి.

తేనెటీగల శరీరంలో 'హనీస్టమక్' అనబడే ఒక ప్రత్యేకమైన ఉదరం ఉంటుంది. తాము సేకరించే మకరం దాన్ని తేనెటీగలు ఈ భాగంలోనే నిల్వ ఉంచుతాయి. అయితే ఇందులో కేవలం 60–70 మిల్లీగ్రాముల మకరందాన్ని మాత్రమే ఇవి ఉంచుకోగల్గుతాయి. ఈ కొద్దిపాటి మకరందం కోసం ఒక తేనెటీగ 1500 నుంచి 2000 దాకా పూలను సందర్శించాల్సి వస్తుంది. మొత్తానికి ఒక చెంచాడు తేనెను ఉత్పత్తి చేయడం కోసం ఒక తేనెటీగ 4000కు పైగా పూల నుంచి మకరందాన్ని సేకరించాలి. అంటే ఒక కిలో తేనెను ఉత్పత్తి చేసేందుకై తేనెటీగలు ఒక లక్షన్నరకు పైగా పూలను సందర్శించాల్సి ఉంటుంది.

పూల నుంచి మకరందాన్ని సేకరించడం కోసం సాధారణ తేనెటీగలు 2 మైళ్ల దాకాపోతే, పెద్ద తేనెటీగలు 3 మైళ్ల దూరం దాకా పోతాయి. తమ నివాస ప్రాంతం నుండి దశల వారీగా ఇంత దూరం దాకా పోవడం ఒక ఎత్తైతే, ఈ పరిధిలో ఒక పువ్వు నుంచి మరో పువ్వుకి పోవడం ఇంకో ఎత్తు.

కూలీ తేనెటీగలు (సంచార రకాలని) పొద్దున్నే తమ గూటిని వదిలిపెట్టి, సూర్యాస్తమయం అయ్యేదాకా మకరం దాన్ని సేకరిస్తూనే ఉంటాయి. ఈ పద్ధతిలో ఒక్కో తేనెటీగ తన జీవితకాలంలో ఒక టేబుల్‌స్పూన్ అంత తేనెను ఉత్పత్తి చేయగల్గుతుంది.

ఒక్కో తేనెపట్టులో 10వేల నుంచి 90 వేల దాకా తేనెటీగలు వుంటాయి. వీటిలో కూలీ తేనెటీగలు ఒక కిలోగ్రాము తేనె ఉత్పత్తి కోసం తమ జీవిత కాలంలో సుమారు 6.66 లక్షల మైళ్ల దూరం ప్రయాణిస్తాయి. అంటే సుమారు 11లక్షల కిలోమీటర్ల దూరమన్న మాట! అంటే ఈ భూగోళాన్ని భూమధ్యరేఖ మీదుగా సుమారు 25 సార్లు చుట్టి వచ్చినంత దూరమన్న మాట!

అన్నట్లు సాధారణంగా తేనెటీగలు గంటకు 11.6 కి.మీ.ల వేగంతో ప్రయాణించగల్గుతాయి. వేగంగా ప్రయాణించ గలిగే కీటకాలలో వీటిది 10వ స్థానం.



అంకెలు కలపండి


రంగులు వేయండి








ఈ రెండు బొమ్మల మధ్య 10 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.




చుట్టూ ఉన్న బొమ్మలతో మధ్యలో ఉన్న పజిల్‌ను పూరించండి.



కింద కొన్ని పదాలు ఉన్నాయి. ఈ పజిల్‌లో ఆ పదాలు ఎక్కడ ఉన్నాయో కనిపెట్టండి చూద్దాం!

W	I	H	V	V	A	X	R	N	R	Z	G	O	A	L	S	A	Z	Y	F
G	R	B	K	G	Z	T	Y	Z	I	Z	Z	J	Q	C	O	M	P	X	B
M	D	M	B	T	B	K	T	P	X	N	S	L	T	K	C	X	X	W	T
M	I	Q	C	R	A	E	Y	W	E	N	O	Z	J	K	S	K	R	N	H
L	P	D	M	V	X	P	N	Z	J	L	O	V	Z	V	Y	D	Z	Q	G
G	P	E	X	A	X	K	O	Q	N	C	O	U	N	T	D	O	W	N	I
F	V	Z	N	D	S	S	M	B	P	C	Y	W	V	F	T	W	F	B	N
T	R	S	P	S	P	A	R	K	L	E	R	S	H	Q	T	O	J	A	D
P	J	O	L	B	Y	V	M	S	Y	L	N	N	N	R	C	A	F	L	I
Y	L	P	E	N	S	K	R	O	W	E	R	I	F	Z	N	Y	C	L	M
X	J	K	E	B	D	P	P	G	W	B	K	N	J	U	G	J	W	O	J
W	I	S	C	F	S	F	L	D	B	R	G	P	A	J	E	X	A	O	K
Q	S	C	A	O	W	D	J	R	M	A	W	R	T	J	H	Q	H	N	C
F	R	Q	K	J	N	W	P	A	R	T	Y	P	O	P	P	E	R	S	O
K	E	P	A	U	J	F	G	X	M	I	Z	X	R	T	S	X	K	Q	L
V	E	N	R	I	Y	E	E	B	G	O	Q	Y	I	U	P	H	K	Y	C
Y	H	I	S	I	R	E	O	T	J	N	O	I	T	U	L	O	S	E	R
Q	C	S	H	A	P	P	Y	G	T	B	O	U	V	C	D	L	R	Z	G
R	M	Q	G	Q	X	Y	B	N	O	I	S	E	M	A	K	E	R	G	F
N	A	E	N	K	V	K	T	Y	F	H	R	R	A	Y	R	Y	I	A	V

Countdown	Celebration	New Year	Party Poppers
Confetti	Fireworks	Clock	Noisemaker
Midnight	January	Cheers	Resolution
Balloons	Happy	Goals	Sparklers



నూతనోత్సాహం



కలెక్టరేట్‌లో కేక్ కట్‌చేస్తున్న కలెక్టర్ ప్రద్యుమ్న, తిరుపతి సబ్ కలెక్టర్ నిషాంత్‌కుమార్, ట్రైనీ కలెక్టర్ చేకూరి కీర్తి







ఎర్రాతివారిపల్లె అయ్యప్ప స్వామి గుడిలో పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి, కాణిపాకం వినాయకుని సన్నిధిలో పూతలపట్టు ఎమ్మెల్యే సునీల్ కుమార్, జిల్లా ఎస్పీ రాజశేఖర్ బాబు

ఆంగ్ల సంవత్సారాదిని ప్రముఖులు ఆనోందోత్సాహాలు, భక్తిశ్రద్ధలతో స్వాగతించారు. కలెక్టర్ ప్రద్యుమ్న, తిరుపతి సబ్‌కలెక్టర్ నిషాంత్‌కుమార్, ట్రైనీ కలెక్టర్ చేకూరి కీర్తి కలెక్టరేట్‌లో కేక్ కట్‌చేసి సంబరం చేసుకున్నారు. పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎర్రాతివారిపాళెంలో అయ్యప్పస్వామిని, జిల్లా ఎస్పీ రాజశేఖరబాబు, ఎమ్మెల్యే సునీల్‌కుమార్ కాణిపాకం వినాయకస్వామిని దర్శించుకున్నారు .

జల్లికట్టు జోష్

- కోడెగిత్తల జోరు – యువత హుషారు
- గెలుపు కోసం పోటీపడిన ఉత్సాహం
- జనసంద్రమైన దామరకుప్పం



మేడలెక్కిన సంబరం : ఎద్ల పందేలను తిలకిస్తున్న జనం



దూసుకుపోతున్న కోడెగిత్తలను నిలువరిస్తున్న యువకులు

వెదురుకుప్పం: కుర్రకారు హుషారు...ఉరకలేసిన కోడెగిత్తలు...అరుపులు కేకలతో జనం చప్పట్లు... వెదురుకుప్పం మండలంలోని దామరకుప్పం గ్రామంలో సోమవారం జరిగిన ఎడ్ల పందేల హోరు ఇదీ. సై అంటే సై అన్నట్లు ఉత్సాహభరితంగా జల్లికట్టు సాగింది. యువతలో నూతన జోష్ నింపింది. పరుగెత్తుతున్న ఎడ్లను నిలువరించేందుకు యువకులు పోటీపడ్డారు. మండలంలోని పచ్చికాపల్లం, ఎర్రమరాజుపల్లె, కొమరగుంట పరిసర గ్రామాల నుంచి పరుష పందేనికి యువకులు హాజరయ్యారు. అలంకరించిన కోడెగిత్తలు రంకెలేస్తూ పరుగులు తీయగా, వాటిని పట్టుకునేందుకు యువత ఉత్సాహంతో పోరాడింది. నువ్వా ,.. నేనా ... అంటూ పోటీపడి ఎడ్లను పట్టుకునే క్రమంలో కొందరు కిందపడి గాయాలపాలయ్యారు. సల్పంగా తోపులాటలు జరిగాయి. చిన్నపాటి ఘర్షణలు చోటు చేసుకున్నాయి. కొందరు మద్యం మత్తులో వీరంగం చేశారు. ఎర్రమరాజుపల్లె, నక్కలాంపల్లె యువత మధ్య ఘర్షణ చోటుచేసుకోగా, పోలీసులు సర్దుబాటు చేశారు. ఈ సంబరాన్నంతా జనం మిద్దెలపై నుంచి ఆసక్తిగా తిలకించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన ద్విచక్రవాహనాలు గ్రామ సమీపంలో బారులు తీరాయి. పొలాలూ పార్కింగ్ స్థలాలయ్యాయి. అన్నదానం చేశారు.



ఎద్దును పట్టుకున్న యువకులు

తెప్పోత్సవాలు
పరిసమాప్తి



పుష్కరిణిలో తెప్పలపై ఊరేగుతున్న స్వామివారు

తిరుపతి కల్చరల్: తిరుపతిలో ఐదు రోజులుగా నిర్వహిస్తున్న కపిలేశ్వరస్వామి తెప్పోత్సవాలు ముగిశాయి. చివరి రోజు సోమవారం సాయంత్రం 6.30 నుంచి రాత్రి 7.30 గంటల వరకు చండికేశ్వరస్వామి, చంద్రశేఖరస్వామి తెప్పలపై విహరిస్తూ భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు సుమధుర భక్తి సంకీర్తనలను ఆలపించారు. స్థానిక ఆలయాల డెప్యూటీ ఈఓ సుబ్రమణ్యం, ఏఈఓ శంకర్‌రాజు పాల్గొన్నారు.


T I R U P A T I C I T Y
www.sakshi.com
సాక్షి సిటీ
తిరుపతి
మంగళవారం 2-1-2018





ఏడు గంటల్లో శ్రీవారి దర్శనం

సాక్షి, తిరుమల: ఆంగ్లనూతన సంవత్సరం తొలిరోజు తిరుమలలో సోమవారం భక్తుల రద్దీ సాయంత్రానికి తగ్గింది. సాయంత్రం 6 గంటల వరకు 69,096 మంది భక్తులు శ్రీవేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఇదే సమయానికి 19 కంపార్ట్‌మెంట్లు నిండి నారాయణగిరి క్యూలైన్లో ఉన్న సర్వదర్శనం భక్తులకు 7 గంటలు తర్వాత స్వామి దర్శనం లభిస్తోంది. గదులు ఖాళీగా లేవు. శ్రీవారి హుండీ కానుకలు రూ.2.75 కోట్లు అందాయి. ఆదివారం అర్ధరాత్రి తిరుమలలో న్యూ ఇయర్ వేడుకలు అంబరాన్ని అంటాయి. భక్తులు కేక్ కట్ చేస్తూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



స్వామీ..నీలమేఘశ్యామా..

సూర్యచంద్రులనే నేత్రాలుగా మలుచుకుని కలియుగాన్ని రక్షిస్తున్నది జగద్రక్షకుడు శ్రీవేంకటేశ్వరుడు. పున్నమి గడియలు సమీపిస్తున్న సంధ్యావేళ ఆ నీలమేఘశ్యాముని కటావీక్షణకే అన్నట్టుగా నీలాకాశంలో నిండుజాబిలి ఇలా దర్శనమిచ్చింది. నిండైన చంద్రున్ని దర్శించిన శ్రీవారి భక్తులు, ప్రకృతి ప్రేమికులు తన్మయత్వంతో మైమరచిపోయారు. **సాక్షి, తిరుమల:**

టార్‌గేట్ దాటాల్సిందే

జిల్లాలో మొత్తం జూనియర్ కళాశాలు: **261**

ఇందులో కార్పొరేట్ కళాశాలలు: **58**

ప్రయివేటు కళాశాలలు: **143**

ఒక కళాశాలలో పనిచేసే సిబ్బంది: **60** (సుమారు)

మొత్తం సిబ్బంది: **12,000** (అంచనా)

వీరిలో మహిళలు: **30** శాతం

ఇది ప్రయివేటు కళాశాలల్లో పనిచేస్తున్న సిబ్బంది ప్రస్తుత పరిస్థితి. కళాశాలలో పాఠాలు చెప్పే మాస్టారు నుంచి పారిశుద్ధ్యం పనులు నిర్వహించే స్వీపర్ల వరకు అడ్మిషన్ల టార్గెట్ విధిస్తున్నారు. లేకుంటే జీతాలివ్వమని, ఉద్యోగాల నుంచి తొలగిస్తామంటూ వేధిస్తున్నారు. దీంతో గత్యంతరం లేక వారు ఇంటింటికీ తిరుగుతూ సతమతమవుతున్నారు.

సురేష్ బాగా చదువుకుని ప్రభుత్వ కళాశాలలో అధ్యాపక పోస్టు కోసం ప్రయత్నిస్తున్నాడు. ఉద్యోగం రావడానికి సమయం పట్టనుండడంతో కుటుంబ పోషణ కోసం తిరుపతిలోని ఓ కార్పొరేట్ కళాశాలలో నాలుగేళ్ల క్రితం లెక్చరర్‌గా చేరాడు. ఉద్యోగం కొనసాగించాలంటే వచ్చే విద్యాసంవత్సరానికి అడ్మిషన్లు చేయాలి. అలా చేస్తేనే ఉద్యోగంతో పాటు జీతాలు ఇవ్వనుండడంతో విధి లేని పరిస్థితిలో ఓ వైపు పాఠాలు చెబుతూ మరో వైపు ఇంటింటికీ తిరిగి అడ్మిషన్లు చేయిస్తున్నాడు.

హేమంత్ ఓ ప్రైవేటు కళాశాలలో బస్సు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ప్రతి రోజు విద్యార్థులను బస్సులో తీసుకొచ్చి, తీసుకెళ్లేది ఇతని పని. అయినప్పటికీ అడ్మిషన్లు చేయిస్తేనే డ్రైవర్‌గా కొనసాగిస్తామని కళాశాల యాజమాన్యం తెగేసి చెప్పారు. దీంతో అడ్మిషన్ల కోసం పీఆర్వో అవతారమెత్తాడు. అదే కళాశాలలో స్వీపర్‌గా పనిచేస్తున్న మంగమ్మది ఇదే పరిస్థితి.

- ప్రయివేటు విద్యాసంస్థల్లో కార్పొరేట్ సంస్కృతి
- సిబ్బందికి అడ్మిషన్ల టార్గెట్
- టీచర్ల నుంచి స్వీపర్ల వరకు తప్పని ఇక్కట్లు
- మనోవేదనలో ప్రైవేట్ విద్యాసంస్థల సిబ్బంది

తిరుపతి ఎడ్యుకేషన్: కార్పొరేట్ విద్యాసంస్థల్లో బోధన, బోధనేతర విభాగాల్లో వివిధ హోదాల్లో పనిచేస్తున్న సిబ్బందికి అడ్మిషన్ల ఒత్తిడి రోజు రోజుకి పెరుగుతోంది. వచ్చే విద్యాసంవత్సరానికి ఈ ఏడాది నుంచే అడ్మిషన్లు చేయించాలని ఒత్తిడి తెస్తున్నారు. హోదాలను బట్టి ప్రతి నెలా వారికి టార్గెట్‌ను విధిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్ కళాశాలలు 58, ప్రైవేటు కళాశాలలు 143, మొత్తం 201కళాశాలలు ఉన్నాయి. ఒక్కో కళాశాలలో బోధన, బోధనేతర సిబ్బంది 60మంది వరకు పనిచేస్తున్నారు. ఈ లెక్కన 12వేల మంది వరకు పనిచేస్తున్నట్లు అంచనా. కుటుంబ పోషణ కోసం వీరందరూ వారికి విధించిన టార్గెట్‌ను పూర్తి చేయడానికి రాత్రింబవళ్లు శ్రమిస్తూ శారీరకంగా, మానసికంగా కుంగిపోతున్నారు.

అడ్మిషన్లు చేస్తేనే జీతాలు...

కార్పొరేట్, ప్రైవేటు కళాశాలల్లో పనిచేసే బోధన, బోధనేతర సిబ్బందికి అడ్మిషన్ల టార్గెట్ కష్టమొచ్చింది. ఎంత బాగా పనిచేసామన్నది కాదు... ఎంతబాగా అడ్మిషన్లు చేశామన్నదే ముఖ్యమంటున్నారు కళాశాలల యాజమాన్యాలు. వచ్చే

▶ మిగతా II లో

రజనీ రాక మంచిదే..



ఆలయం వద్ద భక్తులతో సెల్ఫీ దిగుతున్న సాయికుమార్

సాక్షి, తిరుమల: తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్ రాజకీయాల్లోకి రావడాన్ని స్వాగతిస్తున్నామని, ఆయన రాజకీయాల్లోనూ మంచే చేస్తారని నటుడు సాయికుమార్ తెలిపారు. సోమవారం ఆయన తిరుమల శ్రీవారిని దర్శించుకున్న తర్వాత మీడియాతో మాట్లాడారు. సాదాసీదాగా, మంచిమనసుతో ఉండే రజనీకాంత్ ప్రజలకు మంచిచేయాలనే యోచనతో రాజకీయాల్లోకి రావడం శుభపరిణామన్నారు. సినిమాల్లో ఆయనకు గొంతు ఇచ్చానని, రాజకీయాల్లోనూ తన గొంతు ఇవ్వాలంటే తప్పకుండా ఇస్తానన్నారు.



న్యూ ఇయర్ సందర్భంగా శిల్పారామంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాటలు పాడుతూ నృత్యం చేస్తున్న కళాకారులు

IV లో

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు



జస్టిస్ నంబియార్



జస్టిస్ జస్వంత్ సింగ్





డీఐజీ ప్రభాకరరావు తదితరులు, చింతామోహన్

సాక్షి, తిరుమల: తిరుమల శ్రీవారిని సోమవారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. వీరిలో గ్రీన్ ట్రిబ్యునల్ సభ్యుడు జస్టిస్ నంబియార్, పంజాబ్–హర్యానా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జస్వంత్ సింగ్, డీఐజీలు ప్రభాకరరావు, ఘట్టమనేని శ్రీనివాసరావు, తిరుపతి మాజీ ఎంపీ చింతామోహన్, ఎమ్మెల్యేలు తలారి ఆదిత్య, జ్యోతుల నెహ్రూ ఉన్నారు. వీరికి డెప్యూటీఈఓ హరీంద్రనాథ్, ప్రత్యేక దర్శనం కల్పించి, లడ్డూ ప్రసాదాలు అందజేశారు.

టార్గేట్ దాటాల్సిందే

▶ Iవ పేజీ తరువాయి

విద్యాసంవత్సరానికి ఈ ఏడాది నుంచే అడ్మిషన్లు చేయించేలా నెలకు టార్గెట్లు విధిస్తున్నారు. నెలవారి టార్గెట్‌ను పూర్తి చేస్తేనే వారికి జీతాలిస్తున్నారు.

ఉద్యోగం కొనసాగాలంటే...

వచ్చే విద్యాసంవత్సరంలో తమ ఉద్యోగాన్ని పదిలం చేసుకోవాలంటే కళాశాల యాజమాన్యం నిర్దేశించిన టార్గెట్‌ను పూర్తి చేయాలి. ఓ వైపు బోధన, మరో వైపు టార్గెట్‌ను పూర్తి చేసే పనిలో అధ్యాపకులు, మరో వైపు కళాశాల పరిపాలనతో పాటు టార్గెట్ పూర్తి చేయడంలో సతమతమవుతున్నారు. వీరే కాకుండా క్యాంటీన్‌లో పనిచేసే వంట మాస్టరు మొదలుకుని, బస్సు నడిపే డ్రైవరు, క్లీనరు, ఆఖరుకు స్వీపర్‌గా పనిచేసే వాళ్లు సైతం అడ్మిషన్లు చేయించాల్సిందే.

ఆగస్టు నుంచే వేట...

ఉద్యోగాలను నిలబెట్టుకోవాలంటే టార్గెట్ పూర్తి చేయాలి. దీనికోసం ఆగస్టు నుంచే వేట మొదలవుతోంది. వీరే కాకుండా పీఆర్వోల పేరుతో సిబ్బందిని నియమించుకుని 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల చిరునామాలను సేకరిస్తున్నారు. ఆ తరువాత అక్టోబర్ నుంచి కళాశాలల్లో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బంది పీఆర్వోలు సేకరించిన విద్యార్థుల ఇళ్లలకు వెళ్లి తమ కళాశాలలలో చేర్పించాలంటూ తల్లిదండ్రులపై ఒత్తిడి తెస్తున్నారు. ఇప్పుడే అడ్మిషన్ చేయించుకుంటే ఫీజులో రాయితీ ఇస్తామని చెప్పి అడ్మిషన్లు చేయించుకుంటున్నారు.

నిబంధనలకు విరుద్ధంగా వెట్టిచాకిరి

కార్మిక చట్టం ప్రకారం రోజుకు 8గంటలు పని వేళ. ఆదివారం, పండుగల రోజుల్లో సెలవులు ఇవ్వాలి. అయితే కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థల్లో ఈ నిబంధలు అమలుకావడం లేదని పలువురు చెబుతున్నారు. రోజుకు 15గంటల పాటు పని చేయాల్సిందే. సెలవు రోజుల్లోనూ చాకిరి తప్పడం లేదు.

సీఎంను కలిసిన టీటీడీ వేద పండితులు



చంద్రబాబు దంపతులతో జేఈఓ శ్రీనివాసరాజు తదితరులు

సాక్షి, తిరుమల: ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సీఎం చంద్రబాబు దంపతులకు టీటీడీ వేద పండితులు సోమవారం విజయవాడలోని సీఎం క్యాంపు కార్యాలయంలో వేద ఆశీర్వాదం చేశారు. తిరుమల జేఈఓ కేఎస్ శ్రీనివాసరాజు నేతృత్వంలో బొక్కసం ఇన్‌చార్జి గురురాజారావు, ఇతర పండితుల బృందం సీఎం దంపతులను వేద ఆశీర్వాదం చేయగా, జేఈఓ పట్టువస్త్రంతో సత్కరించారు. శ్రీవారి లడ్డూ ప్రసాదం, కొత్త సంవత్సరం డైరీ, క్యాలెండర్ అందజేశారు.

ఆర్టీసీ కార్మికులకు త్వరలో నూతన పే స్కేల్



ఎన్ఎంయూ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు చల్లా చంద్రయ్య, నాయకులు

తిరుపతి సిటీ: ఆర్టీసీలో పనిచేస్తున్న కార్మికులందరికీ త్వరలో నూతన పే స్కేల్ విధానం అమలు కానుందని నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు చల్లా చంద్రయ్య తెలిపారు. ఆయన సోమవారం అలిపిరి డిపోలో ఎన్ఎంయూ–2018 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన పే స్కేల్ 2017 ఏప్రిల్ 1వ తేదీ నుంచి అమలు అవుతుందని చెప్పారు. సమైక్యాంధ్ర ఉద్యమ సమయంలోని సమ్మె కాలానికి కూడా జీతాన్ని చెల్లించేందుకు యాజమాన్యం అంగీకరించిందని పేర్కొన్నారు. ఎన్ఎంయూ ఆర్టీసీ అభివృద్ధికి, కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రీజనల్ కార్యదర్శి ఎల్ఎల్‌వీ రమణరావు, జిల్లా ప్రచార కార్యదర్శి బీఎస్ మణ్యం, డిపో కార్యదర్శులు శ్రీనివాసనాయక్, రాంబాబు, జయరామ్ పాల్గొన్నారు. అనంతరం అలిపిరి డిపో గౌరవాధ్యక్షుడు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్‌ను ఎన్ఎంయూ అలిపిరి డిపో నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

నేడు అష్టోత్తర శతకలశాభిషేకం

తిరుపతికల్చరల్: పౌర్ణమిని పురస్కరించుకుని శ్రీకోదండరామస్వామి ఆలయంలో మంగళవారం ఉదయం 10.30 గంటలకు అష్టోత్తర శతకలశాభిషేకం వైభవంగా నిర్వహించనున్నారు. భక్తులు ఒక్కొక్కరు రూ.50 చెల్లించి ఈ సేవలో పాల్గొనవచ్చు. సాయంత్రం 5.30 గంటలకు సీతా లక్ష్మణ సమేత కోదండరామస్వామి ఉత్సవమూర్తులను ఆలయ నాలుగుమాడ వీధుల్లో ఊరేగిస్తారు. అక్కడి నుంచి శ్రీరామచంద్ర పుష్కరిణికి వేంచేపు చేసి అక్కడ ఆస్థానం నిర్వహిస్తారు. పుష్కరిణి హారతి సమర్పిస్తారు. బుధవారం శ్రీరామచంద్రమూర్తి జన్మించిన పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకుని కోదండరామస్వామి ఆలయంలో బుధవారం శ్రీసీతారాముల కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించనున్నారు. గృహస్తులు రూ.500 చెల్లించి స్వామి వారి కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చు.

కాణిపాకంలో సేవల వివరాలు



సమయం	సేవ
4 నుంచి 5 వరకు	సుప్రభాతము, బిందు తీర్థం
5 నుంచి 5.30 వరకు	నిజ రూపదర్శనం
5.30 నుంచి 6 వరకు	ప్రత్యేక అభిషేకం
6 నుంచి 7.30 వరకు	సర్వదర్శనం
7.30 నుంచి 8 వరకు	క్షీరాభిషేకం
8 నుంచి 9 వరకు	సర్వదర్శనం
9 నుంచి 10 వరకు	ప్రత్యేక అభిషేకం
10 నుంచి 11 వరకు	సర్వదర్శనం
11 నుంచి 12 వరకు	ప్రత్యేక అభిషేకం
12 నుంచి సా॥ 4.30 వరకు	సర్వదర్శనం
సా॥4.30 నుంచి 5 వరకు	నిజరూపదర్శనం
5 నుంచి 5.30 వరకు	ప్రమాణాలు
5.30 నుంచి 5.45 వరకు	ఆలయ శుభ్రత
5.45 నుంచి 6.15 వరకు	క్షీరాభిషేకం
6.15 నుంచి 6.45 వరకు	మహాహారతి
6.45 నుంచి రాత్రి 9.30 వరకు	సర్వదర్శనం
రాత్రి 9 నుంచి 9.30 వరకు	ఏకాంత సేవ

భక్తి సంకీర్తనం



సాక్షి, తిరుమల: తిరుమలలో సోమవారం నామసంకీర్తనం అలరించింది. తమిళనాడులోని కుంభకోణంకు చెందిన విఠల్‌నాథ్ బృందం ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. భక్తి, భజన సంకీర్తనలు భక్తులను ఓలలాడించాయి. ఈసందర్భంగా కళాకారులకు నాదనీరాజనం సిబ్బంది లడ్డూ ప్రసాదాలు అందజేశారు.

ఆకాశవాణిలో నేటి కార్యక్రమాలు (103.2, 107.5 MHz)

తెల్లవారుజామున
3.00–6.00: తిరుమల శ్రీవారి ఆలయం నుంచి తిరుప్పావు, తోమాల, కొలువు సేవలు ప్రత్యక్షప్రసారం. తిరుపతి వైభవం

ఉదయం
6.00: ప్రబోధ గీతం
6.05 : ఆంగ్లంలో వార్తలు
6.10: భక్తి రంజని
6.30 : సుభాషితం
6.35 : చేనూ– సేద్యం
6.45 : ప్రాంతీయ వార్తలు
6.55 : సంస్కృత వార్తలు
7.00 : ప్రసార విశేషాలు
7.05 : వార్తలు
7.15:చిత్తూరు జిల్లా జీవనచిత్రం –ధారావాహిక– కథా సంచిక
7.45: రాగం–భావం
8.15: ఆంగ్లంలో వార్తలు
8.30: జిల్లా సమాచార లేఖ
8.35:వ్యాసపీఠంలో మహాభారత ప్రసంగాలు
9.00: వరదగుడి
9.30:జోష్ కొత్త సినిమా పాటలు
10.00: వివిధభారతి కార్యక్రమాలు
11.00: విందాం నేర్చుకుందాం

మధ్యాహ్నం
12.40: నవలాస్రవంతి–మనసులోనిమనసు
1.10 : పసిడిపంటలు
1.20 : ప్రాంతీయ వార్తలు
1.30 : మన్‌చాహే గీత్
2.30: ఉత్తరాల తోటలో
3.00:వార్తలు
3.10 : సఖీ సహేళి
4.00 : శాస్త్రీయ సంగీతం
4.30 : ఎ)ఒక చిన్నమాట బి) పసందైన వంటకాలు

సాయంత్రం
5.00 : మీ మాట మీ పాట
5.30:యువవాణి
6.00 : ఆంగ్లంలో వార్తలు
6.05 : ప్రసార విశేషాలు
6.10 : సంస్కృత వార్తలు
6.15 : ప్రాంతీయ వార్తలు
6.25 :నాలుగేళ్ల మండపం– సంభాషణ
6.45 : తిరుప్పావై పదహేడో పాశురం
7.05 : వార్తలు
7.15: కిసాన్‌వాణి
7.45 : వికాసభారతి

రాత్రి
8.00 : ప్రాంతీయ వార్తలు
8.10: హలో ఆకాశవాణి
8.45: ఆరోగ్య సలహాలు
9.00 : ఆంగ్లంలో వార్తలు
9.30: చిత్ర గీతాలు
10.00 :హరకథ
11.00 : ప్రసార సమాప్తి

తిరుపతి నుంచి బయల్దేరే రైళ్లు (ప్రతిరోజూ)

రైలునం.	రైలు పేరు(ప్యాసింజర్)	రాక	పోక
77269	తిరుపతి–కాట్పాడి	–	02.45
56041	తిరుపతి–పాండిచ్చేరి	–	04.25
66022	తిరుపతి–చెన్నై	–	05.10
57274	తిరుపతి–హుబ్లీ	–	06.05
77261	తిరుపతి–కాట్పాడి	–	07.00
57475	తిరుపతి–గుంతకల్	–	08.15
77267	తిరుపతి–కాట్పాడి	–	11.00
66033	చెన్నై–తిరుపతి–నెల్లూరు	–	11.25
57639	గుంతకల్–తిరుపతి–గుంటూరు	–	15.15
57411	గూడూరు–తిరుపతి–గూడూరు	13.00	13.45
77265	కాట్పాడి–తిరుపతి	13.05	13.40
56214	తిరుపతి–మైసూర్	–	21.10
57477	తిరుపతి–గుంతకల్	–	22.30
ఎక్స్‌ప్రెస్ సూపర్‌ఫాస్ట్ రైళ్లు			
16204	గరుడాద్రి ఎక్స్‌ప్రెస్	–	07.20
16054	సప్తగిరి ఎక్స్‌ప్రెస్	9.35	09.55
17480–82	తిరుపతి–పూరి–బిలాస్‌పూర్	–	10.35
17405	కృష్ణా ఎక్స్‌ప్రెస్	–	05.25
17210	శేషాద్రి ఎక్స్‌ప్రెస్(బెంగుళూరు వైపు)	5.25	05.30
22615	కోయంబత్తూరు–యశ్వంత్‌పూర్–తిరుపతి	14.50	
16381	ముంబాయి–కన్యాకుమారి	14.55	15.05
17430	రాయలసీమ ఎక్స్‌ప్రెస్	–	16.25
12763	పద్మావతి ఎక్స్‌ప్రెస్	–	17.00
12733	నారాయణాద్రి ఎక్స్‌ప్రెస్	–	18.25
12798	వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ (కాచిగూడ వైపు)	18.30	18.35
17401	నరసాపూర్ ఎక్స్‌ప్రెస్	–	19.40
17209	శేషాద్రి ఎక్స్‌ప్రెస్ (కాకినాడ వైపు)	17.55	18.00
17415	హరిప్రియ ఎక్స్‌ప్రెస్	–	21.00
17487	తిరుమల ఎక్స్‌ప్రెస్	–	20.30
12626	కేరళ ఎక్స్‌ప్రెస్	20.48	20.50
12863	హౌరా–యశ్వంత్‌పూర్	23.45	23.50

విచారణ కౌంటర్ ఫోన్ నెంబర్లు 0877-2251131, 2253380

కపిలతీర్థం ఆలయంలో స్వామి దర్శనార్థం క్యూలో నిలిచివున్న భక్తులు



శివలింగానికి అభిషేకం చేస్తున్న భక్తులు





నాగదేవతలకు పూజలు చేస్తున్న భక్తులు

ఆలయాల్లో 'నూతన' సందడి

ఆంగ్ల సంవత్సరాదిని పురస్కరించుకొని నగరంలో నూతన సందడి నెలకొంది. నూతన సంవత్సరంలో కొత్త ఆశలు చిగురించాలని, సుఖ సంతోషాలతో జీవితం సాగాలని ఆకాంక్షిస్తూ సోమవారం భక్తులు ఆలయాలను సందర్శించి పూజలు నిర్వహించారు. నగరంలోని గోవిందరాజస్వామి, కోదండరామస్వామి, అలిపిరి పాదాల మండపం, ఇస్కాన్ మందిరం, తిరుపతి కపిలతీర్థం, మంచినీళ్ల గుంట వద్దనున్న శివాలయం, తాతయ్యగుంట గంగమ్మ, కొత్తవీధిలోని కన్యకాపరమేశ్వరి, వేశాలమ్మ ఆలయాలతో పాటు షిరిడీ సాయి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. అలాగే, ప్రజాప్రతినిధులు, అధికారులకు పలువురి నుంచి నూతన సంవత్సర శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. –తిరుపతి కల్చరల్



నందీశ్వరుని చెవిలో కోర్కెలు విన్నవిస్తున్న భక్తులు

7న దామలచెరువులో జగన్ బహిరంగ సభ

- వైఎస్సార్ సేవాదళ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చెన్నకేశవరెడ్డి

తిరుపతి రూరల్: ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా ఈ నెల 7న పాకాల మండలం దామలచెరువులో చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు సేవాదళ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, ఎంపీటీసీ చెన్నకేశవరెడ్డి తెలిపారు. పార్టీ నాయకులతో కలిసి సోమవారం తిరుపతిలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తున్న జగన్‌కు దామలచెరువులో అపూర్వ స్వాగతం పలుకుదామన్నారు. బహిరంగ సభకు వైఎస్సార్ అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, సేవాదళ్ వలంటీర్లు, రైతులు, మహిళలు, యువకులు, నిరుద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని కోరారు. సమావేశంలో పార్టీ నాయకులు ప్రకాష్‌రెడ్డి, వినాయక, ఉమాకాంత్‌రెడ్డి, కపిల్‌రెడ్డి, భరత్, సూరి పాల్గొన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

వేడుకగా జల్లికట్టు

రామచంద్రాపురం:

నూతన సంవత్సరాదిని పురస్కరించుకుని సోమవారం మండలంలోని కొత్త వేపకుప్పంలో జల్లికట్టును వేడుకగా నిర్వహించారు. సాధారణంగా ఏటా సంక్రాంతి నాడు జల్లికట్టు నిర్వహిస్తారు. మొదటిసారిగా సంవత్సరాదిని పురస్కరించుకుని జల్లికట్టుతో సందడి చేశారు. ఉదయం ఎద్దుల కొమ్ములకు రంగులు పూసి ముస్తాబు చేశారు. కొయ్య పలకలు, రంగుకాగితాలు, వివిధ రకాల దేవుళ్ల బొమ్మలు, కొమ్ములకు బహుమతులు కట్టి డప్పులు కొడుతూ వాటిని జనంలోకి వదిలారు. యువకులు వాటిని అడ్డగించి వాటి కొమ్ములకు ఉన్న బహుమతులను సొంతం చేసుకోవడానికి పోటీ పడ్డారు. దీంతో గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. జల్లికట్టును తిలకించడానికి వచ్చిన ప్రజలకు నిర్వాహకులు అన్నదానం నిర్వహించారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



డాక్టర్ హరిబాబుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న సిబ్బంది

తిరుపతి (అలిపిరి): తిరుపతిలోని స్పర్శ్ ఆస్పత్రిలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఆస్పత్రి అధినేత డాక్టర్ ఎం.ఎ. హరిబాబు, డాక్టర్ జీఎస్ఆర్ హరీష్‌లకు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. మేనేజర్ వెంకటేష్ ప్రియ, లత, రోజా, మమత, ఉమారాణి, యాదవ్, వినోద్‌కుమార్, ధరణీదర్, మారుతీ, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

రద్దీ లేక బస్సులు వెనక్కి..!

తిరుపతి సిటీ: వరుస పండుగలు వచ్చినా భక్తుల రద్దీ ఆశించినతంగా లేకపోవడంతో ఇతర డిపోల నుంచి తీసుకొచ్చిన బస్సులను ఆర్టీసీ అధికారులు తిరిగి పంపించేశారు. వైకుంఠ ఏకాదశి, ద్వాదశి, జనవరి 1ని పురస్కరించుకుని పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారని ఆర్టీసీ అధికారులు భావించారు. డిసెంబర్ 29 నుంచి జనవరి 2 వరకు రోజు తిరుమలకు లక్షకు పైగా భక్తులను తరలించాలనే లక్ష్యంతో బస్సులను సిద్ధం చేశారు. అందుకోసం ఇతర డిపోల నుంచి అధికారులను, సిబ్బందిని కూడా నియమించుకున్నారు. కానీ రోజుకు 60 వేల నుంచి 70 వేల మంది మాత్రమే ప్రయాణించినట్లు అధికారులు చెబుతున్నారు. దీంతో జిల్లాలోని పలు డిపోల నుంచి తీసుకొచ్చిన 40 సర్వీసులను తిరిగి పంపించేశారు. వైకుంఠ ఏకాదశి రోజున తిరుమలలో భక్తుల ఇబ్బందులు మీడియాలో రావడంతో ప్రయాణికులు ఆశించిన స్థాయిలో రాలేదని అధికారులు చెబుతున్నారు.



టీటీడీ ఈఓ అనిల్ కుమార్ సింఘాల్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి - తిరుపతి

క్యాలెండర్లు, డైరీల ఆవిష్కరణ

టాస్క్‌ఫోర్స్ డైరీ..


డైరీని ఆవిష్కరిస్తున్న ఐజీ కాంతారావు

తిరుపతి సిటీ: ఎర్రచందనం టాస్క్‌ఫోర్స్ 2018 నూతన సంవత్సర డైరీని సోమవారం టాస్క్ ఫోర్స్ కార్యాలయంలో ఐజీ డాక్టర్ మాగంటి కాంతారావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. కొత్త ఏడాదిలో చేపట్టాల్సిన చర్యలపై తెలియజేశారు. డైరీని రూపొందించడంలో ప్రతిభ కనబరిచిన ఎస్ఐ అశోక్ కుమార్‌ను ఐజీ ప్రత్యేకంగా అభినందించారు. డీఎస్పీలు హరి నాథ్‌బాబు, లక్ష్మీనారాయణ, నాగార్జున, సీఐ మధు, ఆర్ఐలు మురళీధర్, చందు, ఎస్ఐ పాల్గొన్నారు.

వెటర్నరీ యూనివర్సిటీ డైరీ ....


డైరీ ఆవిష్కరిస్తున్న వీసీ హరిబాబు

యూనివర్సిటీక్యాంపస్: శ్రీ వేంకటేశ్వర వెటర్నరీలో నూతనంగా రూపొందించిన 2018 క్యాలెండర్, టేబుల్ క్యాలెండర్, డైరీలను వీసీ హరిబాబు సోమవారం ఆవిష్కరించారు. నూతన సంవత్సరం అందరికి మంచి చేకూర్చాలని ఆయన ఆకాంక్షించారు. రిజిస్ట్రార్ శ్రీనివాసరావు, విస్తరణ సంచాలకులు శ్రీనివాసులు, డీన్ చంద్రశేఖర్ రావు, ఫిషనరీ డీన్ రమణ, డెయిరీ డీన్ పద్మనాభరెడ్డి, డీఎస్ఏ సర్జన్‌రావు, పరిశోధన సంచాలకులు రాఘవరావు, పీఆర్ఓ త్రివేణి పాల్గొన్నారు.

ఉద్యోగ సంఘం నూతన క్యాలెండర్ ...

తిరుపతి కల్చరల్: ఎన్‌సీసీ గ్రూప్ హెడ్‌క్వార్టర్స్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం రూపొందించిన 2018 ఏడాది క్యాలెండర్‌ను ఎన్‌సీసీ గ్రూప్ కమాండర్ కల్నల్ కేవీ.విఠల్ సోమవారం ఆవిష్కరించారు. ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అసిస్టెంట్ డైరెక్టర్ సాహితి, సూపరింటెండెంట్లు ఖాదర్ షరీఫ్, శ్రీనివాసులు, సంఘం అధ్యక్షుడు నాగభూషణం నాయుడు, కార్యదర్శి మోహన్‌నాయుడు, కోశాధికారి పెద్దిరెడ్డి నాయక్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాల డైరీ...


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డాక్టర్ రమణయ్య

తిరుపతి (అలిపిరి): ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఎస్వీ మెడికల్ కళాశాల శాఖ రూపొందించిన కొత్త ఏడాది క్యాలెండర్‌ను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమణయ్య ఆవిష్కరించారు. సోమవారం ప్రిన్సిపల్ చాంబర్‌లో ఈ కార్యక్రమం జరిగింది. డాక్టర్ బలరామరాజు, యూనియన్ నాయకులు, బాలరాజు నాయుడు, గిరిబాబు, సుబ్రమణ్యం, వీర కిరణ్, రాజ్యలక్ష్మి, ఆస్థానబేగం పాల్గొన్నారు.

ఎస్వీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన వీసీ


నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న వీసీ దామోదరం

యూనివర్సిటీ క్యాంపస్: ఎస్వీయూ రూపొందించిన 2018 క్యాలెండర్‌ను వీసీ దామోదరం సోమవారం ఆవిష్కరించారు. ఈ నూతన సంవత్సరంలో ఎస్వీయూ ఇమేజ్‌ను మరింత ముందుకు తీసుకెళతామని పేర్కొన్నారు. రెక్టార్ భాస్కర్, రిజిస్ట్రార్ అనురాధ, ప్రిన్సిపాళ్లు త్యాగరాజు, సవరయ్య తదితరులు పాల్గొన్నారు.

అన్నమాచార్య కళాశాల క్యాలెండర్...


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్

యూనివర్సిటీక్యాంపస్: కరకంబాడీరోడ్డులోని అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాలలో 2018 క్యాలెండర్‌ను ఆ కళాశాల ప్రిన్సిపాల్ నాదముని రెడ్డి సోమవారం ఆవిష్కరించారు. వివిధ విభాగాధిపతులకు, అధ్యాపకులు, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. చంద్రశేఖర్, సత్యనారాయణ, వీరారెడ్డి, ఈశ్వర రెడ్డి, పాల్గొన్నారు.

కమిషనర్‌కు శుభాకాంక్షల వెల్లువ


తుడా కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న కమిషనర్ హరికిరణ్, చైర్మన్ నరసింహయాదవ్


కమిషనర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న నవీన్‌కుమార్‌రెడ్డి

తిరుపతి తుడా: తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఉద్యోగులు ఘనంగా సంబరాలు నిర్వహించారు. సోమవారం అధికారులు, ఉద్యోగులు తిరుపతి కార్పొరేషన్ కమిషనర్ సి.హరికిరణ్‌ను కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో అదనపు కమిషనర్ శ్రీదేవి, డిప్యూటీ కమిషనర్ బాలస్వామి, ఏసీపీ గుణశేఖర్, మురళీగౌడ్, సర్వేయర్లు పాల్గొన్నారు. అదేవిధంగా మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ హరికిరణ్‌కు రాయలసీమ పోరాట సమితి కన్వీనర్ నవీన్‌కుమార్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కమిషనర్ బంగ్లాలో హరికిరణ్‌ను కలిసి పుష్పగుచ్ఛంతో కొత్త సంవత్సర శుభాకాంక్షలు అందజేశారు.

రుయా అధికారులకు సన్మానం


రుయా సూపరింటెండెంట్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న హంస నాయకులు

తిరుపతి (అలిపిరి): ఏపీహెల్త్ అండ్ మెడికల్ సర్వీస్ అసోసియేషన్(హంస) నాయకులు రుయా అధికారులకు సోమవారం కొత్త ఏడాది శుభాకాంక్షలు తెలిపారు. రుయాసూపరింటెండెంట్ డాక్టర్ సిద్ధానాయక్, ఆర్ఎంఓ డాక్టర్ శ్రీహరిని, సీఎస్ఆర్ఎంవో డాక్టర్ మునిరత్నం, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమణయ్యలను కలసి శుభాకాంక్షలు చెప్పారు. అసోసియేషన్ నాయకులు రోగులకు పండ్లు పంపిణీ చేశారు.తులాసీరాం, మోహన్, రాజా,నీలారెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

వీసీ బంగ్లాలో న్యూ ఇయర్ సందడి


వీసీ దుర్గాభవానికి శుభాకాంక్షలు తెలుపుతున్న అధ్యాపకులు, తదితరులు

తిరుపతి అన్నమయ్య సర్కిల్: మహిళా వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ దుర్గాభవానికి ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం న్యూ ఇయర్ శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. వర్సిటీలోని వీసీ బంగ్లా న్యూ ఇయర్ విజిటర్స్‌తో సందడి నెలకొంది. వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మమత, రెక్టార్ ప్రొఫెసర్ ఉమా వీసీ దుర్గాభవానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

జై సేవాలాల్ క్యాలెండర్ ఆవిష్కరణ

తిరుపతి అర్బన్: టీటీడీ ఆధ్వర్యంలోని జై సేవాలాల్ మహరాజ్ కో ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ ఆధ్వర్యంలో రూపొందించిన 2018 క్యాలెండర్‌ను టీటీడీ ఈఓ అనిల్‌కుమార్ సింఘాల్ సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ సంఘ నాయకులు భాస్కర్, ప్రసాద్, ఇతర యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

యూనివర్సిటీ క్యాంపస్: ఎస్వీయూలో ఆల్‌యూనివర్సిటీస్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాపొందించిన క్యాలెండర్లను వీసీదామోదరం ఆవిష్కరించారు. సోమవారం ఆర్ట్స్ బ్లాక్ ఆడిటోరియంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడకల్లో వర్సిటీ రెక్టార్ భాస్కర్, ఎస్వీయూ రిజిస్ట్రార్ ఆర్కే అనురాధ తదితరులు పాల్గొన్నారు.

కో- ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ చైర్మన్‌కు శుభాకాంక్షలు

తిరుపతి సిటీ: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సోమవారం తిరుపతి కో–ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ చైర్మన్ పులుగోరు మురళీకృష్ణారెడ్డిని బ్యాంక్ అధికారులు, సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. చైర్మన్‌ను కలిసిన వారిలో బ్యాంక్ ఎండీ అజీజ్ అహ్మద్, మేనేజర్ బ్యాంక్ సిబ్బంది విజయభాస్కర్‌రెడ్డి, ప్రకాష్, శివకుమార్‌రెడ్డి, ప్రభాకర్, ముని, గిరి, వెంకటముని ఉన్నారు.

నయా జోష్



నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా సోమవారం తిరుచానూరు శిల్పారామంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. పలువురు కళాకారులు పాటలు పాడి అలరించగా. మరికొందరు నృత్యంతో మైమరపించారు.

- సాక్షి, తిరుపతి










జనహితుడు



మదనపల్లె నియోజకవర్గంలోని చిన్నతిప్పసముద్రంలో సోమవారం ప్రజా సంకల్పయాత్రకు స్వాగతం పలుకుతున్న జనం



నాలుగేళ్ల టీడీపీ పాలన అంతా అస్తవ్యస్తం
రోజులు గడుస్తున్నా దరి చేరని సంక్షేమం
దోపిడీ రాజ్యంలో నలిగిపోతున్న జనం
అరాచక ప్రభుత్వం ఇంకెన్నాళ్లంటున్న ప్రజానీకం

నేనున్నానంటూ జననేత అడుగేసిన తరుణం
బడుగు బలహీన వర్గాల్లో గుండె నిండా ధైర్యం
నవరత్నాలతో వెల్లివిరిసిన ఆనందం
రాజన్న రాజ్యం మళ్లీ తెస్తారనే నమ్మకం

పేదల జీవితాల్లో వెలుగులు నింపాలనే ఆశయం
రైతు కష్టానికి ప్రతిఫలం దక్కాలనే ధ్యేయం
ప్రతి ఇంటా ఆనంద కాంతులు నింపాలనే లక్ష్యం
ఇదే జనహితుడి సంకల్పం.



జగన్‌కు అభివాదం చేస్తున్న మట్టివారిపల్లె గ్రామస్తులు



ఆర్‌సి కురవపల్లెలో రైతు కష్టాన్ని ఆలకిస్తూ..

• మరువలేని అభిమానం



వైఎస్సార్, జగన్ చిత్రపటాన్ని అందజేస్తున్న అభిమానులు

• మీ వెంటే..



జగన్‌మోహన్‌రెడ్డి వెంట నడుస్తున్న అక్కాచెల్లెమ్మలు

• సంకల్ప సారథులు



ముదివేడు వద్ద పాదయాత్రలో ఎంపీ విజయసాయిరెడ్డి, ఎమ్మెల్యేలు నారాయణస్వామి, సునీల్‌కుమార్

కడదాకా నీవెంటే..





ఎవరో తెలియదు.. ఎందుకో తెలియదు.. వైఎస్ రాజశేఖరరెడ్డిపై ప్రేమాభిమానాలు పెంచుకున్నారు. ఆ కుటుంబానికి అండగా ఉండాలని నిశ్చయించుకున్నారు. వందల కిలోమీటర్ల దూరం నడుస్తూ అభిమానాన్ని చాటుకుంటున్నారు.. కృష్ణా జిల్లా గుడివాడకు చెందిన వైఎస్.ప్రశాంత్, గుంటూరు జిల్లా మల్లయపాళెంకు చెందిన లంకపోటు సుబ్బారెడ్డి. గతంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ఓదార్పు యాత్ర.. వైఎస్ షర్మిల చేపట్టిన పాదయాత్రల్లో తుదివరకు నడిచి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఇప్పుడు ప్రజాసంకల్పయాత్రలో ఇడుపులపాయ నుంచి నడుస్తూ వస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

–చిత్తూరు అర్బన్

మూగ వేదన!



తంబళ్లపల్లెలోని సిద్ధారెడ్డి కాలనీకి చెందిన డి రాజేశ్వరికి మాటలు రావు. పుట్టకతోనే మూగ. వికలాంగ పింఛన్ మంజూరు కోసం ముప్పుతిప్పలు పడాల్సి వస్తోంది. మాటలు రావని చెప్పడానికి సాక్ష్యం కావాలని అధికారులు చెప్పడంతో వైద్యుల వద్దకు వెళ్లింది. వారిచ్చిన ధ్రువీకరణ పత్రంలో 42 శాతం మాత్రమే వైకల్యం ఉండడంతో రాజేశ్వరి పింఛన్‌పై ఆశలు వదులుకుంది. పర్సెంటేజీతో పనిలేకుండా వైకల్యం ఉన్నవారందరికీ పింఛన్ ఇవ్వాలని రాజేశ్వరి తన సహాయకురాలి ద్వారా జగన్ వద్ద మొరపెట్టుకున్నారు.

– చిత్తూరు అర్బన్

ఎన్నాళ్లీ నోటీసులు?



'ఎప్పుడో బ్యాంకులో బంగారు కుదువబెట్టి లోను తీసుకున్నానప్పా. దాన్ని కట్టేసి వస్తువులు (ఆభరణాలు) కూడా తెచ్చేసినా. కానీ ఇంకా నేను అప్పు కట్టాలని బ్యాంకు వాళ్లు నోటీసులు పంపుతానే ఉండారు. ఎవుర్నిపోయి అడిగేదప్పా..' అంటూ కురబలకోట మండలం గొర్లవారిపల్లెకు చెందిన ఆనందరెడ్డి వైఎస్ జగన్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. తంబళ్లపల్లె నియోజకవర్గం కడపక్రాస్ వద్ద వైఎస్ జగన్‌తో పాటు ప్రజాసంకల్ప యాత్రలో నడిచిన ఆనందరెడ్డి తన బాధల్ని చెప్పుకున్నారు. చిన్నతిప్ప సముద్రం ఇండియన్ బ్యాంకులో బంగారు ఆభరణాలపై రుణం తీసుకుని చెల్లించేసినప్పటికీ ఇంకా బ్యాంకు అధికారుల నుంచి నోటీసులు వస్తూనే ఉన్నాయన్నారు.

కష్టాలు..కన్నీళ్లు



'అయ్యా.. ఓ ముఖ్యమంత్రి బిడ్డె ఉండి నువ్వీ ఎండలో తిరగతా ఉండావు. పగోడికీ వద్దయ్యా ఈ కట్టం. మాలాంటి కూలినాలీ సేసెటోల్ని ఈ గవర్నమెంటు రోజుకో మోసం సేస్తా ఉండాది. లోనంతా తోసేస్తామన్నారు. ఇళ్లు కట్టిస్తామన్నారు. ఎక్కడ కట్టించినారు..? అంతా మోసం. మీకండాగా మేముంటాం..' అంటూ చింపిరెడ్డిగారిపల్లెకు చెందిన రైతు చిన్నప్ప వైఎస్ జగన్ ఎదుట కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈయన్ను వైఎస్ జగన్ ఆప్యాయంగా ఆలింగనం చేసుకోవడంతో ఒక్కసారిగా ఉద్వేగానికిలోనై కన్నీళ్లు పెట్టుకున్నారు.

రూపాయి కూడా రాలేదు



'సామీ.. పొలంలో నీళ్లు లేవు. కూలీనాలీ చేసి బతకతా ఉండాం. పాడి కోసం బ్యాంకులో నగలు పెట్టి 2013లో డబ్బు తీసుకున్నా. ఎలక్షన్‌కు ముందు చంద్రబాబు రుణమాఫీ చేస్తామన్నారు. కానీ మాకేమీ సేయకపోవడంతో డబ్బు కట్టేసి నగలు తెచ్చుకున్నా. మళ్లీ రూ.64 వేలు లోను తీసుకున్నా. అది కూడా కట్టేసినా. కానీ నా అప్పును కొట్టేస్తా ఉండామని రుణమాఫీ కాయితాన్నిచ్చారు. బ్యాంక్‌కు వెళితే రూపాయి కూడా రాలేదని సెబుతా ఉండారు' అంటూ గుర్రంకొండ మండలం మర్రిమేకలపల్లెకు చెందిన రైతు పోటగనం నాగిరెడ్డి వైఎస్ జగన్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. సీటీఎం వద్ద జననేతను కలిసి ప్రభుత్వం తనకు అందచేసిన రుణమాఫీ పత్రాన్ని చూపించారు.

మధుర జ్ఞాపకం



సిద్ధారెడ్డిగారిపల్లెలో వైఎస్ జగన్‌తో చెల్లెమ్మల సెల్ఫీ

అవ్వకు భరోసా



కడప క్రాస్ వద్ద అవ్వను పలకరిస్తున్న మనవడు

కష్టాలు వింటూ..



అవ్వ కష్టాలు తెలుసుకుంటున్న జననేత

ప్రగతి రథానికి బాసటగా



వైఎస్ జగన్‌తో ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్ కరచాలనం



మిద్దెపై నుంచి జగన్‌కు అభివాదం చేస్తున్న అభిమానులు

Praja Sankalpa Yaatra



సంకల్పానికి బాసటగా



అడ్డగిద్దవారిపల్లె వద్ద జగన్ రాక కోసం వేచి ఉన్న మహిళలు

• ఎదురుచూపు



మదనపల్లె : చిలకవారిపల్లెలో జననేతను చూసేందుకు..

• నవశకం



కాయలవారిపల్లెలో నవరత్నాలను వివరిస్తున్న జగన్

• ఆత్మీయ స్పర్శ



కడప క్రాస్ వద్ద ప్రయాణికులతో జగన్ కరచాలనం

• నేనున్నా..



అడ్డగిద్దవారిపల్లె వద్ద అక్కాచెల్లెమ్మలతో మాటామంతి